

2లో

## జనజీవన స్రవంతిలోకి మావోయిస్టు కార్యదర్శి




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 8 అక్టోబర్ 2025 16 పేజీలు




# మందు షాపు

## వైన్‌షాపులకోసం " సిండికేట్ " దరఖాస్తుల హవా..!

- ముందస్తు వ్యూహాలతో ఆశావహుల యత్నాలు..!! - సిండికేట్ పేర పెరగనున్న దరఖాస్తుల సంఖ్య - గుడ్‌విల్‌పేర చేజిక్కించుకునేందుకు రంగం సిద్ధం..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : పోతే మూడు లక్షలు.. వస్తే వాటకు సిద్ధమేనా.. అంటూ మద్యం టెండర్ల దరఖాస్తులకు వ్యాపారులు అంతా కలిసి సిండికేట్‌గా ఏర్పడి జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఆశావాహుల హవా కొనసాగుతుంది...... జనగామ జిల్లా వ్యాప్తంగా వైన్‌షాప్ టెండర్లను దక్కించుకోవడానికి వ్యాపారులు సిండికేట్లుగా మారి దరఖాస్తులు చేస్తున్నారు. గతంలో మాదిరిగానే, రాష్ట్ర ప్రభుత్వం కొత్త వైన్‌షాప్ టెండర్ల నోటిఫికేషన్‌ను విడుదల చేయడంతో, అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి.

2లో





వీర వనితల ఆశయాలకు అనుగుణంగా..

# సమ్మక్క సారక్క యూనివర్సిటీ..

**సమ్మక్క, సారక్కల కేంద్ర విశ్వవిద్యాలయం లోగో విడుదల**
**లోగో ఆవిష్కరించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త. ములుగు జిల్లాకే తలమానికంగా ఉన్న సమ్మక్క, సారక్క కేంద్ర విశ్వవిద్యాలయం లోగో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా విడుదలైంది. ఇద్దరు వీర వనితలు, ఆదివాసుల ఆరాధ్య దేవతల ఆశయాలకు అనుగుణంగా, వారి పేరును ఈ యూనివర్సిటీకి పెట్టారు.ఆ పేరుకు సార్థకత తీసుకొచ్చేలా, వారి ఆశయాలకు అనుగుణంగా ఈ యూనివర్సిటీ పనిచేయాలనే ఉద్దేశంతో ఈ లోగోను రూపొందించామని ఈ సందర్భంగా తెలిపారు.

2లో

## సమాచార హక్కు చట్టం పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలి...

2లో

- అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్
- సమాచార హక్కు చట్టం వారోత్సవాల అవగాహనపై అధికారులతో సమీక్ష
- సమాచార హక్కు చట్టం లక్ష్యాల వివరణ



# స్థానిక సందడి

2లో

నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త : రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల స్థానిక ఎన్నికల నగారా మోగించడంతో ప్రతి పార్టీలోనూ ఆశావాహులు నాకంటే నాకు టికెట్ దక్కే అవకాశం ఉందని గుసగుసలు వినిపిస్తున్నట్లు మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాలలో స్థానిక ఎన్నికల కోలాహలం కనిపిస్తున్నట్లు చెప్పగనే చెప్పుకుంటున్నారు.. నల్లబెల్లి మండలంలోని 29 గ్రామపంచా యతీలు ఉండగా 11 మండల ప్రావేశిక నియోజకవర్గలు ( ఎంపీటీసీలు) ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రిజర్వేషన్లు పెంచడంతో గతంలో ఉన్న రిజర్వేషన్ల కంటే మరిన్ని పెరగడంతో ఆసక్తికర విషయాలకు తెరలేపే తావునిచ్చింది..

- ప్రతి పార్టీలో ఆశావాహుల గుసగుసలు - హైకోర్టు తీర్పు కోసం ఉత్కంఠ - సొంత గూటికి (సొంత పార్టీ) వలస పక్షులు..

## స్థానిక
# ఎన్నికల కోలాహలం..

**- ప్రతి పార్టీలో ఆశావాహుల గుసగుసలు**

**- హైకోర్టు తీర్పు కోసం ఉత్కంఠ**

**- సొంత గూటికి (సొంత పార్టీ) వలస పక్షులు..**

**నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

రాష్ట్ర ఎన్నికల సంఘం ఇటీవల స్థానిక ఎన్నికల నగారా మోగించడంతో ప్రతి పార్టీలోనూ ఆశావాహులు నాకంటే నాకు టికెట్ దక్కే అవకాశం ఉందని గుసగుసలు వినిపిస్తున్నట్లు మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఇప్పటికే మండలంలోని పలు గ్రామాలలో స్థానిక ఎన్నికల కోలాహలం కనిపిస్తున్నట్లు చెప్పగనే చెప్పుకుంటున్నారు.. నల్లబెల్లి మండలంలోని 29 గ్రామపంచాయతీలు ఉండగా 11 మండల ప్రావేశిక నియోజకవర్గాలు ( ఎంపీటీసీలు) ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రిజర్వేషన్లు పెంచడంతో గతంలో ఉన్న రిజర్వేషన్ల కంటే మరిన్ని పెరగడంతో ఆసక్తికర విషయాలకు తెరలేపే తావునిచ్చింది.. ఎంపీటీసీ తో పాటు సర్పంచ్ స్థానాలకు కొంతమంది ఆశావాహులు గత ఏడాదిన్నర కాలంగా అవకాశం వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ ఎదురుచూస్తున్న తరుణంలో ఇటీవల ఎన్నికల సంఘం రిజర్వేషన్లు మార్పు చేయడంతో పాటు డ్రా పద్ధతి ద్వారా ఏ ఏ గ్రామాలకు ఏఏ ఎంపీటీసీ స్థానాలకు ఏ కేటగిరి వస్తుందో అదేవిధంగా ఏ గ్రామాలకు సంబంధించిన సర్పంచులకు ఏ ఏ రిజర్వేషన్ వచ్చేది ఎంపిక చేశారు. దీంతో ఆశావాహుల ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఆ ఆశావాహులు పూర్తిగా చల్లబడినట్లు అదేవిధంగా వెనక్కి తగ్గినట్లు సమాచారం. మరోపక్క కొత్త రిజర్వేషన్ల ప్రక్రియ ఎంపికతో మళ్ళీ తెరపైకి అన్ని పార్టీల నుండి ఆశావాహుల కోలాహలం మరింత పెరిగింది.

**-హైకోర్టు తీర్పు కోసం ఉత్కంఠ....**

స్థానిక ఎన్నికల సమరం కోసం రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను కొనసాగిస్తూ రిజర్వేషన్లకు సంబంధించిన అసెంబ్లీ తీర్మానం బిల్లును ఎన్నికలకు సంఘానికి సమర్పించడంతో. దానికి అనుగుణంగా రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల నగారా మ్రోగించింది. ఈ నేపథ్యంలో రాజ్యాంగ సవరణ జరగకుండా రిజర్వేషన్ల పెంపు తగ్గింపు



అనే ప్రక్రియ కొనసాగదని మేధావులు విద్యావంతులు గత పది రోజులుగా చర్చించుకుంటున్న మాట విదితమే. దీనిపై ఇటీవల కొంతమంది మేధావులు హైకోర్టును ఆశ్రయించారు ఈ నేపథ్యంలో ఈనెల 8న అనగా నేడు హై కోర్టు తీర్పు కోసం అన్ని పార్టీల నాయకులు ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. సోమవారం సుప్రీంకోర్టులో రిజర్వేషన్లపై దాఖలా అయిన పిటిషన్ పై ఆ కోర్టు తీసుకున్న నిర్ణయం హైకోర్టులో విచారణలో ఉన్న రిజర్వేషన్ పిటిషన్ పై ఏలాంటి తీర్పు రాకముందే సుప్రీంకోర్టును ఆశ్రయించడం తగదని కొట్టివేసింది. హైకోర్టు ఇచ్చే తీర్పు పై ఉత్కంఠ కొనసాగుతుంది. దీంతో పాత రిజర్వేషన్లపై ఉన్న ఆశావాహులు కొత్త రిజర్వేషన్లపై ఆశ పెట్టుకున్న ఆశావాహులు ఏమి చేయాలో తోచని స్థితిలో అయోమయానికి గురవుతున్నారు.

**-సొంతగూటికి (సొంత పార్టీ) వలస పక్షులు....**

అసెంబ్లీ ఎన్నికల ముందు తర్వాత జరిగిన పరిణామాలపై ఒక గూటి పక్షులు మరో గూటికి చేరిన విధంగా ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విధితమే. గత సంవత్సర కాలం నుండి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విపక్ష బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నాయకులు కార్యకర్తలు చాప కింద నీరుల సొంతగూటికి పక్షులు చేరిన విధంగా సొంతపార్టీలో కి చేరేందుకు తాతాలాడుతూ దారులు వెతుక్కుంటున్నట్లు విశ్వాసనీయ సమాచారం. సొంత పార్టీలో ఉన్నంత స్వేచ్ఛ స్వాతంత్రం ఇతర పార్టీలో చేరిన వారికి ఉండదని తెలుసుకున్నట్లుగా పలు పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రభాతవార్త కు తెలిపారు. ఇటీవల విపక్ష పార్టీలలో చేరిన నాయకులు కార్యకర్తలను బట్టి ఈ విషయం తేటతెల్లమైంది. స్థానిక ఎన్నికల సమరంలో పోటీ చేసేందుకు సిద్ధమైన ఆశావాహులు గెలుపు మాదే అంటే మాదే అని అధికార విపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు బహాటంగా స్పష్టం చేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ స్థానిక ఎన్నికల సమరంలో అధికార పార్టీ నాయకుల లేక విపక్ష పార్టీల నాయకులు విజయ దుందుభి మోగిస్తారో వేచి చూడాల్సిందే.

## వైన్‌షాపులకోసం
# " సిండికేట్ " దరఖాస్తుల హవా..!

**- ముందస్తు వ్యూహాలతో ఆశావహుల యత్నాలు..!!**

**- సిండికేట్ పేర పెరగనున్న దరఖాస్తుల సంఖ్య**

**- గుడ్‌విల్‌పేర చేజిక్కించుకునేందుకు రంగం సిద్ధం..**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** పోతే మూడు లక్షలు.. వస్తే వాటకు సిద్ధమేనా.. అంటూ మద్యం టెండర్ల దరఖాస్తులకు వ్యాపారులు అంతా కలిసి సిండికేట్‌గా ఏర్పడి జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఆశావాహుల హోవా కొనసాగుతుంది...... జనగామ జిల్లా వ్యాప్తంగా వైన్‌షాప్ టెండర్లను దక్కించుకోవడానికి వ్యాపారులు సిండికేట్లుగా మారి దరఖాస్తులు చేస్తున్నారు. గతంలో మాదిరిగానే, రాష్ట్ర ప్రభుత్వం కొత్త వైన్‌షాప్ టెండర్ల నోటిఫికేషన్‌ను విడుదల చేయడంతో, అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. వీటిలో కొన్ని దరఖాస్తులు వాటాలుగా ఏర్పడి సమర్పించబడుతున్నాయి. వైన్ షాపులను దక్కించుకోవాలనే ఆశతో కొంతమంది వ్యాపారులు అంతా సిండికేట్‌గా ఏర్పడి దరఖాస్తులు చేస్తున్నారు. కాగా, మద్యం దుకాణాలను నూతన లైసెన్సుల కోసం గతంలోని షాపులను దక్కించుకున్న వారితో మరికొంతమంది ఆశావహులు ముందు చూపుతో వ్యవహరిస్తున్నారు. లక్కిడ్రాలో పాల్గొనాలంటే రూ.3లక్షల డీడీ చెల్లించాలని, డ్రాలో షాప్ దక్కకపోతే డీడీ డబ్బులు తిరిగి రాకపోవడంతో ఇంతడబ్బు ఒక్కరే కట్టి లక్కు కుదరకపోతే నష్టం జరుగుతుందని భావిస్తున్న ఆశావహులు గ్రూపులుగా ఏర్పడి సిండికేట్‌గా టెండర్లు వేస్తున్నారు.

**- ముందస్తు వ్యూహంతో సిండికేట్‌గా ఆశావహుల దరఖాస్తులు..:**

మద్యం దుకాణాల లైసెన్స్‌లకోసం లక్కిడ్రా రూపాయలు పెద్దమొత్తంలో ఉండడంతో వ్యాపారులు ముందస్తు వ్యూహంతో సిండికేట్‌గా ఏర్పడి దరఖాస్తులు సమర్పిస్తున్నారు. ఇక ఒక్కో గ్రూపులో 5నుంచి 20మంది వరకు ఉంటున్నారు. రూ.3లక్షలు జమచేసి ఒక్కరి పేరుపై టెండర్ దాఖలు చేస్తున్నారు. పోతే రూ.3లక్షలు, లక్కు కుదిరితే మాత్రం పంట పండినట్లేనని ఆశావహులు భావిస్తున్నారు. ఇక మరికొందరు ఒక్క వైన్‌షాపుకే పరిమితం కాకుండా పలుషాపులకు దరఖాస్తులు చేస్తున్నారు. ఒకచోట కాకపోతే మరోచోట కలిసి వస్తుందనే వ్యూహంతో ముందుకు సాగుతున్నారు.

**- సిండికేట్‌పేర పెరగనున్న దరఖాస్తులసంఖ్య..!**

మద్యం దుకాణాల టెండర్లకు గతంతో పోలిస్తే ఈసారి దరఖాస్తులు భారీగా పెరిగే అవకాశంఉంది. కొత్త పాలసీతోపాటు రిజర్వేషన్లు అనుకూలంగా రావడంతో ఆయా వర్గాల వారు దరఖాస్తులు చేసుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. మద్యం దుకాణాలకు 18తేదీ వరకు అవకాశం ఉంది. గడువు సమీపిస్తుండటంతోదరఖాస్తులు ఊపందుకోనున్నాయి.

**- గుడ్‌విల్‌తో షాపును చేజిక్కించుకునేందుకు రంగం సిద్ధం..!!**

మద్యందుకాణాల టెండర్ ఎలాగైనా దక్కించుకోవాలని చాలామంది వ్యాపారులు భావిస్తున్నారు. కొందరితో కలిసి సిండికేట్‌గా ఏర్పడుతున్నారు. వారిపేరుపైనే షాపు దక్కితే సరే.... రాకపోయినా షాప్‌ను మాత్రం వదిలేది లేదని ఆశావహులు భావిస్తున్నారు.లక్కిడ్రాలో ఎవరికి షాప్‌దక్కినా నిర్వహణ మాత్రం తామే చేపట్టేలా పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది. వైన్ల నిర్వహణలో పెద్దగా అనుభవంలేని వారికి లక్కీ డ్రా దక్కితే అప్పటికప్పుడే వారికి గుడ్‌విల్ ఇచ్చి షాపును చేజిక్కించుకునేందుకోసం రంగం సిద్దం చేసుకుంటున్నారు. పోతేపోని, వస్తే మనదే కదా అని ఆశావాహుల టాక్ వినబడుతుంది.




# సమాచార హక్కు చట్టంపైన పూర్తి అవగాహన కలిగి ఉండాలి...

**జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి.**

**సమాచార హక్కు చట్టం వారోత్సవాల అవగాహనపై అధికారులతో సమీక్ష. సమాచార హక్కు చట్టం లక్ష్యాల వివరణ.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** సమాచార హక్కు చట్టం, 2005 (ఆర్.టి.ఐ. చట్టం) అనేది భారత పార్లమెంట్ ద్వారా రూపొందించబడిన ఒక చట్టం. ఇది ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే పౌరుల హక్కుకు సంబంధించినది. జవాబుదారీ తనాన్ని పెంచుతుంది.పాలనలో పారదర్శకతను ప్రోత్సహిస్తుంది. ఈ చట్టం అక్టోబర్ 12, 2005న అమలులోకి వచ్చింది, ఇది ప్రభుత్వ కార్యకలాపాలపై సమాచారాన్ని పొందడానికి పౌరులకు అధికారం ఇస్తుంది. ఈ సమాచార హక్కు చట్టం పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా వివిధ శాఖలకు చెందిన జిల్లా, మండల అధికారులకు నిర్వహించిన శిక్షణకు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ఈ నెల 5 వ తేదీ నుండి మొదలైన సమాచార హక్కు చట్ట వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12 వ తేదీ వరకు అధికారులు సమాచార హక్కు వారోత్సవాలను జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో నిర్వహించాలని అధికారులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం యొలక్ష్యాల్కు వివరించారు. పారదర్శకత,జవాబుదారీతనం:ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంపొందించడం.పౌరుల భాగస్వామ్యం: ప్రభుత్వ పనులపై అవగాహన పెంచి, ప్రజాస్వామ్య ప్రక్రియలలో పౌరుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.సమాచార ప్రాప్యత: ప్రభుత్వ అధికారుల వద్ద ఉన్న సమాచారాన్ని పొందేందుకు పౌరులకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడం. ముఖ్యమైన విషయాలు:ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు: భారతదేశంలోని ఏ పౌరుడైనా ఈ చట్టం కింద సమాచారం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఏ సమాచారం పొందవచ్చు:ప్రభుత్వ కార్యకలాపాలు, పనులు, మరియు విధానాలకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని పొందవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తు: జాతీయ సేవల పోర్టల్ ద్వారా కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలు మరియు విభాగాలకు ఆన్‌లైన్‌లో సమాచారం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. బహిర్గతం చేయకూడని అంశాలు:వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన సమాచారం, దేశ భద్రతకు ముప్పు కలిగించే సమాచారం వంటి కొన్ని అంశాలను బహిర్గతం చేయకూడదని చట్టం నిర్దేశిస్తుంది. అప్పీల్ విధానం:ధరఖాస్తు తిరస్కరించబడితే, మొదటి అప్పీలేట్ అథారిటీకి, ఆపై కేంద్ర సమాచార కమిషన్‌కు అప్పీల్ చేసుకోవచ్చు. ఎలా దరఖాస్తు చేయాలి జాతీయ సేవల పోర్టల్ (National Portal of India) వెబ్‌సైట్‌కు వెళ్లండి."ఫైల్ యువర్ ఆర్.టి.ఐ. అప్లికేషన్ ఆన్‌లైన్" అనే ఆప్షన్‌ను ఎంచుకోండి. దరఖాస్తు ఫారమ్‌ను అవసరమైన వివరాలతో (మీ పేరు, చిరునామా, విద్యా వివరాలు, ఫోన్ నంబర్ మొదలైనవి) పూరించండి.ఇతర ప్రభుత్వ పోర్టల్స్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,పి.ఐ.ఓ.లు, ఎ.పి.ఐ.ఓ.లు, ట్రైనర్ హమీద్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీర వనితల ఆశయాలకు అనుగుణంగా..
# సమ్మక్క సారక్క యూనివర్సిటీ..

**సమ్మక్క, సారక్కల కేంద్ర విశ్వవిద్యాలయం లోగో విడుదల**

**లోగో ఆవిష్కరించిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లాకే తలమాని కంగా ఉన్న సమ్మక్క, సారక్క కేంద్ర విశ్వవిద్యాలయం లోగో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేతుల మీదుగా విడుదలైంది. ఇద్దరు వీర వనితలు, ఆదివాసుల ఆరాధ్య దేవతల ఆశయాలకు అనుగుణంగా, వారి పేరును ఈ యూనివర్సిటీకి పెట్టారు.ఆ పేరుకు సార్థకత తీసుకొచ్చేలా, వారి ఆశయాలకు అనుగుణంగా ఈ యూనివర్సిటీ పనిచేయాలనే ఉద్దేశంతో ఈ లోగోను రూపొందించామని ఈ సందర్భంగా తెలిపారు. లోగో బ్యాక్‌గ్రౌండ్ కోసం స్త్రీలు పవిత్రంగా భావించే పసుపు రంగును ఎంచుకున్నారు.లోగో కింది భాగంలో సమ్మక్క, సారలమ్మ ప్రతి రూపాలైన గద్దెలను పొందుపరచడం చాలా బాగుంది. ఈ యూనివర్సిటీలోని విద్యార్థులు, సిబ్బందిని వారిద్దరూ కంటికి రెప్పలా కాపాడుతామంటూ భరోసా ఇస్తున్నట్టుగా ఉన్నారు. లోగో మధ్యలో ఉన్న ఎర్రటి సూర్యుడి ప్రతిబింబం.. సమ్మక్క నుదిటిపై ఉన్న కుంకుమ బొట్టులా ఉండి.. ఆమె ఆశీస్సులు అందిస్తున్నట్టు, ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదిస్తున్నట్టు కనిపిస్తోంది.ఆదివాసుల జీవన విధానంలో, వస్త్రాధరణలో భాగమై, సౌందర్యానికి ప్రతీక అయిన నెమలి పింఛాన్ని లోగో కోసం ఎంచుకున్నాం. ఇవన్నీ కలగలిపి.. ఈ యూనివర్సిటీలో చదువుకునే విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు శక్తిని ప్రసాదిస్తున్నట్టుగా కనిపస్తున్నాయి.ఇరువైపులా కొమ్ములతో తయారుచేసినట్టు ఉన్న కిరీటం గిరిజనుల సాంస్కృతిక వైభవాన్ని, ధీరత్వాన్ని ప్రతిఫలించేలా ఉన్నాయి.మొత్తానికి ఈ లోగో చాలా ప్రత్యేకంగా చూడగానే ఆకట్టుకునేలా ఉంది. సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించడంతో పాటు, గిరిజన వారసత్వాన్ని తరతరాలకు అందించే మార్గదర్శిగా నిలుస్తుంది.లోగోపై ఉన్న పదాలు, శ్లోకం (మోటో) వాటి అర్థాలు చాలా బాగా నచ్చాయి. తెలంగాణలోని ప్రధాన ట్రైబల్ కమ్యూనిటీలైన కోయ, బంజారా, గోండుల భాషల నుంచి మూడు పదాలను తీసుకున్నాం. కోయ పదమైన దమ్.. దీని అర్థం విబ్యంజారా పదమైన జనన్.. దీని అర్థం వివేకంగోండు పదమైన సుదరన్.. దీని అర్థం అభివృద్ధిరెండో భాగం సంస్కృతంలోని శ్లోకం.. 'జ్ఞానం పరమమ్ ధ్యేయం' అంటే జ్ఞానం సంపాదించడమే జీవిత అసలైన లక్ష్యం.విద్య ద్వారా జ్ఞానం, వివేకం సంపాదించుకుని, తద్వారా సమగ్రంగా అభివృద్ధి చెందాలన్నదే వీటి వెనుక ఉన్న అసలు ఉద్దేశం.ధర్మేంద్ర ప్రధాన్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ వైఎల్ శ్రీనివాస్, ఓఎస్డీ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ బిఓఎస్‌గా డాక్టర్ రాధిక

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 7 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ పాఠ్య



ప్రణాళిక అధ్యక్షురాలిగా డా.సిహెచ్.రాధికను మరో రెండేళ్ల కాలానికి కొనసాగిస్తూ వైస్‌చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులను జారీ చేశారు. డా.రాధికను సందర్భంగా పలువురు బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డా. రాధికకు అభినందనలు తెలిపారు.

## బిఆర్‌ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిక

*చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

బిఆర్‌ఎస్ పార్టీ కార్యకర్త మాదారపు మనోహర్ మంగళవారం చెన్నారావుపేట మండల పార్టీ అధ్యక్షులు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో



కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ దళిత బంధు ఇస్తానని, మూడెకరాల భూమి ఇస్తానని బిఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. గత బిఆర్‌ఎస్ పార్టీ నాయకుల మోసాలకు విసిగు చెంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, లింగిగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు మంద సోమయ్య, నాయకులు బొంత శ్రీను లింగగిరి యూత్ అధ్యక్షులు పసునూరి ప్రణయ్‌లు పాల్గొన్నారు

## డెంగ్యూ జ్వరంతో చిన్నారి మృతి

*నెక్కొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

నెక్కొండ మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన గాండ్ల అనిల్ కుమార్ కూతురు గాండ్ల.సహస్ర(జాను)(09) గత నాలుగు రోజులుగా డెంగ్యూ జ్వరంతో ఇబ్బంది పడుతూ హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతిచెందింది. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని సహస్ర భౌతిక గాయానికి పూలమాలలు వేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని మనో ధైర్యాన్ని నింపి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సంఘాని సూరయ్య,మాజీ ఎంపీపీ రమేష్ నాయక్, సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధురాలు మెడలో నుంచి బంగారు చైన్ లాక్కెళ్ళిన దుండగుడు..

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:*

వృద్ధురాలు మెడలో నుంచి దుండగుడు చైన్ లాక్కెళ్ళిన సంఘటన మంగళవారం రాత్రి నెలకొంది. జనగామ మండలం చౌడారం గ్రామంలో





మంగళవారం రాత్రి 8:30 గంటల ప్రాంతంలో 80 ఏళ్ల వృద్ధురాలు బాత్రూం కి వెళ్ళేందుకు బయటకు రాగా ఇదే అదనగా భావించిన దుండగుడు పల్సర్ బైక్ పై వచ్చి వృద్ధురాలు మెడలోని రెండు తులాల బంగారు గొలుసును లాక్కెళ్ళాడు. ఈ సంఘటన పట్ల గ్రామస్తులు అప్రమత్తమై పట్టుకునేందుకు ప్రయత్నించాగా దుండగుడు చౌడారం గ్రామం నుంచి జనగామ మీదుగా పారిపోయినట్లుగా సమాచారం. ఈ విషయమై వృద్ధురాలు కుటుంబ సభ్యులు, వృద్ధురాలు జనగామ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

## ఉపాధ్యాయులు సాంకేతిక విద్య బోధనపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్**

*నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

ఉపాద్యాయులు శాస్త్ర సాంకేతిక విద్య బోధనపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా విద్యార్థుల అవగాహన సామార్థ్యం పెంపొందుతుందని జిల్లా సైన్స్ అధికారి కట్ట శ్రీనివాస్, ఎంఈవో కొర్ర సారయ్య అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు ఆధ్వర్యంలో పీఎం శ్రీ స్కూల్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన నర్సంపేట, కొండూరు టీచర్లకు డిజిటల్ కంటెంట్ తో త్రీడి మోడల్ పరికలాలలో విద్యాబోధనకు శిక్షణ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిక్షణలో డిజిటల్ కంటెంట్‌తో త్రీడీ మోడల్ లో విద్యా బోధనకు గాను ఏఆర్, వీఆర్ (ఆర్గుమెంటల్,వర్జినల్ రియాలిటీ) హెడ్సెట్ పరికరాలను తలకు ధరించి రిమోట్ సహాయంతో గణితం,ఫిజికల్ సైన్స్,బయోలాజికల్ సైన్స్, ఇంగ్లీష్ టీచర్లకు శిక్షణలో అభ్యాసన చేశారు.పిల్లల తలకు ధరించే ఈ పరికరం బోధనలో ఆరోగ్యంలో ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలుగా ప్రత్యేక బీన్ బాగ్స్ ఏర్పాటు చేసి సమయపాలన పాటిస్తూ బోధించాలని తగు సూచనలు ఇచ్చారు. ఈ బోధన వల్ల నేటి సైన్స్ పట్ల అవగాహనతో ప్రతి విద్యార్థి శాస్త్రవేత్త ల మార్గంలో అడుగులు వేయవచ్చని అన్నారు. ఈ పరికరంలో ప్రపంచవ్యాప్తంగా విహారయాత్రలు ఈఫిల్ టవర్ మరికొన్ని ప్రయోగాత్మక దృశ్యాలతో చారిత్రక కట్టడాల నిర్మాణ చరిత్రలతో సమయాన్ని పొదుపు చేస్తూ విజ్ఞానాన్ని పెంపొందించుకొంటు ప్రతి విద్యార్థి తన జీవితంలో మంచి గొప్ప లక్ష్యాలను చేరుకునే విధంగా త్రీడీ మోడల్ బోధన ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లాలో నర్సంపేట పీఎం శ్రీ గర్ల్స్ స్కూల్, కొండూరు పాఠశాలకు కి మాత్రమే 25 చిన్న ట్యాబులు,10 త్రీడీ పరికరాలు, ఒక పెద్ద ట్యాబు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి రాజేష్, బి సురేష్ కుమార్, ఎస్ వాణి, ఎం రాజేందర్ రెడ్డి, ఎం రమేష్, ఎస్ స్వరూపలు పాల్గొన్నారు. టెక్నీకల్ అసిస్టెంట్ గా ఈ. సుధీర్ జిల్లా విద్యా శాఖ వరంగల్ నుండి హాజరయ్యారు.






## ఎన్‌హెచ్‌పై కారు బోల్తా

*గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

మండలంలోని బొడ్డుగొండ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం



అర్ధరాత్రి సమయంలో ఒక కారు బోల్తా కొట్టి అందులో ప్రయాణిస్తున్న వారు గాయాలపాలయ్యారు. బొడ్డుగొండ సమీపంలో గుంతలమయంగా ఉన్న ప్రాంతం వద్ద ఈ ప్రమాద సంఘటన జరిగింది. భూపాలపల్లి ప్రాంతం నుండి భద్రాద్రికొత్తగూడెం వైపు వెళుతున్న కారు సోమవారం అర్ధరాత్రి సమయంలో ఇక్కడ రోడ్డుపై ఉన్న గుంతల కారణంగా అదుపుతప్పి గాలిలోకి లేచి రోడ్డు పక్కకు బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి గాయాలు కాగా వారిని అదేరాత్రి అంబులెన్స్‌లో మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు. బోల్తా కొట్టిన కారు ధ్వంసమైంది.

## ఎల్కతుర్తి లో గంజాయి పట్టివేత.....

**మిగతా వ్యక్తులను త్వరలో పట్టుకుంటాం.**

**ఎస్సై ప్రవీణ్ కుమార్...**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో. స్థానిక ఎస్సై అఖినపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో 420 గ్రాముల గంజాయి నీ పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు ఈ సందర్భంగా వారు మీడియాకు వివరిస్తూ. మధ్యాహ్నం 3: 30 గంటలకు ఎస్సై ప్రవీణ్ కుమార్ మరియు సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తున్న



సమయంలో ఎస్బిఐ బ్యాంకు దగ్గర దామెర రోడ్డులో హోండా యాక్టివా టి ఎస్ 03ఈ వి 8512 గల యాక్టివా బండిలో ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తున్న సమయంలో మమ్ములను చూసి పరిగెత్తుతుండగా గమనించి వారిని పట్టుకోగా వారిలో జల్లిస్ అహ్మద్ ఖాన్త తండ్రి అజీజ్ ఖాన్ ఏజి 54 హనుమకొండ జిల్లా అలంకరి జంక్షన్ ఏరియా కి సంబంధించిన వారీగా గుర్తించి వారితోపాటు ఉదయ్ కిరణ్ అనే వ్యక్తి పారిపోగా వారికోసం ప్రత్యేక పోలీసు యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని త్వరలో పట్టుకుంటామని తెలిపారు వారి వద్ద నుండి 240 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు గంజాయి విలువ దాదాపు 6000 రూపాయల వరకు ఉంటుందని తెలిపారు.. ఎస్సై తో పాటు హెడ్ కానిస్టేబుల్ విఠల్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి బక్కయ్య అఖిల్ సుమన్ రంజిత్ స్వరూప తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## ముల్కనూర్ పోలీస్ కు పదోన్నతి

*భీమదేవరపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త:*

ముల్కనూర్ పోలీస్ పదోన్నతి పొందారు. ముల్కనూర్ పోలీస్ స్టేషన్లోవిధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజిరెడ్డి కి ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన ఏఎస్ఐ రాజిరెడ్డిని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ స్థానిక ఎస్సై రాజు పోలీస్ సిబ్బంది అభినందించారు.

# ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలు లేకుండా ముందస్తు చర్యలు

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**కాటారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్ట్రాంగ్ రూము, ఓట్ల లెక్కింపుకు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మమ్మంగళవారం కాటారం సబ్ కలెక్టర్ కార్యా లయంలో ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు మరియు ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు మరియు ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎంపీడీఓలు అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, మూడు చక్రాల సైకిళ్ళు అందుబాటులో ఉంచేలా శిశు సంక్షేమ అధికారి మల్లీశ్వరి నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఈ కార్య క్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, ఎంపిడిఓ అడ్డూరి బాబు, తహసీల్దార్ ఏ.నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందుబాటులోకి తేవాలి..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-ఏటీసీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**కాటారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త** యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణ అందించి ఉజ్వల భవిష్యత్తుకు మార్గాలు వేసే అధునాతన సాంకేతిక కేంద్రం సత్వరం యంత్రాలు, తరగతి గదులు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏటిసి ప్రిన్సిపాల్‌ను, అధ్యాపకులను ఆదేశించారు. మంగళవారం కాటారం మండలంలోని ఏటీసీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్‌లలో ఏర్పాటు చేసిన పరికరాలను పరిశీలించారు. పరికరాలు సకాలంలో అమర్చకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే పరికరాల ఏర్పాటు విషయంలో ఏర్పడిన సమస్యలను తన దృష్టికి తీసుకురాకపోవడంపై ప్రిన్సిపల్‌ను ప్రశ్నించారు. విద్యార్థుల శిక్షణకు అవసరమైన అన్ని పరికరాలు ఏర్పాటును వేగవంతం



చేయాలని ఆదేశించారు. కేంద్రం నిర్వహణలో పారదర్శకత, సమర్థత పాటించాలని, నిర్లక్ష్యానికి తావివ్వొద్దని హెచ్చరించారు. విద్యార్థుల శిక్షణకు అవసరమైన అన్ని సదుపాయాలు వేగవంతం గా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ప్రిన్సిపల్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ప్రచార ఖర్చులను పక్కాగా నమోదు చేస్తాం..

-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ




**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు చేయు ప్రచార ఖర్చులను పక్కాగా నమోదు చేయడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయ మిని సమావేశపు హాలులో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రచార ఖర్చులకు సంబంధించి రేట్ చార్ట్ నిర్దేశించు అంశంపై డిపిఓ, ఆడిట్ అధికారులు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీలు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీల యజమానులతో సమావేశం నిర్వహించారు.ఎంపిటిసి జడ్పిటిసి మరియు గ్రామ పంచాయతీలు, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఖర్చులను పర్య వేక్షించడానికి రేట్ చార్ట్ రూపొందించినట్లు తెలిపారు. ఈ రేట్ చార్ట్ ప్రకారం, ప్రతీ ప్రచార సామాగ్రి, ఫ్లెక్సీ, పోస్టర్, ప్రచార వాహనాల అద్దె, ప్రకటనలు మరియు ఇతర ప్రచార ఖర్చులు స్థానిక రేట్ల ఆధారంగా అభ్యర్థులు ఖర్చులో జమచేయబడతాయని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు అనుమతులు పొందాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు మరియు పార్టీలు ఎన్నికల ప్రక్రియకు సహకరించి, సమయానికి అనుమతులు తీసుకోవాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో ఆడిట్ అధికారి మానస, డిపిఓ శ్రీలత, డిపిఆర్ఓ శ్రీనివాస్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రింటర్స్ అండ్ పబ్లిషర్స్, ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు నిరంతరం చేపట్టాలి..

-డివిజనల్ పంచాయతీ అధికారి మల్లిఖార్జున్ రెడ్డి

-గంగారం గ్రామ పంచాయతీ ఆకస్మిక తనిఖీ

-రికార్డులను తనిఖీ చేసిన డిఎల్‌పిఓ మల్లిఖార్జున్ రెడ్డి




**కాటారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త** కాటారం మండలం లోని గంగారం గ్రామ పంచాయతీని డివిజనల్ పంచాయతీ అధికారి మల్లిఖార్జున్ రెడ్డి తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. కంపోస్ట్ ఎరువు తయారీని పరిశీలించారు. పల్లెప్రగతి పనులను పరిశీలించిన అనంతరం రికార్డులు తనిఖీ చేశారు. పారిశుధ్య పనులు నిరంతరం చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కర్ణాకర్‌ని ఆదేశించారు.

# రామాయణం ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శక గ్రంథం..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

-జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**ప్రభాతవార్త - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం పర్గత్ దివస్ సందర్భంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ..మహర్షి వాల్మీకి రచించిన రామాయణం ప్రతి మనిషి జీవితానికి మార్గదర్శక గ్రంథం అని, ఆయన చూపిన సత్యం, ధర్మం, కర్తవ్య మార్గాలు నేటి సమాజానికీ ప్రేరణ అని అన్నారు. ఆయన ఆచరించిన ఆధ్యాత్మిక, నైతిక విలువలను మనమందరం జీవితంలో అనుసరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు, ఆర్ఎస్‌ఐలు, డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# క్రీడాకారులకు భూపెల్లి రాజు టీషర్ట్‌ల అందజేత

కాటారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో డిపిఎల్ 10 ధన్వాడ టీంకు టీషర్ట్‌లను భూపెల్లి రాజు స్పాన్సర్ చేసినట్లు మంగళవారం తెలిపారు. డిపిఎల్ 1 నుండి డిపిఎల్ 10 వరకు గత పది సంవత్సరాల నుండి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ టీషర్ట్‌లు, బ్యాట్లు, బాలు, షీల్డ్‌లు, బహుమతులు ఇలా ప్రతీది స్పాన్సర్ చేస్తూ క్రీడాకారులను భూపెల్లి రాజు ప్రోత్సహిస్తుండడంతో పలువురు అభినందించారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఛాంపియన్ ట్రోఫి అందజేత..

బహుమతులు అందజేసిన ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు



**మహాదేవపూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో వారం రోజుల నుండి కాళేశ్వరం గ్రామానికి చెందిన క్రిడాకారుల, ఆధ్వర్యంలో టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్ ఐపీఎల్ తరహాలో వేలంపాట నిర్వహించి క్రీడాకారులను కొనుగోలు చేసి టోర్నమెంట్ నిర్వహించారు. మొత్తం ఐదు టీంలు ఈ టోర్నమెంట్లో పాల్గొనడంతో మంగళవారం ఫైనల్ మ్యాచ్ జరగగా ఐపీఎల్ 11టీం ఫైనల్లో విజయం సాధించి ట్రోఫీ సొంతం చేసుకుంది. విజేతగా నిలిచిన ఐపీఎల్ 11 టీం క్రీడాకారులకు మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు ట్రోఫీ, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యువత, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వన్య ప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..

-అటవీశాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

-జిల్లా పరిషత్ పాఠశాలలో అవగాహన సదస్సు..

-ముఖ్య అతిథిగా హాజరైన గ్రీన్ వారియర్ చంద్రశేఖర్

**మహాదేవపూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహ దేవపూర్ మండలం కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలో వన్య ప్రాణుల సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా గ్రీన్ వారియర్ చంద్రశేఖర్ హాజరై వన్యప్రాణుల సంరక్షణ వాటి అవశ్యకతను విద్యార్థులకు వివరిస్తూ పర్యావరణ వ్యవస్థలో అత్యంత కీలక భాగాలైన గాలి, శుద్ధికరణ, వాతావరణ నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని, వన్యప్రాణులను వేటాడి మాంసం,చర్మం ఇతర అవయ వాలను అమ్మడం చట్టరీత్య నేరమని అన్నారు. వన్యప్రాణులని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలిపారు. ప్రధానో పాధ్యాయురాలు అన్నపూర్ణ మాట్లాడుతూ..వన్య ప్రాణుల పట్ల ప్రేమతో మెదలడం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం జిల్లా అటవీశాఖ అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజేందర్, శ్రీధర్, రాజ్ కుమార్, జ్యోతి, సమ్మయ్య, షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నెక్కొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరుచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నెక్కొండ మండలంలోని కాంగ్రెస్ బాకీ కార్డును బిఆర్ఎస్



పార్టీ శ్రేణులతో కలిసి పెద్ది ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దొఖా పార్టీ అని తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్న ఆనాడు చెప్పినటువంటి గ్యారెంటీ కార్డు చూపించి ఫోటోలు దిగి మోసం చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖం చూపెట్టే పరిస్థితి లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు



పెట్టేటువంటి ధైర్యం లేని కాంగ్రెస్ పార్టీ గ్రామాలు అదుపు అనేక మోసాలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతుందన్నారు. గ్రామాల్లో పల్లెల్లో తండాల్లో ముఖం చూప లేని కాంగ్రెస్ పార్టీ వాళ్ల స్థానిక సంస్థల ఎన్నికలలో నిలబడే ధైర్యం లేదు, ప్రతి గ్రామాల్లో నిలదీసే పరిస్థితి ఉందనానరు. కెసిఆర్ ఆన్నీ పథకాలు ఇచ్చారని, ప్రజలు అడగకున్న క్యూలైన్ లో నిలబడకుండా ఇంటికి పంపించినటువంటి ఘనత కేసీఆర్‌దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ నయా మోసాలకు పాల్పడుతూ ఆరు గ్యారెంటీలు 420 హామీల పేరు మీద గ్యారెంటీ కార్డుతో కాంగ్రెస్ నాయకులు ముఖం చూపెట్టుకోలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అప్పుడు అభయ హస్తం ముసుగులో ఆనాడు వారు ఇచ్చినటువంటి గ్యారెంటీ ఏదైతే ఉందో ఆ గ్యారెంటీ కార్డులో పొందుపరిచినటువంటి హామీలు దాని యొక్క చెల్లింపులు ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి, ఇవ్వాల్సినటువంటి బాకీలను ప్రజలకు వివరించాలన్నారు. ఆ బాకీ తో కూడినటువంటి వివరాలను కాంగ్రెస్ బాకీ కార్డు



ప్రజలకు అర్థమయ్యే విధంగా ప్రతి ఇంటింటికి చేరాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంగనిసూరయ్య ,పాక్స్ చైర్మన్లు మారం రాము, మాజీ ఎంపీపీ రమేష్,పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవు, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తోట సాంబయ్య,కొనిజేటి భిక్షపతి, ఈదునూరి యాకయ్య, తాటిపల్లి శివకుమార్, కారింగుల సురేష్ క్లస్టర్ బాధ్యులు,మాజీ సర్పంచ్ లు, ఎంపిటిసి లు,గ్రామ పార్టీ అధ్యక్షులు,మండల యూత్ నాయకులు పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బాకీ కార్డుల అవగాహన



నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. మంగళవారం బి ఆర్ ఎస్ శ్రేణులు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న బాకీలను చూపిస్తూ కాంగ్రెస్ బాకీ కార్డులను మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలకు పంచుతూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ.. మార్పు పేరుతో రాష్ట్రంలో పాత రోజులు తీసుకొస్తామని చెప్పి ప్రజలను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పాత రోజులను గుర్తు చేసిందని వారు దుయ్యబట్టారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు కర్రుగాల్చి వాత పెట్టే విధంగా ప్రజ తీర్పు ఉండాలని వారు కోరారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన బి ఆర్ ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ శ్రేణులను అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పార్టీ బాధ్యులు మహిళలు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# హామీలు అమలు పరచని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు

ఖానాపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

హామీలు అమలుపరచడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుతానికి ఈ ఎన్నికల్లో గుణపాఠం తప్పదని మండల పార్టీ అధ్యక్షుడు పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఎన్నికల కమిటీ మండల కన్వీనర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం ఖానాపురం మండలపార్టీ, వేపచెట్టు తండా గ్రామ కమిటీల ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డ్స్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రోజులలో 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు హామీలను అమలు చేయకుండా తప్పించుకుని తిరుగుతుందన్నారు. రైతు లను, రైతు కూలీలను, మహిళలను, యువ కులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజల కు మోసం చేసిందన్నారు. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదు, రైతు భరోసాను ఎగబెట్టారు, వడ్లకు బోనస్ ఇవ్వలేదు.. అస మర్థ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు మహిళలు చిన్నపిల్లలు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూ లైన్ లో నిలబడి అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. అమలు కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ కార్డు పేరు మీద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలల పాలనలో ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదన్నారు.రైతులను ,మహిళలకు, యువకు లను, నిరుద్యోగులను అన్ని వర్గాల ప్రజలను హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయ కులను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుగులోతు బాలు నాయక్ గ్రామ మాజీ సర్పంచ్ భూక్య వెంకన్న గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం హంపి పీఠాధిపతి విద్యారణ్య స్వామి వారి శిష్యులు సిద్దిపేట సిద్ధాంతి, జ్యోతిష్య రత్నాకర కలకుంట్ల రాజేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారికి 108 లీటర్ల ఆవుపాలతో ఏకాదశ మహా రుద్రాభిషేకం, సహస్ర మారేడు దళ అభిషేకం పసుపు కుంకుమ చందన, పంచా అమృతాలతో అభిషేకాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ త్రాటి పెల్లి రవీందర్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గందె. శ్రీనివాస్ గుప్త. ట్రస్ట్ కమిటీ ఉపాధ్యక్షులు పురాం. బద్రీనాథ్, కోశాధికారి మార్త మార్కండేయ, గంగిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, సట్ల శ్రీనివాస్, గుగ్గిళ్ల శ్రీనివాస్ పురం సతీష్ నర్సంపేట ప్రముఖ వైద్యులు డాక్టర్ ఉదయ సింగ్, మాజీ మండల ఉపాధ్యక్షురాలు గందె శ్రీలత, మాజీ ఎంపీటీసీ నానబోయిన కోమల, అర్చకులు శ్రీనివాస్, పెండోట మురళి మోహన చారి, మాజీ సర్పంచ్ గోనెల పద్మ, స్వప్న, మోనిక, రజిత, హారిక, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఆపాలి

నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

యుద్ధోన్మాది అమెరికా అండతో ఇజ్రాయిల్ సాగిస్తున్న రెండు సంవత్సరాల మారణ హోమాన్ని ఆపాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు.ఆయన మాట్లాడుతు 1969 లో ఒస్లో నగరంలో చేసుకున్న శాంతి ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ప్రతిక్షణం ఉల్లంఘిస్తుందని అన్నారు. ఉగ్రవాదులు దాక్కున్నారని పేరుతో విద్యాసంస్థలపై ప్రార్థనా మందిరాలు మార్కెట్లు ప్రాంతాలలో జీవ రసాయన ఆయుధాలతో పాలస్తీనా ప్రజలను చంపుతున్నారని అన్నారు. ఇతర దేశాల నుండి మానవతా సహాయంతో అందుతున్న మందులు ఆహారాన్ని కూడా అడ్డుకుంటూ రాక్షసానందాన్ని పొందుతున్న ఇజ్రాయిల్ అమెరికా దేశాల దాష్టికాన్ని ప్రపంచం నిరసించిన స్పందన లేదని అన్నారు. సుమారు 64000 మందిని పాలస్తీనా పౌరులను పసి పిల్లలను చంపి ట్రంప్,నేతన్యహులు ఆధునిక రాక్షసులుగా ప్రపంచం ముందు నిలబడ్డారని అన్నారు.184 దేశాలు ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనాను దేశంగా గుర్తించిన ఇజ్రాయిల్ దేశానికి బీమకుట్టినట్టు కూడా కావటం లేదని




అన్నారు. ఇజ్రాయిల్ అమెరికాతో చేస్తున్న వర్తక వాణిజ్య రవాణాలను తక్షణమే నిలిపివేసి వారితో ఒప్పందాలను రద్దు చేసుకోవాలని అన్నారు. ప్రపంచ ప్రజలంతా ముక్తకంఠంతో నిరసించిన విద్వాన్మాద చర్యలు ఆపకపోవడం శోచనీయమని రవి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు డివిజన్ నాయకులు దార లింగయ్య సింగనమైన కట్టయ్య గద్దె కొప్పుల రవి, రాజేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మార్కెట్ చైర్మన్

నెక్కొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త



నెక్కొండలోని నర్సంపేట రోడ్ లో కొత్త పెల్లి రాజేశ్వర రావు మంగళవారం గుండె పోటు తో మరణించగా వారి పార్థివదేహానికి నెక్కొండ మార్కెట్ చైర్మెన్ రావుల హరీష్ రెడ్డి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్‌లు పూల మాల వేసి నివాళులు అర్పించారు. వీరితో పాటు డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, పట్టణం అధ్యక్షుడు ఈదునూరి సాయికృష్ణ, చల్లా శ్రీపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, దొడ్డ విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, రామాలయ కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, మండల ఉపాధ్యక్షుల సముద్రాల కనుకయ్య, మెరుగు విజయ్‌యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ కొంగర దినేష్, గంధం సుధాకర్, అలంకాణిపేట కాంగ్రెస్ నాయకులు ఎడ్ల సురేందం తదితరులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన లాయర్‌ను వెంటనే అరెస్టు చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ఢిల్లీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దాడికి పాల్పడిన లాయర్ ను వెంటనే అరెస్ట్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బహుజన్ రాజ్యాధికారం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్ను సాంబయ్య అన్నారు. మంగళవారం ఒక ప్రకటనద్వారా ఆయన మాట్లాడుతూ నిన్న ఢిల్లీ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి భారత రాజ్యాంగంపై జరిగినట్లేనని ఇలాంటి దాడులను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం అయిందని భారత రాజ్యాంగాన్ని అమలు చేయవలసిన పాలకులు రాజ్యాంగాన్ని అమలు చేస్తే వారిపై దాడులు చేయడం ఎంతవరకు సమంజసమని ఈ దాడి ప్రజాస్వామ్యం పైన జరిగినట్లనని దీన్ని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కోరుతూ ముఖ్యంగా బహుజన సమాజం భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే దిశగా ఐక్య ఉద్యమాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని అలాగే



ఇలాంటి దాడులు పునరావతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు చేపట్టి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జన్ను సాంబయ్య, ం బుర్రి సాగర్, జీరో సెవెన్ అంకేశ్వ రావు రమేష్, ఎడ్ల రవి, పీసరి రజిత, తనుగుల శ్రీకాంత్, బాణాల మరియా, తనుగుల రామచంద్, బుర్రి సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంత పరాయికరణ పై ఉద్యమిద్దాం

**కొమురం భీమ్ ఆశయాలు కొనసాగిద్దాం.**
**కొమురం బీమ్ 85 వర్ధంతి వేడుకలు.**
**జల్ జంగిల్ జమీన్ నినాదంతో ముందుకు సాగుదాం.**
**ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ.**



వెంకటాపురం,ప్రభాతవాజ్తల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసీలు పోరుబాటకు సిద్ధం కావాలని ఐక్య ఆదివాసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. వెంకటాపురం మండల కేంద్రంలోకొమురం బీమ్ 85 వర్ధంతి వేడుకలు కొమురం బీమ్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొమురం బీమ్ విగ్రహానికి ఐక్య ఆదివాసీ సంఘాలు,ఐక్య ఉపాధ్యాయ సంఘాలు మహిళా శక్తి పూల దండలు వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఐక్య ఆదివాసీ సంఘాల నాయకులు పూనెం రామచంద్రం, పర్షిక సతీస్,చింత సమ్మయ్య,కుంజ మహేష్,చిరంజీవి కొమురం బీమ్ ఆశయాల పై మాట్లాడారు.ఆదివాసీ హక్కుల కోసం కొమురం బీమ్ అలుపెరగని పోరాటం చేశారన్నారు.కొమురం బీమ్ బాటలో ఉద్యమాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.5 వ షెడ్యూల్డ్ ప్రాంతంలో రాజకీయ రిజర్వేషన్లు ఆదివాసులకు వ్యతిరేకంగా ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం అన్నారు .ఏజెన్సీ ప్రాంతంలోకి గిరిజనేతరులు రావడం చట్ట విరుద్ధమని 1/70చట్టం తెలుపుతుందన్నారు. షెడ్యూల్డ్ ప్రాంతంలోకి గిరిజనేతరుల ప్రవేశం నిషేధమని చట్టం చెప్తుంటే గిరిజనేతరులకు రాజకీయ రిజర్వేషన్లు ఎలా ప్రకటిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలను వెంకటాపురం వాజేడు మండలాల్లో నిలుపుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఏజెన్సీ ప్రాంతంలో భూముల పరాయికరణ విపరీతంగా పెరిగిపోతోందని, ప్రభుత్వం మా ప్రాంత భూముల పరాయికరణపై ప్రత్యేక కమిషన్ వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంత భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోకుంటే కొమరం భీమ్ స్ఫూర్తితో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు.ఐక్య ఉపాధ్యాయులు పాయం నాగేశ్వరరావు,పశువుల సూర్యనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమే ఆదివాసీలదని రాజ్యాంగం పేర్కొంటోంది అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలకు కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలు అదివాసిలకే చెందేలా ప్రత్యేక చట్టం తీసుకొచ్చేందుకు చొరవతీసుకోవలని కోరారు.ఈ కార్యక్రమంలో కనితి వెంకటకృష్ణ ,తుర్స కృష్ణ బాబు, తాటి రాంబాబు, ఉండం ప్రసాద్ ,సురిటి దీపక్ ,తాటి నాగరాజు, గట్టుపల్లి సంజయ్ ,సోర్లం నరసమ్మ,అట్టం అంజలి కుమారి,ఇర్ప లక్ష్మి,చంటి,బాబు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పక్కాగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులకు ట్రక్ షీట్ అందించాలి.**
**అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జీ.**
**ప్యాడీ క్లీనర్లతో శుభ్రం చేసిన నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కోనుగోలు చేయాలి.**
**షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలి.**
**ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు నిర్వహించిన శిక్షణ,**
**అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**







ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త ఏటూరునాగారం రైతు వేదికలో మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట, వాజేడు, వెంకటాపురం , తాడ్వాయి, గోవిందరావుపేట పరిధిలోని వివిధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నిర్వహించిన శిక్షణ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ (వానకాలం) ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా జరగాలని, జిల్లాలో దాదాపు 1.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా 175 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో పండించిన ప్రతి నాణ్యమైన గింజను ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ఉన్న రైతుల వివరాలు, రైతులు సాగు చేసిన భూ విస్తీర్ణం వివరాలు, వచ్చే పంట దిగుబడి వివరాలు ముందస్తుగా తెలుసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా పూర్తిస్థాయిలో 175 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని 17 కంటే తక్కువ తేమ శాతంతో కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని, రైతుల ధాన్యం నాణ్యతను వ్యవసాయ విస్తరణ అధికారులు పరిశీలించి ధ్రువీకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మేర ప్యాడి క్లీనర్ లను ఏర్పాటు చేశామని, ధాన్యాన్ని తప్పనిసరిగా ప్యాడి క్లీనర్లతో శుభ్రం చేసిన తర్వాత మాత్రమే కొనుగోలు చేయాలని,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్ అందించాలని,రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కటింగ్ విధించడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో డిజిటల్ వేయింగ్ యంత్రాలను మాత్రమే వినియోగిస్తున్నామని, వాటి పనితీరును జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి తనీఖీ చేయాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని, సకాలంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే గన్ని బ్యాగుల నాణ్యతను ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పరిశీలించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సైతం గన్ని బ్యాగుల నాణ్యత పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, సమస్య ఏదైనా ఏర్పడితే వెంటనే ఎలక్ట్రిషియన్ అందు బాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. వానకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎక్కడ, ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులతో వాట్స్ అప్ గ్రూపులు తయారు చేశామని, కొనుగోలు ప్రక్రియలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటి కప్పుడు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్యాడ్ క్లీనర్లు పెట్టకపోయినా, వాటిని సరిగా వినియోగించక పోయినా, రైస్ మిల్లుల వద్ద కోత పెట్టినా, ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ట్రక్ షీట్ జారీ చేయకపోయినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,మొదటి రోజు నుంచి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి షా ఫైజల్ హుస్సేని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ రాం పతి, జిల్లా సహకార అధికారి సర్దార్ సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గవాయ్ పై దాడికి నిరసన వ్యక్తం

**గా భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్ట్ విధులు బహిష్కరణ....**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాతవార్త** సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గావాయ్ పై దాడికి నిరసనగా భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో మంగళవారం కోర్ట్ విధులు బహిష్కరించారు. కోర్ట్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి ఆర్ గావాయ్ పై దాడి రాజ్యాంగం పై జరిగిన దాడిగా అభివర్ణించారు. ఇటువంటి సంఘటన లు మల్లి పునరావృతం కాకుండా బార్ కౌన్సిల్ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమురం భీం వర్ధంతి వేడుకలు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,



కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కొమురం భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి,డిప్యూటీ కలెక్టర్ కుశీల్ వంశీ (ట్రైనీ),డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్,పర్యవేక్షకులు మహేష్ బాబు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మనువాధుల కుట్రలో భాగమే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి



**ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండల లింగాపూర్ గ్రామం లో ప్రజాసంఘాల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లా డుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై సుప్రీంకోర్టు నడుస్తున్న సమయంలోనే అందులోనే పనిచేస్తున్న మనువాధ ముసుగులో ఉన్న ఒక న్యాయవాది చేసిన దాడి మతతత్వ శక్తుల పరాకాష్టకు నిదర్శనం అన్నారు. సనాతన ధర్మం పేరుతోని జరుపు తున్న దాడులను ప్రజ లందరూ గమనించాలని అనాదిగా కలిసి మెలిసి జీవిస్తున్న ప్రజలను విభజించి పాలించాలని చూస్తున్న మనువాధ పార్టీ విధివిధానాలపై తిరుగుబాటు చేయాలని కోరారు ఈ సమావేశంలో సతీష్,రవి, రాజేందర్, నారాయణస్వామి, రాజేశ్వరరావు, కిష్టయ్య,చంద్రు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలి

**ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**

గౌడ విద్యార్థులు చదువు తో పాటు క్రీడాల్లో రాణించాలని టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి చైతన్య గౌడ్ విద్యార్థుల కు పిలుపు నిచ్చారు. మంగళవారం రోజున సంఘం కార్యాలయం లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన చైతన్య గౌడ్ మాట్లాడుతూ తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన పాలకుర్తి రేవంత్ గౌడ్ నేషనల్ లో ఉత్తరకాండ్ లో అండర్ 19 లో క్రికెట్ ఆడటం అలాగే ఏటూరునాగారం కు చెందిన మేరుగు హార్దిక్ గౌడ్ జూడో క్రీడాల్లో రానిస్తుండటం సంతోష కరమణి అన్నారు. సంఘం ఇటువంటి కార్యక్రమం చేయాడం అభినందనియమని అన్నారు. అనంతరం రేవంత్ గౌడ్. హార్దిక్ గౌడ్ లను ఆత్మీయ సన్మానం చేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంఘం అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్. జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్. వసతి గృహాసంక్షేమ అధికారి పొన్నం మానస గౌడ్



జిల్లా కమిటీ సభ్యులు రంగు సత్యనారాయణ గౌడ్. పులి రమేష్ గౌడ్ .వత్సవాయి సారయ్య గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ ఉయ్యాల మధుకర్ గౌడ్.గునిగంటి శోభన్ గౌడ్. కునూరు అశోక్ గౌడ్. గడ్డం శ్రీధర్ గౌడ్ గడ్డం రాజమోళి గౌడ్ గండు సదయ్య గౌడ్. రాంబాబు గౌడ్. మెరుగు రఘు గౌడ్. పాలకుర్తి మధు గౌడ్ మునిగాల సురేష్ గౌడ్ తో బెల్లం కొండ నరేష్ గౌడ్ పాటు 50 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# ఆదివాలంతా ఐఖ్యమై హక్కు లకోసం పోరాడుదం,,

**ఆదివాసీల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం,,**

**తాడ్వాయిలో కొమురం భీమ్ 85 వ వర్ధంతి వేడుకలు,,**

**నివాళులు అర్పించిన గిరిజన సంఘాలు,,ఆదివాసీలను అణచివేస్తె ఊరుకోం,,**



**మేడారం ప్రభాతవార్త ఫ్లీ 7** ఆదివాసీల హక్కుల కోసం పోరాడుపదాం అని గిరిజసంఘాలు పిలుపునిచ్చాయి. కొమరం భీమ్ 85 వర్ధంతిని మండలకేంద్రమైన తాడ్వాయిలో ఘనంగా నిర్వహించారు. మండల అద్యక్షుడు మోకాళ్ల స్వామి అద్యక్షతన, మాజిసర్పంచు ఇర్పసునిల్ దొర ఆద్వర్యంలో తుడుందెబ్బ జిల్లా అద్యక్షుడు పాయం కోటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మొదటగా కొమురం భీమం విగ్రహనికి పూలమాల వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాయం కోటేశ్వరరావు మాట్లాడుతు ఆదివాసీలు హక్కులను అమలుచేయడంలొ పాలకులు నిర్లక్షం చూపుతున్నారన్నారు. కొండకోనల్లొ పుట్టి అడవిపై ఆదారపడిన గిరిపుత్రుల అభివృద్దిని పట్టించుకోవడం లేదన్నారు. ఈమద్యకాలంలొ వచ్చి ఎస్టీలు చలామని అవుతున్న లంబాడీలను పాలకులు ఎస్టీలుగా రూపొందించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆదివాసీల హక్కులను కాలరాస్తుని ద్వజమెత్తారు. విద్యార్థిసంఘం రాష్ట అద్యక్షుడు కొప్పుల రవిమాట్లాడుతు ఎంతొకాలంగా ఉద్యమాలు చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాహక్కులను అమలుచేయకుండా నీరుగారుస్తున్నారు, ఎన్నొశతాబ్దాలుగా హక్కులకోసం పోరాడుతున్నప్పటికి ఆదివాసీలు గుడిసెల్లోనె ఉండటం అభివృద్ది ఏవిధంగా ఉందొతెలుస్తుందన్నారు. మూలవాసులు మారుమూల గ్రామాలకె పరిమితం అవుతున్నారని తెలిపారు,, ఈరోజున తాడ్వాయి మండల కేంద్రంలో ఆదివాసీల ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం అడవి బిడ్డల హక్కులకై పోరు చేసిన ఉద్యమ కెరటం , గిరిజనుల ఆరాధ్య దైవం కొమరం భీం గారి వర్ధంతి సందర్భంగా కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో సమ్మక్క పూజారి సిద్ధబోయిన స్వామి , తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర , ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి , మండల అధ్యక్షుడు మోకాళ్ళ వెంకటేష్ , జిల్లా అధ్యక్షులు పాయం కోటేశ్వరరావు , సురేందర్ , చంద మహేష్ , వంక నరేష్ , ఇర్ప స్వామి , ఉదయ్ , బంగారి అజయ్ , గౌరబోయిన మోహన్ రావు , ఆదివాసీ విద్యార్థి సంఘం నాయకులు ఆదివాసీ ప్రజలు తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

# ఏ.టి.సి. నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ప్రభాత వార్త వాజేడు** ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వాజేడు మండలాలలోని, ప్రభుత్వ ఆర్.ఐ.టి.ఐ (ఴి॥గి॥), ఎ.టి.సి (తిగిది) కేంద్రాలను సందర్శించారు ఈ సందర్భంగా క్యాంపస్‌లను పరిశీలించి, సిబ్బందితో, శిక్షణార్థులతో మాట్లాడి, శిక్షణా కార్యక్రమాల పురోగతి, సదుపాయాలు, తిగిది పనుల స్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా తిగిది కోసం వచ్చిన మెషినరీ, ఫర్నిచర్, కంప్లీట్ కావలసిన పెండింగ్ పనులు, రిక్రూట్మెంట్ అయిన ట్రైనర్స్ గురించి వివరాలు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులకు అన్నివసతులు అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ నాణ్యత, వృత్తి విద్యా సదుపాయాల విస్తరణ, విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల శిక్షణా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణా విధానాలను నవీకరించాలని అధికారులను ఇన్‌స్ట్రక్టర్లను సూచించారు. ప్రస్తుత ఏ.టి.సి సెంటర్ ద్వారా అందించే నైపుణ్య శిక్షణ



చాలా ప్రాముఖ్యమైందని అన్నారు.తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా పిల్లలు బాగా చదువుకొని మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ సందర్శనతో సంస్థలలో సిబ్బంది విద్యార్థుల్లో ఉత్తేజం నెలకొంది.ఈ కార్యక్రమంలో వాజేడు ప్రిన్సిపాల్ శేఖర్, ఎం పి డి ఓ విజయ ,గర్దావర్ కుమార స్వామి , సంబంధిత అధికారులు, ఇన్‌స్ట్రక్టర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేట మూడోసారి గౌడ సంఘం అధ్యక్షునిగా గట్టు శంకర్ గౌడ్

**వెంకటాపూర్,, ప్రభాతవార్త : నవంబర్ 7:**వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గౌడ సంఘం అధ్యక్షునిగా గట్టు శంకర్ గౌడ్ మూడోసారి ఎన్నికయ్యారు. మంగళవారం లక్ష్మీదేవి పేట గ్రామంలో నల్లగుంట, బూరుగుపేట, లక్ష్మీదేవి పేట గ్రామాలకు చెందిన గౌడ కులస్తుల సమక్షంలో ఎన్నికలు జరిగాయి. శంకర్ గౌడ్ వరుసగా మూడోసారి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా మెరుగు మల్లయ్య,కార్యవర్గ సభ్యులుబుర్ర సదానందం, మామిండ్ల సంపత్, చిర్ర హరీష్,బుర్ర అశోక్,చిర్ర గణేష్, వీరగాని రమేష్,పెరుమండ్ల విక్రమ్,కొండ తిరుపతి, కారుపోతుల చిన్న రాజు,కొండ శంకర్,జనగాం రవీందర్,కాసగాని ఓదెలు తదితర సభ్యులు ఉన్నారు.






# కొమురం బీమ్ వర్ధంతికి భారీగా తరలిరండి..

ప్రభాత వార్త వాజేడు



వాజేడు మండల కేంద్రంలో బుధవారం జరగనున్న కొమరం భీమ్ వర్ధంతి కి ఆదివాసీలు భారీగా తరలిరావాలని ఆదివాసి జేఏసీ నాయకులు నల్లేబోయిన సర్వేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆదివాసీ విద్యార్థి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షులు బోదెబోయిన సురేష్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఆదివాసీ నవ నిర్మాణ సేన ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లేబోయిన సర్వేశ్వరరావు పాల్గొని మాట్లాడారు.ఆదివాసీ గొండ్ బెబ్బులి ఆదివాసీ ఉద్యమకారులు కొమురం బీమ్ దాదా 85వ వర్ధంతి కార్యక్రమం ఆదివాసీ సంఘాల జాక్ అద్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లా జాక్ చైర్మన్ దబ్బకట్ల సుమన్ ముఖ్య అతిదిగా హాజరవుతారని తెలిపారు. కావున వాజేడు మండలంలోని ఆదివాసీ ప్రజలు మేధావులు విద్యార్థులు వివిధ ఆదివాసీ సంఘాల నాయకులు ఆదివాసీ రాజకీయ ప్రతినిధులు అందరు కొమురం భేమ్ 85వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో తుడుందెబ్బ సీనియర్ నాయకులు తల్లడి నానబాబు పాల్గొన్నారు.

# పార్టీ లైన్ దాటితే ఎవరైనా సరే ఉపేక్షించేది లేదు.

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు.**



**మంగపేట అక్టోబర్7, ప్రభాతవార్త.** రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న ఆదేశాల మేరకు, మంగపేట మండలం లోని కమలాపురం గ్రామం లో మంగళవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా ఈ సందర్భంగా అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి మాట్లాడుతూ మంగపేట మండలం గత కొద్ది రోజుల నుండి రానున్న స్థానిక సంస్థ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అధిష్టానం మండలం లో కాంగ్రెస్ పార్టీ తరుఫున ఎవ్వరికి టికెట్ ఇచ్చిన అందరు సమన్వయము తో సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా కలిసిగట్టుక బి ఫామ్ ఇచ్చిన అభ్యర్థి నీ అధిక మెజారిటీతో గెలిపించి మంత్రికి బహుమతి ఇస్తాం అని తెలుపుతూ కొందరు కాంగ్రెస్ పార్టీ లో వుంటూ వారి స్వలాభం కోసం పార్టీ ఆదేశాలను దిక్కరిస్తూ స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తాం అని పత్రిక ముఖం గా ప్రకటించారు ఆవిధంగా చేసిన వ్యక్తి కి కాంగ్రెస్ పార్టీ కి ఎటువంటి సంబంధం లేదుని అదే విధంగా పార్టీ లైన్ ఎవ్వరు దాటినా కచ్చితంగా కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు ఈ కార్యక్రమం లో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, కార్యదర్శులు మసిరెడ్డి వెంకట్ రెడ్డి,తుడి భగవాన్ రెడ్డి, గంగినేని శేషగిరి, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లెక్కలు అడిగితే కేసులు,

## ఎమ్మెల్యే ను కలిస్తే జరిమానాలు,

## సాంకేతిక యుగంలో కుల బహిష్కరణలా...

## విస్మయం కలిగిస్తున్న గౌడ పెద్ద మనుషుల తీరు.

హసన్ పర్తి, అక్టోబర్ 07, ప్రభాతవార్త.

కుల సభ్యుల ఐక్యత కోసం, వారి అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న కుల సంఘాలను కొంతమంది వారి వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగించుకొని, తప్పుడు పనులకు శ్రీకారం చుడితే, ప్రతి సభ్యుడికి లెక్కలు చెప్పాల్సిన బాధ్యత కమిటీపై ఉంటుందని ప్రశ్నించినందుకు కేసులు పెడతామని భయపెట్టడమే కాకుండా, ఎమ్మెల్యేను కలిసినందుకు లక్షల రూపాయలు జరిమాన కట్టాలంటూ హుకుం జారీ చేయడం వెనుకటి దొరల పాలనను గుర్తుచేస్తుంది. ఇలాంటి విచిత్రమైన, కక్షపూరితమైన చర్యలకు నిలయమైంది జయగిరి గ్రామం. అరిచేతులోకి ప్రపంచాన్ని తీసుకొచ్చిన సాంకేతిక యుగంలో ఇంకా కుల బహిష్కరణల పేరుతో ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్న జయగిరి గౌడ కుల పెద్ద తీరు విస్మయాన్ని కలిగిస్తుంది. వివరాల్లోకి వెళితేహసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో గౌడ కులస్తుల పరపతి సంఘం భూమి, డబ్బుల విషయంలో కొన్ని నెలలుగా వివాదం నెలకొంది. ఇట్టి విషయంలో సంఘ పెద్ద మనుషులు విచిత్ర నిర్ణయాలు తీసుకుంటూ సంఘం లెక్కలు అడిగిన వ్యక్తులపై కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతుందని గ్రామానికి చెందిన తాళ్లపల్లి వెంకటేశ్వర్లు ప్రభాతవార్త విలేకరితో తన ఆవేదనను వెలిబుచ్చాడు. సంఘంలో జరుగుతున్న లావాదేవీలను, సంఘము భూమి కబ్జాలను ప్రశ్నించినందుకు నాపై కక్ష కట్టి కొంతమంది పెద్ద మనుషులు తన జీవనోపాధి అయిన తాటి చెట్లను (చీరకను)ఎక్కకుండా నిరోధించి తన కుటుంబాన్ని గ్రామంలో అవమానానికి గురి చేశారని వెంకటేశ్వర్లు ఆరోపించాడు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకెళ్లినందుకు తనతో పాటు మరో 9 కొంతమందికి లక్ష రూపాయల జరిమానా విధిస్తూ హుకుం జారీ చేయడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన ఆవేదనను వ్యక్తం చేశాడు. స్థానిక సీఐ చేరాలు సైతం గ్రామంలో కుల సభ్యులను సమావేశపరిచి అందరూ కలిసిమెలిసి ఉండాలని, కుల సంఘ సభ్యుల డబ్బులకు సరైన లెక్కలు చూపించాలని, అందుకు బ్యాంకు ఖాతా తప్పనిసరి అంతేకాకుండా ఎల్లమ్మ గుడి వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకొని నిజాయితీగా, పారదర్శకంగా ఉండాలని పెద్ద మనుషులకు చెప్పినప్పటికీ సీఐ మాటలను పెడచెవిన పెడుతూ కుల సభ్యులను తనపై దాడికి పంపించడం పట్ల తన కుటుంబ సభ్యులు భయానికి గురవుతున్నారని తెలిపాడు. తనపై పంచాయతీ పెట్టుటకు కుల సభ్యులకు అయిన ఖర్చు మొత్తం నన్ను భరించమంటూ కుల పెద్ద మనుషులు ఒత్తిడి తెస్తున్నట్లు వెంకటేశ్వర్లు తెలిపాడు. పండుగ సమయంలో కుల సభ్యులకు పంచవలసిన 30 లక్షల రూపాయలను పెద్దమనుషుల దగ్గర ఉంచుకొని సభ్యులను తీవ్ర నిరాశపరచినట్లు ఆయన తెలిపాడు. గ్రామంలో తనతో ఎవరూ మాట్లాడకుండా, కనీసం ఫోన్ చేయకుండా, ఎలాంటి విచారణ లేకుండానే లక్ష రూపాయల జరిమానా విధించడం, తన హక్కుగా వచ్చిన తాళ్ళను ఎక్కడనీయకుండా కుల బహిష్కరణ అంటూ నానా రకాలుగా బాధ పెడుతున్న కుల పెద్ద మనుషులపై ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే చట్టపరమైన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వెంకటేశ్వర్లు కోరుతున్నాడు. కుల బహిష్కరణకు గురైన వ్యక్తులకు ఎలాంటి న్యాయం జరుగుతుందో, ఇంతటి అఘాయిత్యానికి ఒడి గట్టిన కుల పెద్ద మనుషులకు ఎలాంటి శిక్షలు పడతాయో వేచి చూడాలి.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి ప్రయత్నం అమానుషం

## సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి

అక్టోబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

140 కోట్ల మంది భారతీయ ప్రజలకు అత్యంత గౌరవనీయమైన స్థానం లో ఉన్న సుప్రీంకోర్టు పై మత ఉన్మాదపు వికృత రూపాన్ని చూపింది అని వరంగల్ జిల్లా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. శాసన, అధికారిక వర్గం కంటే ఎంతో విలువ న్యాయ వ్యవస్థ పై దేశ ప్రజలకు నమ్మకం ఉన్నది. సుప్రీంకోర్టులో నల్లకోటు రూపంలో ఉన్న హిందుత్వ తాలిబాన్ దాడి అనాగరిక చర్య ఇది. రిటైర్డ్ సుప్రీం కోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి ఉపరాష్ట్రపతిగా పోటీ చేస్తున్న సమయంలో కూడా నేటి దేశ హోం శాఖ మంత్రి బాధ్యత రాహిత్యమైన వ్యాఖ్యలు చేసి తన స్థాయిని దిగజార్చుకున్నారు. నైతికత ఉంటే తన పదవికి ఆనాడే రాజీనామా చేయాల్సింది. తను నేటికీ హోం శాఖ మంత్రిగా కొనసాగటం ఈ దేశ దౌర్భాగ్యం అని విమర్శించారు. దాని కొనసాగింపుగానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై గౌరవనీయమైన లాయర్ రూపం తో చెప్పు విసరే



ప్రయత్నం ఖచ్చితంగా హిందూ మతోన్మాదుల చర్య. అనని మాటలను అన్నారని మనుధర్మాన్ని నిలువెల్లా వంట పట్టించుకున్న హిందుత్వ శక్తుల అమానుషం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తితో దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా ఒక దళితుడు ఉండటం జీర్ణించుకోలేని వికృత చర్య. ఇలాంటి దుర్మార్గానికి వేరే వ్యక్తులు పాల్పడితే ఈపాటికి దేశం అట్టుడికి పోయేది. భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఇలాంటి చర్యల పట్ల మొసలి కన్నీరు కార్చడం మానుకొని ,నిర్దిష్టమైన చర్యలు తీసుకొని, ఈ లాంటి ఘోరాలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. నిందితునిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షి ంచాలని లేదంటే దేశ ప్రజాస్వామిక వాదులు, లౌకిక శక్తులు ప్రజా వెల్లువలను సృష్టిస్తారని మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రైతుకు న్యాయం, మూడేళ్ల తర్వాత బీమా సొమ్ము

## రాష్ట్ర వినియోగదారుల ఫోరం తీర్పుతో సంతోషంలో రైతు కుటుంబం

అక్టోబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

రైతు బీమా నిబంధనలతో బీమాసొమ్ము కోల్పోయిన రైతుకు మూడేళ్ల అనంతరం న్యాయం జరిగింది. వినియోగదారుల ఫోరం తీర్పుతో అక్షరాలు రూ. 5 లక్షల సొమ్ము రైతు కుటుంబానికి చేరనుంది. ఈ తీర్పుతో రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది బాధిత రైతులకు న్యాయం జరిగే అవకాశం ఉంది. వివరాల్లోకి వెళితే లింగంపల్లి గ్రామం, చిల్పూర్ మండలం, జనగామ జిల్లా రైతు కొలిపాక యాదమ్మ గత ప్రభుత్వ హయాం 2022 నవంబరులో 5న చనిపోయారు. ఆమె రైతు కావడంతో రైతుబీమా పథకం డబ్బుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులో యాదమ్మ పుట్టిన తేదిని ఆదార్ కార్డు ప్రకారం 1975 గా నమోదు చేశారు. కానీ రైతు బీమాపాలసీ బాండ్ లో ఆమె పుట్టిన తేదీని 111963 అని తప్పుగా అప్పటికే నమోదై ఉంది. ఆమె చనిపోయే నాటికి 60 సంవత్సరాలు పైగా ఉండడం కారణంగా రైతు భీమా సొమ్ము రూ.5 లక్షలు ఆమె కుటుంబానికి అందకుండా పోయాయి. దీంతో ఆ కుటుంబ సభ్యులు హన్మకొండకు చెందిన ప్రముఖ న్యాయవాది రాచకొండ ప్రవీణ్‌కుమార్‌ను సంప్రదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన ప్రవీణ్ యాదమ్మ కుటుంబానికి న్యాయం జరిగేలా వరంగల్ జిల్లా వినియోగదారుల ఫోరంలో 2023 ఫిబ్రవరి లో కేసు ఫైల్ చేశారు. దీనిపై ఆగస్టు 2023లో వినియోగదారుల ఫోరం, పథకం నిబంధనల అనుసరించి రైతు పుట్టిన తేదీ వివరాలను ఆధార్ కార్డు ప్రకారం మాత్రమే పరిగణించాలని నిర్ణయించి తీర్పునిచ్చి, ఆ రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని వెల్లడించింది. ఈ తీర్పుతో సంతృప్తి చెందని రాచకొండ ప్రవీణ్‌కుమార్ వరంగల్ జిల్లా వినియోగదారుల ఫోరం తీర్పును రాష్ట్ర వినియోగదారుల ఫోరం హైదరాబాద్ లో సవాలు చేస్తూ తిరిగి ఫిర్యాదు చేశారు. అన్ని వివరాలను పరిశీలించిన రాష్ట్ర వినియోగదారుల ఫోరం బాధిత రైతు కుటుంబానికి బీమా సొమ్ము పూర్తిగా చెల్లించేలా ఇటీవల 2992025 న తీర్పును వెలువరించింది. దీంతో ఆ రైతు కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగింది. ఈ కేసులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఎల్ ఐసీ, లింగంపల్లి గ్రామ ఏఈవో లను ప్రతివాదులుగా చేర్చుతూ రైతు కుటుంబానికి ఆరు వారాల్లోగా బీమా సొమ్మును అందజేయాలని ఆ తీర్పులో రాష్ట్ర వినియోగదారుల ఫోరం పేర్కొంది. రైతు కుటుంబం తరుపున వాదించిన న్యాయవాది రాచకొండ ప్రవీణ్ కుమార్ ఈ తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. కొంత ఆలస్యమైనా రైతు కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగిందన్నారు. బీమా కోల్పోయిన తెలంగాణ రైతాంగానికి ఈ తీర్పు వర్తిస్తుందని ఇదే విధానంలో బీమా కోల్పోయిన రైతులందరూ కోర్టును సంప్రదించి తమ బీమా సొమ్మును పొందే అవకాశం ఉందని వెల్లడించారు.






# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి పార్టీలో చేరిన 30 కుటుంబాలు

రాయపర్తి ప్రభాతవార్త అక్టోబర్ 7

రాయపర్తి మండలంలోని మహబూబ్నగర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సుమారు 30 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ



కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు స్వయంగా హాజరై కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే మా పార్టీ లక్ష ్యం. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షంలో పని చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం రంగాల్లో విశేషమైన మార్పులు తీసుకువస్తున్నాం. ఈ అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారు. అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కుటుంబాలు తెలిపారు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల పట్ల చూపుతున్న అనురాగం మాకు చాలా నచ్చాయి. బీఆర్ఎస్ పార్టీ మాపై ఏ శ్రద్ధ చూపలేదు. అందుకే మేము బీఆర్ఎస్‌ను విడిచి, కాంగ్రెస్ పార్టీలో చేరి అభివృద్ధికి తోడ్పడాలని నిర్ణయించుకున్నాం.. ఈ కార్యక్రమంలో బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు, యువకార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు. గ్రామంలో ఈ చేరికలతో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరింది.

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యం -

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

రాయపర్తి ప్రభాతవార్త అక్టోబర్ 7

పాలకుర్తి మండల కేంద్రంలో రాయపర్తి మండల ముఖ్య నాయకులతో కలిసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి అధ్యక్షత వహించారు. మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువనాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైన ఈ సమావేశంలో ఎమ్మెల్యే గారు పార్టీ తీరుపై సమీక్ష నిర్వహించి, రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వ్యూహాత్మక మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుకు ఎంతో కీలకం. పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసం ప్రతి ఒక్కరు ఒక టీమ్‌గా పనిచేయాలి. ప్రతి గ్రామంలో, ప్రతి బూత్ స్థాయిలో కాంగ్రెస్ బలాన్ని పెంచి, అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి, అని పిలుపునిచ్చారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించండి. గ్రామీణ ప్రజల నమ్మకం గెలుచుకోవడమే మన విజయం. సమన్వయంతో పనిచేస్తే కాంగ్రెస్ పార్టీని ఓడించే శక్తి ఎవరికీ లేదు," అని ఎమ్మెల్యే గారు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మండలంలోని పార్టీ స్థాయి నాయకులతో చర్చించి, బూత్ కమిటీలు బలోపేతం, ఓటర్ సంప్రదింపు కార్యక్రమాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో బ్లాక్ మరియు రాయపర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ టీపీసీసీ కార్యదర్శులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యువకార్యకర్తలు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరితంగా, విజయవంతంగా ముగిసింది.



## ఇరుకైన వంతెనతో ఇబ్బందులు ఎన్నో

### ఆదమరిస్తే అనంత లోకాలకే...!

*గీసుకొండ అక్టోబర్. ప్రభాతవా*

ప్రభుత్వం ప్రతి గ్రామానికి పక్కా రౌడీ నిర్మించాలని దృఢ సంకల్పంతో మండల కేంద్రానికి ప్రతి గ్రామము నుండి రహదారులను అనుసంధానం చేస్తూ సంబంధిత శాఖ ద్వారా రహదారులను ఏర్పాటు చేశారు ఈ నేపథ్యంలో రహదారులకు అక్కడక్కడ కల్వర్టుల తోపాటు వంతెనలు నిర్మించి ప్రయాణాన్ని సులభతరం చేశారు. కొన్నిచోట్ల ఈ వంటలలో ఇరుకుగా ఉండడం చేత ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఢీకొట్టుకునే ప్రమాదం తో పాటు బంతెన చివరి భాగంలో భారీ లోయ లాంటి గుంత ఏర్పడి ఇబ్బందికరంగా మారిన సంఘటన మండల కేంద్ర నుండి భయ్యా ముగిల్చెర్ల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. సుమారు 10 సంవత్సరాల క్రితం పక్కా రహదారిగా ఏర్పడిన ఈ రహదారిపై ఇటీవల భారీ గుంతలు ఏర్పడడంతో పాటు రహదారి పూర్తిగా దెబ్బతింది మరోపక్క రాధా కి అనుకూలమైన వంతెన నిర్మాణం చేపట్టకపోవడంతో ఆ వంతెన ఇరుకుగా ఏర్పడి వాన దారుల రాకపోగాలకు ఇబ్బందికరంగా మారుతుంది. ఈ వంతెన చివరలో ఎస్ ఆకారంలోని సెక్యూరిటీ పోల్స్ నిర్మించినప్పటికీ వాటికి ఆనుకొని ఉన్న గుంత పెద్ద లోయల కనిపించి పలువురిని భయభ్రాంతులకు గురిచేస్తుంది. రాత్రివేళ వచ్చే వాహన రాకపోకల తోని వాహనాల లైట్ల రిఫ్లెక్స్ తో ఈ వంతెన చివరి భాగాన వాహనాల ప్రమాదం జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని గతంలో ఈ ప్రాంతంలో పలమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగాయని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పటికీ సంబంధిత శాఖ అధికారులకు నిమ్మకు నీరత్తినట్లైనా లేకపోవడం శోచనీయమని స్థానికులు వాపోయారు.. ఇప్పటికైనా అటు ప్రభుత్వం ఇటు సంబంధిత శాఖ అధికారులు ఈ వంతెనను విస్తరించి విశాలంగా ఉండే విధంగా నిర్మించడంతోపాటు సూచిక బోర్డులను ఏర్పాటు చేసి వాహనదారులతోపాటు సంబంధిత గ్రామ ప్రజల ఇబ్బందుల నుండి గట్టెక్కించాలని స్థానికులు కోరుతున్నారు



## సైబర్ నేరాలపై అవగాహన అవసరం..

### మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహ..

### హై స్కూల్ దశనుండే అలవాటు చేసుకోవాలి..

### వరంగల్ షీ టీమ్ అధికారి బి.సూర్యనారాయ

*వరంగల్ క్రైం అక్టోబర్ 7 ప్రభాతవా*

విద్యార్థి దశనుండే మహిళలు జరిగే సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని వరంగల్ షీ టీమ్ అధికారి బి.సూర్యనారాయణ సూచించారు. మంగళవారం హన్మకొండ లోని రోజరి హై స్కూల్ నందు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని అన్నారు. మహిళలు తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని అన్నారు. అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, స్నాప్ చాట్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై, తెలియని ప్రదేశాలకు ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీసేఫ్ ఆప్ ను ఉపయోగించు కోవాలని సూచించారు. టీసేఫ్ ఆప్ పై ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి ఫిర్యాదు చేయాలని, మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోసరి హై స్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, ఉమెన్ కానిస్టేబుల్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



## నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత కొమరం భీమ్

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 7 ప్రభాతవార్త :*

"నేటి తరానికి స్ఫూర్తిప్రదాత కొమరం భీమ్" అని కాకతీయ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ ఆధ్వర్యంలో, జంతుశాస్త్ర విభాగ సెమినార్ హాల్‌లో "ఆదివాసీ లెజెండ్ కొమరం భీమ్ వర్ధంతి" సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆచార్య ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఆదివాసీల ఆత్మగౌరవం, జీవనాధికారాల కోసం కొమరంభీమ్ పోరాటం చేశారు. జల్, జంగల్, జమీన్ నినాదంతో ప్రజల్లో చైతన్యం కలిగించిన వ్యక్తి. ఈయన జీవితం యువతకు మార్గదర్శకం. యువత విద్యపై దృష్టి పెట్టడంతో పాటు హక్కుల కోసం నిలబడాలని పిలుపునిచ్చారన్నారు. అలాగే "ఏటూరు నాగారం వంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నత విద్యకు అవకాశం కల్పించేందుకు కాకతీయ విశ్వవిద్యాలయం విద్యాసంస్థలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అనుమతులు కోరతాం," అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వై.వెంకయ్య, ఆచార్య మామిడాల ఇస్తారి, డా. పుల్లా శ్రీనివాస్, హైకోర్టు న్యాయవాది ఆరోం పాపారావు, పొద కృష్ణప్రసాద్, గొప్పా సన్నారావు, సువర్ణపక సమ్మయ్య, వాసం ఆనంద్, గొప్ప వీరయ్య తదితరులు పాల్గొన్నారు. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సమాచార చట్టంపై అవగాహన కార్యక్రమం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 7 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో జరిగిన



"ఆర్.టి.ఐ. (సమాచార హక్కు చట్టం) పై అవగాహన" కార్యక్రమంలో జూమ్ వేదిక ద్వారా ఆన్లైన్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఉన్నత విద్యామండలి ఆర్.టి.ఐ. అవగాహనా వారోత్సవాల సందర్భంగా నిర్వహించింది. చైర్మన్ ఆచార్య బాలకిష్టారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, వివిధ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు, రిజిస్ట్రార్లు, పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు పాల్గొన్నారు. అలాగే, కాకతీయ యూనివర్సిటీకి చెందిన విభాగాధిపతులు, ప్రిన్సిపాళ్లు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు ఇతర అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్కియాలజీ సంచాలకులు ఆచార్య అర్జున్ రావుకు సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 7 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర పురావస్తు సంగ్రహాలయాల (ఆర్కియాలజీ అండ్ మ్యూజియంస్) సంచాలకులుగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆచార్య అర్జున్‌రావు కాకతీయ విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైస్‌చాన్సలర్ ఆచార్య ప్రతాప్‌రెడ్డి, ఆచార్య అర్జున్ రావుని శాలువాతో సన్మానించి, జ్ఞాపిక అందించి అభినందనలు తెలిపారు.






## ముల్కనూర్ పోలీస్ కు పదోన్నతి

*భీమదేవరపల్లి అక్టోబర్ 7 ప్రభాతవార్త:*

ముల్కనూర్ పోలీస్ పదోన్నతి పొందారు. ముల్కనూర్ పోలీస్ స్టేషన్లోవిధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాజిరెడ్డి కి ఏ ఎస్ ఐ గా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన ఏఎస్ఐ రాజిరెడ్డిని ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ స్థానిక ఎస్సై రాజు పోలీస్ సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అయినా హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య మోహన్ బాబు, ఖలీల్, శోభన్ బాబు, శివ కుమార్, రమేష్, పాష,ధీరజ్, తదితరులు పాల్గొన్నారు



## అంతర్జాతీయ సదస్సుకు కేయూ తెలుగుశాఖ అధ్యాపకులు

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 7 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో సహాయచార్యులుగా పనిచేస్తున్న డా. కర్రె సదాశివ్ డా.చిర్ర రాజులకు తమిళనాడు రాష్ట్రంలోని మదురై కామరాజు విశ్వవిద్యాలయం నుండి" విశ్వర్షి వాసిలి వాఙ్మయం దృక్పథాల ఆవిష్కరణ "అనే అంతర్జాతీయం సదస్సులో పత్ర సమర్పణ చేయడానికి ఆహ్వానం అందింది డా. కర్రె సదాశివ్"వాసిలి దృక్పదాలు: ఆదర్శ దాంపత్య రహస్యాలు "అనే అంశం. డా.చిర్ర రాజు అక్షరాన్ని ఆవాహన చేసుకుంటున్న కవి " వాసిలి "అనే అంశంపైపత్ర సమర్పణ చేయనున్నారు. ఈ అంతర్జాతీయ సదస్సు 9,10,11 మూడు రోజుల్లో జరుగుతుంది.





## కేయూవిసి ని కలిసిన విద్యాకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్

*ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 7 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ విద్యాకళాశాల ప్రిన్సిపాల్‌గా, విద్యా విభాగ అధిపతిగా డాక్టర్ నల్లాని శ్రీనివాస్‌ను నియమించినందుకు గాను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి ని, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రంని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కట్ల రాజేందర్, జర్నలిజం విభాగం అధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ డాక్టర్ కోలాశంకర్, డాక్టర్ గజ్జెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సీజేఐ గవాయ్ పై జరిగిన దాడిపట్ల నిరసన

*జనగామ టౌన్, అక్టోబరు 7 (ప్రభాతవార్త :*

భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) బీఆర్ గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జనగామ జిల్లాశాఖ ఆధ్వర్యంలో ప్లకార్డులతో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని భారత రాజ్యాంగ



నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్ నేతృత్వంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్‌కి మద్దతుగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది సాదిక్ అలీ, ప్రముఖ వైద్యులు డాక్టర్ సిహెచ్.రాజమౌళి, డాక్టర్ పి.సుగుణాకర్ రాజు, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వావిలయ్య హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజనసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బందారి నర్సింగరావు, వాంకుడోత్ అనిత, మేకల శంకరయ్య, కన్నారపు పరశురాములు, గద్దల కిశోర్, బొట్ల మహేష్, ఎండబట్ల భాస్కర్, బొట్ల నర్సింగరావు, గంగారపు జితేందర్, జేరిపోతుల కుమార్, యాసారపు కరుణాకర్, మాచర్ల ఆశీశ్, బాషపాక మణికుమార్, గద్దల సాయి, మచ్చకుమార్, తూడి ఆనంద్, జేరిపోతుల ఉపేందర్, ప్యాటరాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

### - డీఎం అండ్ హెచ్ఓ మల్లికార్జున్‌రావు

*రఘునాథపల్లి, అక్టోబరు 7 (ప్రభాతవార్త :*

సీజనల్ వ్యాధులపట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కె.మల్లిఖార్జున్ రావు అన్నారు. రఘునాథపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను మంగళవారం ఆయన సందర్శించి ఆస్పత్రికి సంబంధించిన వివరాలను డాక్టర్లను అడిగి



తెలుసుకున్నారు. అనంతరం పిహెచ్సీలో నిర్వహించిన ఆశా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో గర్భిణీలకు సంబంధించిన సర్వేను నిర్వహించి వారికి మెరుగైన సేవలను అందిస్తూ యోగా సాధన చేసేటట్లు ప్రోత్సహించడానికి కృషిచేసి, సాధారణ ప్రసవాలు జరిగేటట్లు చూడాలని సూచించారు. తల్లులు, శిశువులకు తల్లిపాలు ఇచ్చేటట్లు అవగాహన కల్పించాలని, డెంగ్యూవ్యాప్తిని అరికట్టేందుకు దోమలను నిర్మూలించే చర్యలు చేపట్టాలని, ఆశ కార్యకర్తలు ప్రధాన కార్యాలయానికి హాజరవుతూ క్రమశిక్షణతో సమయపాలన పాటించాలని సూచించారు. స్థానిక సంస్థలఎన్నికల దృష్ట్యా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను తప్పక పాటించాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారి కమలహసన్, పిహెచ్సీ వైద్యాధికారి స్రవంతి, కమ్యూనిటీ హెల్త్ అధికారులు మల్లిఖార్జున్, రాంకిషన్, హెచ్ఈవో ప్రభాకర్, ఆశ కార్యకర్తలు దయామణి, గడేం రజిత. అనిత తదితరులు పాల్గొన్నారు.

## కడియంను విమర్శిస్తే రాజయ్యను ఎర్రగడ్డ ఆస్పత్రికి తరలిస్తాం..

### - కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

*రఘునాథపల్లి, అక్టోబరు 7 (ప్రభాతవార్త :*

అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కడియం శ్రీహరిని విమర్శిస్తే రాజయ్యను ఎర్రగడ్డ ఆస్పత్రికి తరలిస్తామని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీశ్ చందర్‌రెడ్డి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్ అన్నారు. మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని రాంబాబు స్వగృహంలో



విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కడియం శ్రీహరిని నిత్యం విమర్శించడమే లక్ష్యంగా పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యను ఎర్రగడ్డ ఆస్పత్రి తరలించి చికిత్స చేయిస్తామని విమర్శించారు. రాజయ్య గ్రామాల్లో చేపడుతున్న పాదయాత్రలకు ఎక్కడ కూడా స్పందన లేదని, కేవలం రాజకీయ లబ్ధికోసమే పాదయాత్ర చేస్తున్నారని వారు ఆరోపించారు. పదవులకోసం, డబ్బులకోసం పాటుపడే రాజయ్య ఇకనైనా నీబుద్ధి మార్చుకోవాలన్నారు. రెండు సంవత్సరాలలోపే కడియం శ్రీహరి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టి రాష్ట్రంలోని ప్రథమస్థానంలో నిలిపారని వారన్నారు. రాజయ్య విమర్శలు మానుకోకపోతే మిమ్ముల్ని ప్రజలు తరిమికొడతారని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో పోకల శివకుమార్, ఎండీ భాషమియా, గాదె మహేందర్‌రెడ్డి, బంద కుమార్, పెర్నీ రవి, లోనే శ్రవణ్‌కుమార్, తాటికొండ వెంకటేష్ యాదవ్, కొలిపాక మల్లేష్, వడ్డకొండ శివప్రసాద్, వివిధ గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మల్లంపల్లి శివాజీ నగర్ నుండి 30మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా వీరంతా మల్లంపల్లి ఉపసర్పంచ్ తాళ్లపెల్లి కృష్ణ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఈ సందర్భంగా వారిని పార్టీలోకి ఆహ్వానించి స్వాగతంపలికారు.

## కండీషన్ వాహనాలనే వినియోగించాలి

### - పారిశుద్ధ్య వాహనాలు పరిశీలించిన అదనపు కలెక్టర్

*జనగామ టౌన్, అక్టోబరు 7 (ప్రభాతవార్త :*

పారిశుధ్యానికి ఉపయోగించే సందర్భంగా కండిషన్‌లో ఉన్న వాహనాలనే వినియోగించాలని జనగామ మున్సిపల్ అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం జనగామ మున్సిపాలిటీ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి పారిశుద్ధ్య వాహనాల పనితీరును పరిశీలించారు.వాహనాలను వాటి వినియోగాన్ని సెక్షన్ల వారీగా నిర్వహణ పనులను పరిశీలించారు.ప్రస్తుత వాహనాల కండిషన్ ఎలావుందీ, వాటి నిర్వహణకు చేస్తున్న ఖర్చును అడిగితెలుసుకున్నారు.మున్సిపాలిటీలో ప్రస్తుతం 22వాహనాలతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, 3 ట్రాక్టర్లు, 5ఆటో ట్రాలీలు ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతామని, మున్సిపల్ కమిషనర్ అదనపు కలెక్టర్ దృష్టికి తేగా ప్రస్తుతం పనిచేస్తున్న వాహనాల కండిషన్‌పై ముందుగా నివేదిక ఇవ్వాలని అదనపు కలెక్టర్ రవాణా శాఖ అధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఆర్‌టీఓ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## నిధులు విడుదల చేసి ఎస్సీ,ఎస్టీ విద్యార్థులను ఆదుకోవాలి



*నర్సంపేట, అక్టోబర్ 7, (ప్రభాతవార్త*

బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు నిధులకు విడుదల చేసి ఆదుకోవాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. బుధవారం గత నాలుగు సంవత్సరాల నుండి నిధులు రాలేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు స్క్రీన్ ద్వారా చదువుతున్న విద్యార్థులకు పాఠశాలకు అనుమతింపమని నోటీసులు జారీ చేయడంతో విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల ఆవరణంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ ఎస్టీ పేద విద్యార్థులకు నిధులు కేటాయించకపోవడంతో వారి విద్యను మధ్యలో ఆపివేసే పరిస్థితి నెలకొందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్క ఎస్సీ ఎస్టీ విద్యార్థికి ఫీజులు ప్రభుత్వం చెల్లించి వారి విద్య అభివృద్ధికి కృషి చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు ఏబిఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కంఠమహేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



*నర్సంపేట, అక్టోబర్ 7, (ప్రభాతవార్త*

పట్టణంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో గౌడ కులస్తులు పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. గోపా వరంగల్ జిల్లా శాఖ నాలుగు రోజులపాటు కొనసాగుతున్న పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వరంగల్ జిల్లా గోపా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొమ్మెర కుమారస్వామి గౌడ్, ప్రచార కార్యదర్శి మండ శ్యామ్ గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొమ్మెర కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ శ్రీ కంఠమహేశ్వర స్వామి గౌడులకు ముఖ్యమైన దైవమని గౌడ్లు అభివృద్ధి చెందాలని, ప్రకృతి ప్రేమికులుగా, సహజ వాతావరణాన్ని అభివృద్ధి చేయాలని గౌడులు అన్ని రంగాలలో ఎదగాలని కోరారు. సమాజ అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరూ విద్య, సాంఘిక, సామాజిక రాజకీయ అభివృద్ధి కొనసాగాలని నర్సంపేటలోని ప్రతి ఒక్కరికి మంచి జరగాలని భగవంతుని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ బాధ్యులు నాగపురి కాంతి కిరణ్ గౌడ్, గోపా అసోసియేట్ ప్రెసిడెంట్, రామగోని సుధాకర్ గౌడ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపా నాయకులు డా.పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పంటసాగు వివరాలు ఆన్‌లైన్‌లై నమోదుచేసుకోవాలి

*బచ్చన్నపేట, అక్టోబరు 7 (ప్రభాతవార్త :*

పంటసాగు వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకువాలని బచ్చన్నపేట మండల వ్యవసాయశాఖ అధికారి విద్యాకర్ రెడ్డి తెలిపారు. బచ్చన్నపేట మండలంలోని వివిధ గ్రామాల రైతులందరికీ విజ్ఞప్తి గ్రామ, క్లస్టర్ పరిధిలోని రైతువేదికలలో వ్యవసాయ విస్తరణ అధికారులు పంట వివరాలు నమోదు చేస్తున్నారు. రైతులు వారు సాగుచేస్తున్న పంటల వివరాలను సర్వేనంబర్ల వారీగా ఏఈఓలకి సమర్పించాలని తెలిపారు. ముఖ్యంగా వరితోపాటు పత్తి వివరాలు తప్పకుండా ఆన్లైన్లో చేయించాలని, ప్రతి పంటకు సంబంధించి పంటలసాగు వివరాలు ఆన్లైన్లో నమోదు చేసుకోవడంతోపాటు కపాస్ కిసాన్



యాప్‌లో రిజిస్ట్రేషన్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకున్న రైతులు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే అవకాశం ఉంటుందన్నారు. ఖచ్చితంగా రైతులందరూ వారు సాగుచేస్తున్న పంటల వివరాలను తప్పకుండా ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి తెలిపారు.

# ఉద్దేశపూర్వకంగానే న్యాయమూర్తి పై ఆర్ఎస్ఎస్ దాడి

<u>*నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త*</u>

భారత అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) న్యాయమూర్తి బిఆర్ గబాయ్ పై దాడి చేయడం ఆర్ఎస్ఎస్ ఉద్దేశాపూర్వక దాడే అని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింద కుమారస్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సిపిఐ, సిపిఎం,మండల కార్యదర్శిలు కడియాల క్రాంతి కుమార్ కడియాల మనోహర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కుమారస్వామి మాట్లాడుతూ. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తో పాటు ఆర్ఎస్ఎస్ మతవిద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రయత్నం చేస్తూ భారత అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై బూట్లు విసిరి దాడి చేయడం హేమమైన చర్యని ఆయన దుయ్యబట్టారు. కేసు విచారణ చేస్తున్న సమయంలో న్యాయమూర్తి పై



ఉద్దేశపూర్వకంగానే దాడి చేయడం పట్ల దేశంలోని అన్ని వర్గాల ప్రజలు సమాజం తీవ్రంగా ఖండించిందని ఆయన పేర్కొన్నారు. ఖజరహో లోని ఏడు అడుగుల విష్ణుమూర్తి విగ్రహాన్ని పున ప్రతిష్టించాలని దాఖలా చేసిన కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయి ఈ కేసును కొట్టివేయడంతో పాటు సంబంధిత ఏఎస్ఐ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డిపార్ట్మెంట్కు సంబంధించిన విషయమని ఈ సమస్యను సున్నితంగా పరిశీలించే దశగా వెళ్లాలి తప్ప కోర్టును ఆశ్రయించే అవసరం లేదని హితవు పలకడంతో ఓర్వలేని ఆర్ఎస్ఎస్ నాయకులు న్యాయమూర్తి పై బూటు కాలుతో దాడి చేయడం సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో సనాతన ధర్మం పేరుతో ఇలాంటి దాడులు మరెన్నో జరుగుతాయని దేశంలో విద్వేషాలు రెచ్చగొట్టబడతాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీరి కుట్రలను మతోన్మాద చర్యలను ఎప్పటికప్పుడు బహుజనులు అన్ని వర్గాల ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలా దాడికి పాల్పడిన వ్యక్తులను మరో మారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు కోల లింగయ్య తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు గంగారపు లింగయ్య, ఇస్లావత్ నెహ్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు ముమ్మరం

<u>*చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*</u>

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రక్రియ మండలంలో వేగవంతంగా సాగుతోంది. రాష్ట్ర ఎన్నికల సమీషన్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో సంబంధిత అధికారులు, యంత్రాంగం అప్రమత్తమయ్యారు. ఇటీవలే ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ తేదిలను ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా దీనిపై ఇంకా సందిగ్ధత నెలకొన్నప్పటికి అందుకు సంబంధించిన కార్యకలాపాలు మాత్రం యదావిధిగా సాగుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియపై నేడు హైకోర్టులో తీర్పుపై ఉత్కంఠ ఉన్నప్పటికి యంత్రాంగం పనుల్లో నిమగ్నమయ్యారు.

***-13 నుండి నామినేషన్ల ప్రక్రియ షురూ...***

కాగా మండలంలో ఒక జడ్పిటిసి, 11 ఎంపిటిసి స్థానాలకు రెండో విడుతలో ఎన్నికలు జరుగనున్నాయి. మొత్తం 56 బూత్‌లు, ఒక స్పెషల్ ఆఫీసర్ నాలుగు క్లస్టర్‌లకు నలుగురు



రిటర్నింగ్ అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో నామినేషన్‌లకు అందుబాటులో ఉండనున్నారు. కాగా ఈ నెల 13 నుండి 15 వరకు నామి నేషన్‌ల ప్రక్రియ 16న దరఖాస్తుల స్క్రూటిని, 17న వీటిపై అభ్యంతరాలు, 18న అప్పీలు ముగిసి జాబితా సిద్ధం చేయడం అలాగే 19న సాయంత్రం 3గంటల వరకు నామినేషన్‌ల ఉప సంహరణ, అనంతరం అభ్యర్థుల తుది జాబిత ప్రకటించనున్నారు. అలాగే 27న ఎన్నికలు నవంబర్ 11న ఓట్ల లెక్కింపు ఉండనుంది.

***-ఎన్నికలకు యంత్రాంగం సిద్ధం...***
***-ఎంపిడివో శ్రీవాణి***

కాగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తాము సిద్ధంగా ఉన్నట్లు ఎంపిడివో శ్రీవాణి ప్రభాతవార్తతో తెలిపారు. ఇప్పటికే బూత్‌ల వారిగా ఎన్నికలకు సంబంధించిన మెటీరియల్‌ను సిద్ధం చేయడం జరిగిందన్నారు. బూత్‌ల వారిగా సంబంధిత యాంత్రంగానికి అందివ్వడం జరుగుతుందన్నారు. ఎన్నికల కమీషన్ ప్రభుత్వ ఆదేశాలతో ఈ ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు లేకుండా చేపడుతున్నామన్నారు. ఎన్నికల నియమావళికి అనుగుణంగానే వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణపై సిబ్బందికి అవగాహన సమావేశాలు నిర్వహించడం జరిగిందన్నారు.



# పంట నష్టపరిహారం వెంటనే అందించాలి

<u>*నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*</u>

పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25వేల చొప్పున నష్టపరిహారాన్ని వెంటనే అందించాలని మండల ఎన్నికల పరిశీలకులు నామాల సత్యనారాయణ, మండల ఎన్నికల కమిటీ కన్వీనర్ కొమల్ల గోపాల్ రెడ్డిలు అన్నారు. మంగళవారం నర్సంపేట రూరల్ మండల పార్టీ ఆధ్వర్యంలో చిన్న గురిజాల గ్రామంలో అతి వర్షాలు అదేవిధముగా యూరియా అందని కారణంగా నష్ట పోయిన పత్తి పంటను పరిశీలించారు .ఈ కార్యక్రమంలో వారు భారీ వర్షాలు అదేవిధముగా యూరియా అందని కారణంగా అన్నీ పంటలు విపరీతంగా నష్టపోయాయని నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు ప్రభుత్వం రూ 25 వెలు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ తోలి సీఎం కేసిఆర్ అధికారం లో ఉన్నపుడు రైతులకు విపత్కర పరిస్థితుల్లో అన్ని పంటలకు నష్ట పరిహారం అందించి ఆదుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కమిటీ సభ్యులు కోడారీ రవి,మోటురీ రవి,బండారి రమేష్,భూక్యా



వీరన్న,గురిజాల గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న పెల్లి నర్సింగం,మాజీ ఎంపీటీసీ గడ్డం కొమురయ్య,మాజీ సర్పంచ్ గడ్డం రాజు,మండల పార్టీ ఉప అధ్యక్షుడు అల్లి రవి,పుప్పాల బిమయ్య,మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచిక హరీష్,పోతు శంకర్,మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్,తదితులున్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ శ్రేణులు

<u>*నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త*</u>

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసం సోమశేఖర్ రెడ్డి, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు కాసం మదన్ మోహన్ రెడ్డి తండ్రి జనార్దన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగళవారం పరామర్శించారు ముందుగా జనార్దన్ రెడ్డి మృతదేహం పై పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు అనంతరం ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్,మాజీ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జెట్టి రామ్మూర్తి ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాబు సింగ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చరణ్ సింగ్ మాజీ కార్యదర్శి ఇంద్రారెడ్డి రేలకుంట గ్రామ అధ్యక్షుడు రమేష్ బుచ్చిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు బాలాజీ, పిఎసిఎస్ మాజీడైరెక్టర్ ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎరుకల. రవీందర్,శంకరయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ఉప్పరపల్లి హైస్కూల్‌లో ఖోఖో శిబిరం ప్రారంభం



<u>*చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*</u>

మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం



ఖోఖో శిబిరం ప్రారంభమైంది. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా జిల్లా సంక్షేమ అధికారిని విద్య, యువజన క్రీడా విభాగాల ఆధ్వర్యంలో బాలికలకు మూడు నెలల పాటు ఖోఖోలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు శిబిరాన్ని జిల్లా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్టు హర్షిత, పాఠశాల హెచ్ఎం తేజావత్‌జయ, క్రీడల ఇంచార్జి వీరగోని స్వప్నలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 20 పాఠశాలల్లో ఈ శిబిరాలు కొనసాగుతాయన్నారు. ముఖ్యంగా బాలికలు, క్రీడా రంగాల్లో ఆసక్తిని పెంచుకొని లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ఈ పాఠశాల చదువులతో పాటు క్రీడల్లో సైతం ఎంతో పేరు ఉందన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ శిబిరాలను బాలికలు వినియోగించుకొని సత్తాచాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునిత, శశిధర్, సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, ఉదయ్‌కుమార్, సిహెచ్ మాధవి, ఎల్.మొగిళి, జీ.సుందర్, కే.మాధవి, సతీష్‌కుమార్, రమాదేవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



<u>*చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*</u>

మండలంలోని జీడిగడ్డతండా గ్రామంలో మృతుని కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన భూక్య వస్త్రాం అనే వృద్ధుడు అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, ఎన్నికల కన్వీనర్, మాజీ ఎంపిపి జక్క అశోక్, అమీనాబాద్ సొసైటి చైర్మన్ మురహరి రవి, మాజీ ఎంపిటిసి చెరుకుపల్లి విజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లాల్‌సింగ్, గుగులోతు మోహన్, పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డి, అందె వెంకటరాములు, అన్వేష్, బందెల్లి, బాబు, యాకయ్య పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

<u>*చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త*</u>

మండలంలోని అక్కల్‌చెడ గ్రామశివారు హర్యానాయక్‌తండాలోని గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి తెలిపారు. తండాలో అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్నారనే సమాచారంతో తనిఖీలు చేపట్టామన్నారు. కాగా తేజావత్ నర్సింహా అనే వ్యక్తి ఇంట్లో పదిలీటర్ల గుడుంబా, 150లీటర్ల పానకంను గుర్తించి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. ఇందుకు బాధ్యుడైన సదరు వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో కొమురం భీం 85వ వర్ధంతి

**భూపాలపల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త**



భూపాలపల్లిలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆఫీసులో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో కొమురం భీం 85వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ ఆదివాసీల ఆత్మ గౌరవానికి నిలవెత్తు రూపం, గిరిజనుల ఆరాధ్య దైవం, అడవి బిడ్డల హక్కుల కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించిన పోరు కెరటం "జల్.జంగల్.జమీన్" నినాదం ఆదివాసీల ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం నిజాం పాలకులకు సింహస్వప్నం కొమరం భీం అని అన్నారు. తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర గట్టయ్య మాట్లాడుతూ నిన్నటి రోజున సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై న్యాయవాది ముసుగు వేసుకున్న ఒక సనాతనవాది కోర్టు హాలులో న్యాయవాదులందరూ చూస్తుండగా దాడికి ప్రయత్నించడం అత్యంత హేయమైన, దుర్మార్గమైన చర్య స్వతంత్ర న్యాయ వ్యవస్థ మీద దాడి మాత్రమే కాదు, మన భారత రాజ్యాంగంపై దాడి కూడా మనుస్మృతిని తమ రాజ్యాంగంగా కొనసాగిస్తున్న బిజెపి, ఆర్ఎస్ఎస్, వాటి అనుబంధ సంస్థలకు భారత రాజ్యాంగమును గౌరవించడం, అమలు చేయడం సుతారము ఇష్టం లేదనే విషయం ఈ చర్యతో మరొక్కసారి రుజువు అయింది. గతంలో నూతన పార్లమెంటు భవనం ప్రారంభ ఉత్సవంలో భారత ప్రథమ పౌరురాలు గౌరవనీయులు శ్రీమతి ద్రౌపతి ముర్ము గారిని పక్కకు పెట్టడానికి ఆమె ఒక భర్త లేని స్త్రీ అని, ఆదివాసి మహిళ అని, సనాతన మనుధర్మం ప్రకారం ఆ శుభకార్యానికి ఆమెకు అనుమతి లేదని భారతదేశానికే కాదు, ప్రపంచానికి చాటి చెప్పిన విషయం మనందరికీ తెలుసు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షురాలు కుడుమేత సరస్వతి, ప్రధాన కార్యదర్శి దుబాసి పార్వతి, యువైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు పాల్గొన్నారు

జయశంకర్ వార్త

## స్థానిక సంస్థల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీ

**భూపాలపల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. భూపాలపల్లి జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడం కోసం అభ్యర్థులను ఖరారు చేయడం జరుగుతుంది. కావున తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో ఉన్నటువంటి నాయకులు మరియు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ప్రజలు మన పార్టీ నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని రవి పటేల్ అన్నారు. ఈ మధ్యకాలంలో కాంగ్రెస్ టీఆర్ఎస్ బిజెపి పార్టీలో జిల్లా వ్యాప్తంగా గ్రామ లలో తిరుగుతూ ప్రజలను మళ్లీ మోసం చేయడానికి సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చకుండా మళ్లీ ప్రజల్ని మభ్యపెట్టడానికి వస్తున్నారు. అలాగే టిఆర్ఎస్ గ్యారంటీ కార్డుల పేరుతో ప్రజలలో కన్ఫ్యూషన్ క్రియేట్ చేస్తున్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ చేసినటువంటి అప్పులు ఇప్పుడు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అప్పులు రాష్ట్రాన్ని దివాలా తీసే పరిస్థితులు ఏర్పడు తున్నాయి. కనుక కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలను గ్రామాల నుండి తరిమికొట్టాలి. బీసీ రిజర్వేషన్ల విషయంలో ద్వంద్ వైఖరులు ఆనందిస్తున్న పార్టీలను వీడి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరి రాజ్యాధికార దిశగా వెళ్లాలి. ఈ ప్రభుత్వాలు మనకు న్యాయం చేయవు కనుక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బహుజనలంతా సిద్ధంగా ఉంది అగ్రకుల పార్టీలను ఓడించి తెలంగాణ రాజ్యాధికార పార్టీని గెలిపించాలని రవి పటేల్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రణయ్ రాజ్, సమ్మయ్య, సంతోష్, శ్రీకాంత్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను పరామర్శించిన కీర్తి రెడ్డి.

**చిట్యాల అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను బిజెపి అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చందుపట్ల కీర్తి రెడ్డి మంగళవారం పరామర్శించారు. గోపాలపురం గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు ఎర్రబోయిన సదయ్య కుమార్తె ఇటీవల అనారోగ్యంతోమరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఇదే గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త రామోజు శ్రీకాంత్ బంధువు మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే తిరుమలాపురం గ్రామానికి చెందిన కందుల ప్రమీల వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందా రు, ఇదే గ్రామానికి చెందిన గోపగాని లక్ష్మయ్య మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి , ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు . మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆమె వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు ఏడు నూతల నిశిదర్ రెడ్డి,మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రె శశి కుమార్, జిల్లా కార్యదర్శి సుదగాని శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు శ్రీ పెల్లి అనిల్, రాజేష్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మై దమ్ శ్రీకాంత్, నాయకులు మందకృష్ణ, గోపగాని స్వామి, సారంగం, తదితరులు ఉన్నారు.

## కొమరం భీం పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

**భూపాలపల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త**



కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా పోలం రాజేందర్ జిల్లా ఆదివాసీలకు పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలం రాజేందర్ మాట్లాడుతూ కొమరం భీమ్ పోరాటం చేసి అసువులు బాసి ఈరోజుకి 85 సంవత్సరాలు గడిచిందని గుర్తు చేశారు. కొమరం భీమ్ నిజాం సర్కార్ ఎంత నియంతృత్వంగా వ్యవహరించిన జల్ జంగిల్ జమీన్ కోసం పోరాటం చేసిన ధీరుడు అని కొనియాడారు. ఆయన పోరాట ఫలితంగానే 1,60,000 ఎకరాలని ఆదివాసులకు పంపిణీ చేయడం జరిగిందని, అదేవిధంగా భారత రాజ్యాంగంలో ఆదివాసులకు అనేక హక్కులు కల్పించబడ్డాయని అన్నారు. అలా అనేక మంది ఆదివాసి పోరాట యోధులు సాధించినటువంటి హక్కులను ఈరోజు ఆదివాసి ప్రాంతాలలో అమలు జరగక పోవడం ఇది ఏమి ప్రజాస్వామ్యని ప్రభుత్వాలను వారు విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వాలను మెడలు వంచాలంటే ఆదివాసి అమరవీరుల అమరత్వాన్ని స్వీకరించి ఆదివాసి వ్యతిరేక విధానాలను అనుసరించే పాలక ప్రభుత్వాలను మెడలు వంచాలన్నారు. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డిటిడిఓ ఆఫీసు ఇప్పటికి లేకపోవడం ఆదివాసుల పట్ల ఈ ప్రభుత్వాలు ఎలాంటి వైకరు కలిగి ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు, ఇప్పటికైనా వెంటనే డిటిడిఓ ఆఫీసును ఏర్పాటు చేసి అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అటవీ పట్టాలు పొందినటువంటి వారికి వెంటనే పంట రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఆత్కూరి శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డుస్మారాన్, రైతు సంఘం నాయకులు గుమ్మడి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**భూపాలపల్లి జిల్లా , సెషన్స్ జడ్జి రమేష్ బాబు .**

**చిట్యాల అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

చిట్యాల ( మొగుళ్ళపల్లి) మొగుళ్లపల్లి మండలం కోర్కి శాల గ్రామానికి చెందిన అప్పం రాజకుమార్ అనే నిందితుడికి తల్లిని చంపిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు తో పాటు రూ 100 జరిమానా విధిస్తూ భూపాలపల్లి జిల్లా సెషన్స్ జడ్జి సిహెచ్ రమేష్ బాబు మంగళవారం తీర్పు వెల్లడించారు. తన తల్లి అయిన అప్పం సమ్మక్కను తన సోదరులను చక్కగా చూసుకున్నట్లు తెలిపారు. తల్లిని చంపితే ఆస్తి మొత్తం తనకే వస్తుందనే నెపంతో పలుమార్లు కొట్టినట్లు తెలిపారు. ఆస్తి విషయం మనసులో పెట్టుకొని తల్లిని చంపాలని దురుద్దేశంతో జూలై 26 2024 న రోకలి బండతో కొట్టి చంపే యజ్ఞం చేయడం జరిగిందని నిందితుడి తమ్ముడు అప్పం అశోక్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. సీఐ మల్లేష్, ఎస్సై అశోక్, దర్యాప్తు చేసి పూర్తి ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేశారు. న్యాయస్థానంలో సాక్షాదారాలు పరిశీలించి, నిందితుడికి శిక్షను ఖరారు చేశారు. పి పి శ్రీనివాస్, ఏఎస్ఐ వెంకన్న, నాయిజం అధికారి సిహెచ్ జ్యోతి, పిఎస్ డబ్ల్యూపిసి 81 రేగొండ స్టేషన్ కోర్టు సిడిఓ సాక్షులను ప్రవేశపెట్టడంతో నేరం రుజువైంది. దీంతో మెజిస్ట్రేట్ అప్పం రాజ్ కుమార్ కు జీవిత ఖైదు తో పాటు రూ 100 జరిమానా శిక్ష ఖరారు చేశారు. నిందితుడికి శిక్ష పడడానికి కృషిచేసిన ఎస్పీ కిరణ్ ఖరే , డి.ఎస్.పి సంపత్ రావులను అభినందించారు.

## అధైర్య పడొద్దు.. సంఘమిత్ర ట్రస్ట్ అండగా ఉంటుంది.

..సంఘమిత్ర ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్.



**చిట్యాల, అక్టోబర్ 7 ప్రభాతవార్త :** సంఘమిత్ర కళాశాల లెక్చరర్స్, విద్యార్థులకు సంఘమిత్ర ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయం అందిస్తూ అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ గుర్రపు రవీందర్ అన్నారు. మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన నీలం శంకర్ భూపాలపల్లి లోని సంఘ మిత్ర డిగ్రీ , పీజీ కళాశాలలో ఇంగ్లీష్ లెక్చరర్ గా 20212022 అకాడమిక్ ఇయర్ లో పనిచేశారు. గత కొన్ని రోజుల క్రితం పెరాలసిస్ వచ్చి అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ మంగళవారం గోపాలపూర్ గ్రామానికి వెళ్లి నీలం శంకర్ ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సంఘమిత్ర ట్రస్ట్ తరఫున రూ. 5000 ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ రవీందర్ మాట్లాడుతూ సంఘమిత్ర ట్రస్ట్ తరఫున ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు, లెక్చరర్స్ కు అత్యవసర సమయాలలో ఆర్థిక సహాయం అందించడానికి సంఘమిత్ర ట్రస్ట్ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ నరేందర్, రాజు, ఆనంద్, పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్.



**చిట్యాల, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** మండలంలోని చల్లగరిగా గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు మంగళవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన జాలిగపు మల్లయ్య, పోచమ్మ లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు , వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట ముచ్చినిపర్తి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ నాయకులు ఉన్నారు.

## పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్


మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త): జిల్లా కలెక్టరేట్‌లో ఏటీసీలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏటీసీలో అమలవుతున్న వివిధ కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీలో ఉన్న అధునాతన మిషనరీ గురించి వివరాలను సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట తహశీల్దారు రాజేశ్వర్, ఏటీసీ ప్రిన్సిపల్ బాబు, ఏటీసీ ఇంచార్జ్ ఉప్పలయ్య, రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త): వాల్మీకి జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా సమీకృత



కలెక్టరేట్ భవనంలో జిల్లా వెనుకబిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పో, అనిల్‌కుమార్, బిసి వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ మేనేజర్‌ను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

### -టౌన్ సీఐ గట్ల మహేందర్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్10,(ప్రభాతవార్త): పట్టణంలోని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ మేనేజర్‌ను మోసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వారు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని మణప్పురం ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ వద్దకు నిందితుడైన బానోత్ కళ్యాణ్ వెళ్లి తన బంగారం వేరే బ్యాంకులో ఉందని అక్కడ అధిక వడ్డీ కడుతున్నానని ఆ బంగారాన్ని విడిపించి మీ బ్యాంకులో మార్టిగేజ్ చేసుకోవాలని అడిగాడు. నిందితుని మాటలు నమ్మిన బ్రాంచ్ మేనేజర్ అతని అకౌంట్‌కు రూ.6.22లక్షలు ట్రాన్స్‌ఫార్ చేశారు. అట్టి డబ్బుతో నిందితుడు బంగారం విడిపించకుండా తన స్వంత అవసరాలకు వాడుకొని మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్‌ను మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న కళ్యాణ్ ను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మహేందర్ రెడ్డి తెలిపారు.



## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడి అమానుషం

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్7,(ప్రభాతవార్త): భారతదేశ అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌పై సుప్రీంకోర్టు ఆవరణలో బూటుతో దాడికి



పాల్పడడం అమానుషం అని గిరిజన సామాజిక చైతన్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ ఘటన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడి కాదని, రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. భారతదేశ చీఫ్ జస్టిస్ మీద నే దాడి జరిగిందని ఇక సామాన్య మధ్య తరగతి వర్గాల పీడిత శ్రామిక వర్గాలకు న్యాయం ఎక్కడ జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి కారకుడైన వ్యక్తిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి కోర్టు నుండి బహిష్కరించాలన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యంగంలోని హక్కులను కాలరాస్తుందని దుయ్యబట్టారు. రాజ్యాంగంలోని హక్కులు, చట్టాల అమలుకు పోరాటాలు చేయాలని కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు.

## కీటకజనిత వ్యాధి నియంత్రణపై అవగాహన కల్పించాలి

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్7,(ప్రభాతవార్త): కీటకజనిత వ్యాధి నియంత్రణపై ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడేపై ప్రజలకు అవగాహన కల్పించాలని పట్టణ ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మౌనిక అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన ఆశాడే కార్యక్రమంలో ఆమె పాల్గొని



మాట్లాడుతూ పట్టణంలో నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి వాటిని పూడ్చివేయించాలని అన్నారు. జిల్లా డిప్యూటీ మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో రోజురోజుకు ఆడపిల్లల నిష్పత్తి తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో స్త్రీ, పురుషులు ఇద్దరు సమానమేనని వీరిరువురి మధ్య ఎలాంటి వివక్ష ఉండకూడదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్య సిబ్బంది ఇంతకు ముందే ఆడ పిల్ల నుండి మరల గర్భం దాల్చిన వారిపై నిఘా ఉంచాలన్నారు. ఎవరైనా గర్భ విచ్ఛిత్తికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సక్కుబాయి, కె.వి రాజు, తోట శ్రీనివాస్, పుష్పలీల, పిడిఎంఓలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపిటిసి రిజర్వేషన్‌లో ఎస్సీ, బిసీలకు అన్యాయం

మహబూబాబాద్ టౌన్,అక్టోబర్7,(ప్రభాతవార్త): త్వరలో జరుగబోయే ఎంపిటిసి ఎన్నికల రిజర్వేషన్ కేటాయింపుల్లో మహబూబాబాద్ జిల్లాలో ఎస్సీ, బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందని దానికి కారకులైన ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎంపిటిసి రిజర్వేషన్లలో జరిగిన తప్పులను సరిచేసి దళిత, బీసీలకు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆదేవిధంగా ఏజెన్సీ మండలాల్లో 50శాతం స్థానాలను గిరిజనులకు కేటాయించి మిగిలిన జనాభా ప్రకారం దళితులకు, బిసిలకు కేటాయించాల్సింది పోయి మిగిలిన 50శాతాన్ని అన్ రిజర్వ్‌డ్‌గా ప్రకటించి ఎస్సీ, బీసీలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. దీనికి బాధ్యులైన ఎన్నికల నిర్వహణ అధికారుల నిర్లక్ష్య వైఖరి, అవగాహన రాయిత్యం వల్ల దళితులకు, బిసిలకు రావాల్సిన రిజర్వేషన్ రాకపోవడం విచారకరం అన్నారు. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గునిగంటి రాజన్న, ఆకుల రాజు, అలువాల వీరయ్య, కుంట ఉపేందర్, సమ్మెట రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.




# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## చట్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శాలిని

మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):



చట్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవరుచాలని మహబూబాబాద్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శాలిని అన్నారు. తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు పారా లీగల్ వాలంటీర్లకు ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా జడ్జి శాలిని మాట్లాడుతూ చట్టాలపై అవగాహన లేని ప్రతి వ్యక్తి కూడా న్యాయసేవాధికార సంస్థను ఆశ్రయించే విధంగా ప్రోత్సహించాలని తద్వారా వారిలో న్యాయ చైతన్యం పెరుగుతుందన్నారు. శిక్షణా తరగతుల్లో సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి, ప్రభుత్వ న్యాయవాది తోర్నాల నగేష్‌కుమార్, డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరరావు, న్యాయవాదులు కమలకుమార్, విశ్వ తదితరులు వాలంటీర్లకు చట్టాలపై అవగాహన కల్పించారు.

## కొమురంభీం ఆశయాలను సాదిస్తాం

బయ్యారం,అక్టోబర్7,(ప్రభాతవార్త): ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురంభీం ఆశయాలను సాధిస్తామని రాష్ట్ర జేఏసి అధ్యక్షులు పూనెం శ్రీనివాసరావు అన్నారు. కొమురంభీం వర్ధంతిని పురస్కరించుకొని మండలకేంద్రంలోని రామాలయం సెంటర్‌లో,



కొత్తపేటలోని కొమురంభీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసి హక్కుల కోసం నైజాం సర్కార్‌తో విరోచితంగా పోరాడి అమరుడైన కొమురంభీం పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని రానున్న రోజుల్లో నేటి యువత హక్కుల సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, కృష్ణ, రాజశేఖర్, పుల్లయ్య, శ్రీను, మల్సూర్, లక్ష్మయ్య, రామ్మూర్తి, హరీష్, రామకృష్ణ, రామారావు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం, అప్పె ఆటో ఢీ

### -మహిళ మృతి, డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

బయ్యారం,అక్టోబర్7,(ప్రభాతవార్త): మండలంలోని జగ్గ్రతావుపేట నుండి బయ్యారం మండలకేంద్రానికి ఆటో వెళ్తున్న క్రమంలో గట్టు ముసలమ్మ దేవాలయం సమీపంలో ప్రధాన రహదారిపై ఎదురుగా వస్తున్న బొలెరో ట్రాలీ, ఆటో ను ఢీ కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న తాటి పాముల శ్రీమంతమ్మ, డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో 108అంబులెన్స్ వాహనంలో వారిని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స సమయంలో శ్రీమంతమ్మ(58)మృతిచెందింది. కాగా డ్రైవర్ చికిత్స పొందుతున్నాడు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నట్లు సమాచారం. రోడ్డు ప్రమాదంలో మహిళ మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. బాధితుల పిర్యాదు మేరకు ఎస్సై తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి.....

## ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి....

తొర్రూరు అక్టోబర్ 07 ప్రభాతవా

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మండల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకమైందన్నారు. తొర్రూరు మండల ఎంపీపీ జెడ్పిటిసి తోపాటు గ్రామాలలో ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి నాయకుడు బాధ్యతగా పనిచేయాలన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లు చేయలేని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రెండేళ్లలో చేసిందన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ దయమని, గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారత, పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా వివరించాలన్నారు. పార్టీ కోసం కష్టపడే నాయకులను పార్టీ గుర్తిస్తుందన్నారు.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు,కార్యకర్తలు బూత్ స్థాయి,గ్రామాలలో సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో టీపీసీసీ మాజీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు,సీనియర్ నాయకులు జాటోత్ నెహ్రూ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మహిళ బ్లాక్ అధ్యక్షురాలు పింగిలి ఉష,కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి,డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు,మొగుళ్ళ అశోక్ గౌడ్,చిత్తలూరి శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, చెవిటి సధాకర్, శ్రీనివాస్ రెడ్డి,అచ్చిరెడ్డి, దేవేందర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, నల్లమాస సమ్మయ్య,జలగం శ్రీనివాస్, ధరావత్ సోమన్న, రవీంద్ర చారి, రామ్ రెడ్డి,విక్రమ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, లక్ష్మణ్, వల్లపు మల్లయ్య,సురేందర్ రాజు,కోట సుదర్శన్, మహబూబ్ రెడ్డి, హరీష్, బిజ్జాల అనిల్, రమేష్ గౌడ్, నరేష్ రెడ్డి, దీకొండ మధు,అరవింద్, ఎనగందుల శ్రీను, యూత్ నాయకులు పయ్యావుల ప్రవీణ్ యాదవ్,బానోతు అభిరాం నాయక్, బి.మహేష్ యాదవ్, గిరిధర్, సంతోష్ నాయక్, సతీష్, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీ ప్రతినిధులతో రిటర్నింగ్ అధికారి సమావేశం

ఇనుగుర్తి అక్టోబర్ 7 ప్రభాతవార్త

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మండల ఎంపీడీవో కార్యాలయంలో మండల రిటర్నరింగ్ అధికారి మురళి మంగళవారం సమావేశమయ్యారు ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 1 జడ్పిటిసి 6 ఎంపిటిసి స్థానాలకు 33 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని మండలంలోని మొత్తం ఓట్లు 18135 కాగా అందులో పురుషులు 8967, మహిళలు 9167, ఇతరులు 1 రు ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అన్ని పార్టీల నాయకులు సామరస్యంగా ఎన్నికలు నిర్వహించడానికి సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో పార్థసారథి,మండల తాసిల్దార్ తరంగిణి, ఏవో భూక్యా మహేందర్,ఆర్ఐ బషీర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,బైరు అశోక్ గౌడ్,భిఆర్ఎస్ మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,పింగిలి శ్రీనివాస్,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము, చిన్నాల కట్టయ్య,పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, వివిధ పార్టీల నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## సబ్సిడీపై వేరుశనగ

### ఏవో వినయ్ కుమార్

నరసింహుల పేట అక్టోబర్7 ప్రభాత వార్త

సబ్సిడీపై మండలంలోని రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశమైన మాట్లాడుతూ యాసంగి పంటలో రైతులు సాగు చేసుకునే వేరుశనగ విత్తనాలను సబ్సిడీపై జి జే జి32 సంబంధించిన 20 కేజీల ప్యాకింగ్ విత్తనాల అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డుతో సంబంధిత వ్యవసాయ విస్తానా అధికారి కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు మోనిక కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

నరసింహుల పేట అక్టోబర్7 ప్రభాతవార్త

చీఫ్ జస్టిస్ గవాయ పై దాడి చేసిన మత ఉన్మాదులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ సిఐటియు ఎంఆర్పిఎస్ ప్రజాసంఘాల



ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు మంగళవారం నిరసన చేశారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు గునిగంటి మోహన్ కెవిపిఎస్ జిల్లా నాయకులు మందుల యాకు మాట్లాడుతూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై మత ఉగ్రవాది రాకేష్ కిషోర్ అనే న్యాయవాది తన బూటు విసిరి దాడికి పాల్పడడం సరికాదన్నారు దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కొమర ఉపేందర్ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు సతీష్ బానోత్ సర్వన్ మందుల పరిశ్రమలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నవీన్ ఉపేందర్ వీరన్న ఎల్లయ్య పాల్గొన్నారు.

## నిస్వార్థ నాయకులు సోమ్య

ఇనుగుర్తి,అక్టోబర్ 7,ప్రభాతవా

నిస్వార్థ నాయకులు సోమయ్య అని కాంగ్రెస్ నాయకులు ల్ బైరు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని చిన్న నాగారం మాజీ ఉపసర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరు సోమయ్య 25 వ వర్ధంతి వారి స్వగృహం లో గ్రామ నాయకులు వారి కుటుంబ సభ్యులు నిర్వహించి వారికి ఘనంగా నివాళఅర్పించినారు ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ గాయపు జైపాల్ రెడ్డి సామజిక కార్యకర్త పంజలా వాసుదేవ కాంగ్రెస్ నాయకులు కొయ్యడి యాకాంతం బైరు అశోక్ తుమ్మనపల్లి సతీష్ మాట్లాడు తు సోమయ్య గారు గ్రామానికి చేసిన సేవలు కొనియాడారు ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు మాజీ ఎంపీపీ బైరు నర్సయ్య మాజీ సర్పంచ్ బైరు చిన్న బాలయ్య బైరు మల్లేశం మాజీ వార్డు సభ్యులు బైరు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



# తొర్రూరు వార్త

## ఎంబిబిఎస్ సీట్లు సాధించిన పల్లవిని సన్మానించిన మెపా

దుగ్గొండి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన బోనగిరి కమలాకర్కళ్యాణి ముదిరాజ్ దంపతుల కుమార్తె బోనగిరి పల్లవి ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో 358 మార్కులు సాధించారన్నారు. కొమురం బీమ్ ఆసీఫాబాద్



జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీఎస్ సీటు సాధించారన్నారు. మంగళవారం మెపా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫేషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనగిరి పల్లవిని శాలువాలతో ఘనంగా మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లవి చిన్ననాటి నుండి చదువుల్లో రాణించిందన్నారు. కష్టపడి ఇష్టంతో చదివితే అనుకున్న గమ్యం నెరవేరుతుందన్నారు. నిరుపేద ప్రజలకు సేవలు అందించి మంచి పేరు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో మెపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల స్వప్న, మండల ఉపాధ్యక్షుడు సంకెల్ల స్వామి, ప్రధాన కారయదర్శి జెటబోయిన రాజేందర్, సంకెల్ల రాజు, బోనగిరి గణేష్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలపై చిన్నపిల్లలకు టీకాలు వేయించేవిధంగా చూడాలన్నారు. గర్భిణీస్త్రీల నమోదు చేయాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాల్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, భరత్కుమార్, దుర్గారాణి, పృథ్వీరాజ్, సిహెచ్వో సలోమి, ఏఎన్ఎంలు సరస్వతి, బుజ్జమ్మ, రజిత, కోమల, ఎల్టీ స్వప్న, జ్యోతి, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఆశా కార్యకర్తలు, సునిత, శారద, శ్రీదేవి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

దుగ్గొండి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్రెడ్డి అన్నారు. మండలంలోని రాజ్యతండా, గోబ్రియాతండా గ్రామాల నుండి వివిధ పార్టీల నుండి పలువురు పెద్ది సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్రావు, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాసళ్రెడ్డి, బానోతు రవీందర్ళనాయక్, ఎడెల్లి ఉమేష్రెడ్డి, పిండి కుమారస్వామి, అజ్మీర అనుము, బూంపెల్లి రజినీకర్రెడ్డి, బానోతు రాజేందర్, బానోతు రవీందర్, కొమ్మాలు, అజ్మీర రమేష్, గొర్రె శ్రీను, లింగయ్య, పరికి కట్టయ్య, బానోతు భద్రు, అజ్మీర వెంకన్న, అజ్మీర జంబు, బానోతు పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదరకరంగా ఉన్న రోడ్డు పునరుద్దరణ

## ఎట్టకేలకు కదిలిన ఎన్‌హెచ్ అధికారులు

*గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

నిర్ధేశించిన దూరం వరకు ఎన్‌హెచ్ నిర్మాణం పూర్తి చేసిన కాంట్రాక్టర్లు ఒకచోట మాత్రం కొన్ని అభ్యంతరాల నేపథ్యంలో నిలిపివేసిన రోడ్డు పనులను ఎట్టకేలకు ప్రారంభించారు. నాలుగేళ్ల ఎదురుచూపుల తర్వాత ఆ ప్రాంతంలో నిర్మాణ పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. పలు ప్రమాదాలకు నెలవుగా మారిన మండలంలోని బొద్దుగొండ సమీపంలోని



గోతులమయంగా ఉండిపోయిన జాతీయ రహదారి భాగాన్ని పూర్తిస్థాయిలో బిటి వేసే పనికి ఉపక్రమించారు. దీంతో వాహనదారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఐదేళ్ల క్రితం మహబూబాబాద్ మండలం జమాండ్లపల్లి నుండి ఖానాపురం మండలం మంగళవారిపేట వరకు ఎన్‌హెచ్-365 రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ఆలస్యంగానైనా కాంట్రాక్టర్లు దానిని పూర్తి చేసినప్పటికీ మండలంలోని బొద్దుగొండ గ్రామ సమీపంలో కొంతమేర రోడ్డు పనులు నిలిచిపోయాయి. ఇక్కడ రోడ్డుకు అడ్డంగా ఉన్న హైపవర్ విద్యుత్ లైన్ కారణంగా సంబంధిత విద్యుత్ విభాగంవారి అభ్యంతరాల మేరకు కొంతమేర బిటి వేయకుండా వదిలేసారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్‌లైన్‌ను ఇంకా పైకి పెంచేందుకు అవసరమైన టవర్ల నిర్మాణాలు తదితరాల కొరకు సంబంధిత విద్యుత్ విభాగం వారికి ఎస్టిమేషన్ ప్రకారం నిధులు చెల్లించాల్సి ఉండడంతో ఆ ప్రక్రియలో చోటు చేసుకున్న జాప్యం కారణంగా రోడ్డు పనులు జరగకుండా ఆగిపోయాయి. ఇటీవల ఎన్‌హెచ్ అధికారులు ఆ తంతును కూడా పూర్తి చేసినప్పటికీ రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ లైన్‌ను ఎత్తు పెంచే పనులు మాత్రం ప్రారంభం కాలేదు. బిటి వేయకుండా వదిలేసిన ప్రాంతమంతా గుంతలమయం కావడంతో తరచుగా వాహన ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతుండగానే తాజాగా సోమవారం రాత్రి కూడా ఒక కారు ఈ రోడ్డు వద్ద బోల్తా కొట్టిన సంఘటనలో నలుగురు గాయపడ్డారు. దీంతో తప్పని పరిస్థితిలో ఎన్‌హెచ్ అధికారులు అసంపూర్తి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు మంగళవారం పనులు ప్రారంభించారు. విద్యుత్‌లైన్ ఎత్తు పెంచే పనులు ఇప్పట్లో జరిగే పరిస్థితి లేని కారణంగా బిటి వేసి విద్యుత్ తీగల కింద రెయిలింగ్ అమర్చనున్నట్లు ఎన్‌హెచ్ డిఇ అమీర్ తెలిపారు. ఈ మార్గంలో ఎత్తయిన లోడింగ్‌తో వచ్చే భారీ వాహనాలు రాకుండా నిలువరించేందుకు ఈ రెయిలింగ్ ఉపయోగపడుతుందని డిఇ తెలిపారు. యుద్దప్రాతిపదికన పనులు పూర్తి చేసి వాహనదారుల అసౌకర్యాన్ని తొలిగిస్తామని అన్నారు.

# కొమురం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

*గంగారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

గంగారంలో కొమురం భీం 85వ వర్ధంతిని ఈనెల 10న ఘనంగా నిర్వహించాలనితుడుం దెబ్బ, ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. మండలంలోని 12 గ్రామపంచాయతీలో ఉన్నటువంటి ఆదివాసులు పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి భూర్క యాదగిరి, జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం, ఉద్యోగ సంఘం నాయకులు ముడిగ రామచందర్, చుంశ్రీనివాస్, చుంచ, మహేందర్, యాప ప్రశాంత్, వెంకన్న, పెసా మొబిలైజర్ పరిశక వీరస్వామి పాల్గొన్నారు.



# సమయం లేదు.. సైనికులుగా పనిచేయండి

## -కాంగ్రెస్ జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు

*సంగెం, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

సమయం లేదు సైనికులుగా పనిచేయాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు గుమ్మడి హరిబాబు పిలుపునిచ్చారు. సంగెం మండల పరిధిలోని తీగరాజుపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందికొండ వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి గుమ్మడి హరిబాబు సంగెం మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కందకట్ల నరహరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి హరిబాబు మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని హంగులున్నా బలమైనా నిజాయితీ నిస్వార్థత కలిగిన ప్రజలతో మమేకమై ఒక నిబద్దత కలిగిన వ్యక్తిగా అహంబావం, అహంకారం లేని, వ్యక్తిగా గుర్తింపు కలిగిన వారిని మాత్రమే నామినేషన్ వేయుటకు పురహాయించాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో సర్పంచ్ ప్రథమ పౌరుడిగా కీలకమైన దశ దిశ నిర్దేశకులుగా ఉంటారని సర్పంచ్ ఎన్నికలు అత్యంత ఖిలకమైన ఘట్టమని సర్పంచ్ పదవి అనేది ఇంటి పునాధి బేస్మెంట్ లాంటిదని, దీనికి కావాల్సిన నాణ్యమైన మెటీరియల్‌ను వాడితేనే పునాధి దృడంగా ఉంటుందని, అదేవిధంగా ఎంపిటిసి పదవి అనేది ఇంటి నిర్మాణానికి ఒక పిల్లర్‌లాంటిదని, పిల్లర్ లేనిదే ఇల్లు నిలకడగా ఉండదని, అదేమాదిరిగా జడ్పిటిసి పదవి అనేది ఇంటి చుట్టు గోడ నిర్మాణం లాంటిదని ఇల్లుకట్టడం నిర్మించిన తర్వాత అసలైన ఇంటికి కావాల్సింది నీడలాంటిదైన పై కప్పు ఎమ్మెల్యే పదవి అని, కాంగ్రెస్ పార్టీది ఒక కుటుంబంతో పోలుస్తూ నాయకులకు, కార్యకర్తలకు ఆయన దశ దిశ నిర్దేశం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి మండలం, గ్రామంలోని కార్యకర్త నుండి మొదలుకొని నాయకుల వరకు వారి పదవులను పక్కనపెట్టి పార్టీ కార్యకర్తగానే సమానంగా తోటి కార్యకర్తలతో పరస్పరంగా గౌరవించుకుంటూ అందరిని కలుపుకొని ప్రతి ఇంటికి వెళ్లి ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాలను ఓటరుకు వివరించాలని వర్గ విబేదాలు, ద్వేషాభావాలు వీడి పార్టీ శ్రేయస్సు కోసం అహర్నిషలు కృషి చేయాలని ఒకరిపై ఒకరు ప్రేలాపనలు చేసుకోవడానికి ఇది సరైన సమయం కాదు అని వారికి హితబోద చేశారు. ఈ ఎన్నికలు అత్యంత కీలకమైన ఘట్టమని ఈ ఘట్టంలో మన పార్టీ అభ్యర్థులను విజేతలుగా సాధించడానికి ప్రతి ఒక్కరు సమైఖ్యతతో సైనికులుగా పనిచేసి సర్పంచ్‌లను, ఎంపిటిసిలను, జడ్పిటిసిలను, అత్యంత మెజార్టీతో గెలిపించి రాహుల్, సోనియాగాంధీలకు కానుకగా ఇవ్వాలని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆశయసిద్ధిని నెరవేర్చాలని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు కరుజుగుత్త రమాదేవి రాంబాబు, స్థానిక మాజీ, తాజా సర్పంచ్ కరుజుగుత్త రమాగోపాల్, కాపుల కనపర్తి సొసైటి డైరెక్టర్ సోలగూడి భాస్కర్, కాంగ్రెస్ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ఇటుకాల రాములు, సంగెం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి. పాషా, సీనియర్ నాయకులు కరుజుగుత్త గోపాల్, ఇటుకాల వీరయ్య, దొనికెల మొండయ్య, సంగెం మండల కిసాన్‌సెల్ మాజీ అధ్యక్షులు నాంపెల్లి రాంబాబు, మాజీ సర్పంచ్ మైనాల చంద్రయ్య, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా నాగమురళి, నాయకులు ఇటుకాల సుమన్, రంగరాజు మహేష్‌చంద్రయ్య(సన్ని), రంగరాజు అశోక్, రావుల వెంకటేశ్వర్లు, సోలగూడి ప్రవీణ్, గజ్జెల ఎలిషా, మైనాల రవీందర్, బండారి రాము, దద్దు దేవేందర్, సోషల్ మీడియా ఇంచార్జి కందికొండ సన్ని, ఇటుకాల పవన్, రంజిత్ తదితర మహిళా కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.






# మద్యం దుకాణం కొరకు తొలి ధరఖాస్తు

*గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన 12 మద్యం దుకాణాలకు గాను మంగళవారం తొలి ధరఖాస్తు అందిందని ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. గూడూరు పరిధిలో నూతన ఎక్సైజ్ పాలసీలో గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లో 6 ఏజెన్సీ వైన్‌షాపులు, కేసముద్రం, ఇనుగుర్తి, గుండెంగ గ్రామాల్లో మరో 6 వైన్ షాపులు కేటాయింపు జరిగినట్లు తెలిపారు. కేసముద్రంలో ఒక దుకాణం ఎస్టీ జనరల్, మరో దుకాణం ఎస్సీ సామాజికవర్గానికి, ఇనుగుర్తిలోని మద్యం దుకాణం కూడా ఎస్సీ క్యాటగిరికి రిజర్వ్ చేసినట్లు తెలిపారు. ఈ దుకాణాలకు సంబంధించి గత నెల 26న గెజిట్ నోటిఫికేషన్ విడుదల కాగా అప్పటి నుండి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కాగా మంగళవారం తమ పరిధిలో తొలి ధరఖాస్తు అందిందని తెలిపారు. కేసముద్రం (నం. 48) షాపు లైసెన్సు కొరకు నిజాంపేటకు చెందిన మద్ది చంద్రకళ ధరఖాస్తు అందజేసినట్లు సిఐ తెలిపారు.

# మహనీయుల వర్ధంతి వేడుకలు

*గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

ఆదివాసీ యుద్ధ వీరుడు కొమురంభీం, దివంగత ఐఎస్ అధికారి శంకరన్ వర్ధంతి వేడుకలను సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈమేరకు గూడూరులోని గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో



కొమురంభీం, శంకరన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరివురు వారి వారి మార్గాల్లో ప్రజలకు అందించిన సేవలను, జల్ జంగల్ జమీన్ నినాదంతో చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య, హెచ్ఎం ఈసం సురేందర్‌రావు, మోకాళ్ల వెంకన్న, చుంచ బాలయ్య, దారం వెంకటేశ్వర్లు, జి కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఇదిలా ఉండగా స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలల ఆధ్వర్యంలో కూడా కొమురంభీం వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈమేరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న కొమురంభీం విగ్రహం వద్ద పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాలురు, బాలికల ఆశ్రమోన్నత పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలోని బేతంచర్ల గిరిజన పాఠశాలలో హెచ్ఎం వెంకన్న ఆధ్వర్యంలో కూడా కొమురంభీం, శంకరన్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఓట్లు బహిష్కరణకు గ్రామస్థులు నిర్ణయం

*గంగారం అక్టోబర్ 07 ప్రభాతవార్త.*

రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు నగారా మోగింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రధానమైన జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు స్థానాలకు రిజర్వుషన్లు ఖరారయ్యాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో సైతం జారీ చేసింది. గంగారం మండలం కోమాట్లగూడెం గ్రామపంచాయతీ నందు1364 ఓట్ల గాను పెద్దఎల్లాపురం గ్రామం నందు 450 ఓట్లు ఉన్నాయి నాలుగు వార్డులు ఈ గ్రామానికి ఉన్నప్పటికీ ఒక్క వార్డులో రిజర్వేషన్ రాకపోవడంతో గ్రామంలోని ప్రజలందరూ ఓట్లని బహిష్కరిస్తున్నట్టు తీర్మానం చేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం ఓటర్ల సంఖ్యను బట్టి రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి కానీ మమ్మల్ని ఓటు వేసే యంత్రాలుగానే వాడుకుంటున్నారని ఇకనైనా మాకు ఎన్నికలలో పోటీ చేసి ప్రజా ప్రతి నిధులుగా ఎన్నికయ్యే అవకాశాలు కల్పించాలని గంగారం తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన పెద్దఎల్లాపురం గ్రామస్తులు



### జనజీవన స్రవంతిలోకి

# మావోయిస్టు కార్యదర్శి

**సిపి ఎదుట లొంగిపోయిన మంద రూబెన్**

**45ఏళ్ల మావోయిస్టు పార్టీ వీడి జనజీవన స్రవంతిలోకి**

**వరంగల్ క్రైం అక్టోబర్ 7 ప్రభాతవార్త :**

నిషేధిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ డివిజన్ కమిటీ కార్యదర్శి, సౌత్ బస్తర్, డివిజనల్ కమిటీ సభ్యుడు, దండాకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ కి చెందిన మంద రూబెన్,!!కన్న!!న్నమంగ!!న్నసురేష్(67) వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఎదుట మంగళవారం లొంగిపోయాడు. ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడిస్తూ హన్మకొండ జిల్లా, హసన్ పర్తి మండలం, వంగపాడు గ్రామానికి చెందిన మంద రూబెన్, 1979లో కాజీపేటలోని ఆర్.ఈ.సిలో హాస్టల్ మెస్ విభాగంలో పనిచేస్తున్న సమయంలో రాడికల్స్ యూనియన్స్ నిర్వహించే సంస్కృతిక కార్యక్రమాలకు ఆకర్షితుడై మావోయిస్టు పార్టీమాజీ ప్రధాన కార్యదర్శి, ఒక్కప్పటి ఆర్. ఈ.సి పూర్వ విద్యార్థి నంబాల కేశవరావు పిలుపు నందుకొని మావోయిస్టు పార్టీ లో చేరి అజ్ఞతంలోని వెళ్ళిపోయాడు. 1981సంవత్సరం నుండి 1986 వరకు నేషనల్ పార్క్ దళ కమాండర్ లంక పాపిరెడ్డి నాయకత్వం దళ సభ్యుడుగా 1987లో మావోయిస్టు పార్టీ ఏరియా కమిటీ సభ్యుడిగా 1991లో అనారోగ్యం కారణంగా చత్తీస్గఢ్ పోలీసులు అరెస్ట్ చేసి జగదల్పూర్ జైలు తరలించారు. ఒక సంవత్సరం అనంతరం రూబెన్ మరో ముగ్గురు ఖైదీలతో కలసి జైలు నుండి తప్పించుకున్నాడు.



1992 లో జైలు తప్పించుకున్న రూబెన్ తిరిగి మావోయిస్టు పార్టీలో కలిసి ఏరియా కమిటీ సభ్యుడిగా కుంట, అబుజ్ మడ్ ప్రాంతాల్లో 1999 వరకు పనిచేసాడు. ఇదే సంవత్సరంలో సెంట్రల్ కమిటీ సభ్యుడు రావుల శ్రీనివాస్ !!రామన్న గోపన్న నేతృత్వంలో బీజాపూర్ జిల్లా, గుండ్రాయి గ్రామానికి చెందిన పొడియం భీమే తో రూబెన్ కు వివాహం జరిపించారు. 2005 సంవత్సరం డివిజన్ కమిటీ సభ్యుడి పనిచేస్తున్న సమయంలో అనారోగ్యం కారణంగా పార్టీ ఆదేశాలతో రూబెన్ గుండ్రాయి గ్రామంలోనే భార్య, పిల్లలతో నివాసం ఉంటూ సహాయక సహకారాలు అందించే వాడు.అనారోగ్యం మావోయిస్టు సిద్ధాంతాలకు కాలం చెల్లిపోవడం, ప్రభుత్వం అందిస్తున్న పురావాస పథకాల కోసం తన కుటుంబ సభ్యులతో జీవించాలని పోలీసుల ఎదుట రూబెన్ లొంగిపోవడం జరిగింది. రూబెన్ పై 8లక్షల రూపాయల రివార్డ్ ప్రభుత్వం అందించే చేయూత అందిస్తామని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వెల్లడించారు.



## ప్రజల అవసరాల నిమిత్తం జీవనభృతికి పండ్ల మొక్కల పెంపకం

**ప్రజలుఆందోళన చెందవద్దు**

**అటవీ శాఖ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడం మా బాధ్యత ఫారెస్ట్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 7.** మండలంలోని చినబోయినపల్లి గ్రామ సమీపంలోని అటవీ శాఖ పరిధిలోని పోడు భూముల్లో ప్రజల అవసరాల నిమిత్తం ,జీవనో పాధికి పండ్ల మొక్కల పెంపకం చేపట్టడం జరిగిందని, ఇట్టి విషయంపై ప్రజల ఎవరు కూడా ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఏటూర్ నాగారం సౌత్ రేంజ్ అధికారి అబ్దుల్ రెహమాన్ అన్నారు. అటవీ శాఖ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న బోయినపల్లి పల్లి గ్రామ సమీపంలోని అటవీ శాఖ పరిధిలోని పోడు భూమిని మూడు భాగాలుగా విభజించి గత ఏప్రిల్ లో ప్రజల సమక్షంలోనే ట్రెంచ్ వేయడం జరిగిందని, అందులో భాగంగానే పండ్ల మొక్కల పెంపకం చేపట్టడం జరిగిందని, కొంతమేర వెదురు మరికొన్ని రకాలమొక్కలను నాటడం జరిగిందనీ, ఇట్టి భూములలో కొంతమంది వ్యక్తిగతంగా వ్యవసాయం కొరకు దున్నడం, మరియు మొక్కలను పీకి వేయడంతో అటవీశాఖ సి బ్బంది అడ్డుకోవ డంతో సోమవారం ఘర్షణ వాతావరణం నెలకొందని, వ్యక్తిగతంగా వ్యవసాయం కొరకు ఉపయోగిం చాలని చూసే వారిని కొంత మందిని తాముగుర్తించామని అట్టివారిపై త్వరలోనే కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సమస్యను పరిష్కరించుకునేందుకు ప్రజలు సహనం పాటించాలని సూచించారు. అటవీశాఖ భూములు అన్యాక్రాం తం కాకుండా కాపాడడం తమ బాధ్యతని ,ప్లాంటేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని సూచించారు.



## కేంద్రాలలో వసతులు పూర్తిగా ఉండాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బెన్షలోమ్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** పక్కా ప్రణాళికతో ఈనెల 10వ తేదీ నుండి ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ బెన్షలోమ్ తెలిపారు. వానాకాలం (ఖరీఫ్) పంట కొనుగోలుకు సంబంధించి డీఆర్డీవో- డీఆర్డీఏ, డీసీఎస్ఓ, డీఎం, డి.పి.యం, డి.టి.లు, జిల్లా, మండల, గ్రామస్థాయి సెర్ప్సిబ్బంది, కొనుగోలు కేంద్రాలకమిటి సభ్యులతో మంగళవా రం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ, బెన్షలోమ్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ, బెన్షలోమ్ మాట్లాడుతూ ప్రతికేంద్రంలో కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్లు తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేసుకుని రైతులకు ఎటువం టి ఇబ్బంది లు కలగకుండా సజావుగా కొనుగోలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఖరీఫ్ 2025-26 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో 2,13,978 ఎకరాల్లో వరి పంట సాగు అయ్యిందని, 5,43,057 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా కాగా,2,05,057 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకి వస్తుందని అంచనావేసి అందుకు తగ్గ ఏర్పాట్లు చేశామన్నారు. సన్నరకంకి మద్దతు ధర 2,389రూపాయలు కాగా, బోనస్గా క్వింటల్కి 500రూపాయలు, అలాగే దొడ్డు రకంకి 2,369రూపాయల మద్దతు ధర ఉందన్నారు.

## ప్రేమజంట ఆత్మహత్యాయత్నం..!

**- ఘటనలో ప్రియుడి మృతి.. ప్రియురాలు పరిస్థితి విషమం**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ జిల్లా స్టేషన్ఘనపూర్ మండలంలో ఓ ప్రేమజంట ఆత్మహత్యాయత్నం విషాదం చోటు చేసుకుం ది. సంఘటనకు సంబంధించి స్టేషన్ఘన్పూర్ మండలం తాటికొండ గ్రామంలో ఓ ప్రేమజంట గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వీరిలో ప్రియుడు మారపాక అన్వేష్ (26) చికిత్స పొందుతూ మృతి చెందగా, ప్రియురాలు గద్దం పావని (22) వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతోంది. కాగా, ఆమె పరిస్థితి విషమంగా



ఉందని వైద్యులు తెలిపారు. ఐతే ఆత్మహత్యకు గలకారణాలు మాత్రం ఇంకా తెలియాల్సి ఉంది.

## ప్రారంభమైన మొదటి ర్యాన్డమైజేషన్ ప్రక్రియ



**జనగామ టౌన్, అక్టోబరు 7 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలో 12మండలాల లోని 12జడ్పీటీసీ స్థానాలకు, 134 ఎంపీటీసీ ఎన్నికల సిబ్బంది ఎంపిక సందర్భంగా మొదటి ర్యాన్డమైజేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పింకేష్కుమార్తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా నిర్వహించారు. మంగళవారం కలెక్టర్ కార్యాల యంలో ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు మొదటి ర్యాన్డమైజేషన్ ప్రక్రియను సంబంధిత జడ్పి అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్షించారు. ఎన్నికల నిర్వహణకు గాను పి.ఓ.లుగా 940, ఏ.పి.ఓ.లుగా 940, పోలింగ్ అధికారులుగా 2373 మందిని ఎంపిక చేశారు. ఎంపిక చేసిన ఎన్నికల అధికారులకు ఎన్నికల నిర్వహణపై మండలకేంద్రాలలో ఈ నెల 10వ తేదీన శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి సి.ఈ.ఓ.మాధురీషా, డిప్యూటీ సి.ఈ.ఓ. సరిత, డి.పి.ఓ.స్వరూప, డి.ఎల్.పి.ఓ. వెంకటరెడ్డి, ఈడీఎం గౌతమ్, మాస్టర్ ట్రైనీ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల శిక్షణ ప్రమాణాలు మెరుగుపరచాలి

**యువత నైపుణ్య కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం :** విద్యార్థుల శిక్షణ ప్రమాణాలు మెరుగు పరచాలనీ, యువత నైపుణ్య కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి ములుగుజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ ఐ టి ఐ నందుగల ఏటీసీ కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ విధానాలను సమీకరించాలని అధ్యాపకు లకు సూచించారు. శిక్షణ నాణ్యత ,వృత్తి విద్య సదుపాయాల విస్తరణ ,మరియు నైపుణ్యత వృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో శిక్షణ జరుగుతున్న తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏటీసీ మిషనరీ పనితీరు ,మరియు ఫర్నిచర్ ,పెండింగ్ పనులను అధ్యాపకులను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి అధ్యాప కులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్



మాన్ ఫోర్ట్ స్కూల్ సీ.బీ.ఎస్సీ విద్యార్థులు

**కాజీపేట, ప్రభాతవార్త :** గిన్నిస్ రికార్డ్ అంటే గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ద్వారా అధికారికంగా గుర్తించబడిన ప్రపంచంలోని అత్యుత్తమ విజయాలు,సహజ విపరీతాల జాబితా ఈ రికార్డులు మానవ సామర్థ్యం యొక్క సరిహద్దులను చూపుతాయి.భారతదేశంలోని తమిళనాడులోని చెన్నైలో వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసియేషన్ ఈ రికార్డును ప్రదర్శించారు.దీనికి 6000 మంది హాజరయ్యారు. ఇటీవల జరిగిన అతి పెద్ద కరాటే ప్రదర్శనలో హనుమ కొండ జిల్లా ఫాతిమానగర్ కు చెందిన,మాన్ ఫోర్ట్ స్కూల్ సీ.బీ.ఎస్సీ విద్యార్థులు, డి.శ్రవ్య శ్రీ, డి.పునీత్ శ్రీరాజ్ కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించారు.3 నిమిషాల్లో 81 ఆత్మరక్షణ మెళకువలను ప్రదర్శించి, నిమిషా ల్లోనే రికార్డు సృష్టించారు.వీరిని మాన్ ఫోర్ట్ స్కూల్సీ. బీ.ఎస్సీ,ప్రిన్సి పాల్, బ్రదర్.విన్సెంట్ రెడ్డి, అభినందించారు. సీనియర్ కరాటే మాస్టర్ ఐ.రామ్మో హన్ రెడ్డి మాట్లాడుతూ. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ వరకు ప్రోత్సహించి నటువంటి ప్రిన్సిపల్ బ్రదర్. విన్సెంట్ రెడ్డి,కి కృతజ్ఞత లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోచ్, ఐ.రామ్మోహన్ రెడ్డి, ఫిజికల్ డిపార్ట్మెంట్, ఆంటోనీ, సునీల, ప్రశాంత్ అభినందనలు తెలియజేశారు

## బి ఆర్ ఎస్ ది దోకా కార్డు

మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి.



**చిట్యాల, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** బి ఆర్ ఎస్ పార్టీ డొక కార్డును ప్రదర్శిస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నాయకులతో కలిసి డోకా కార్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ నాయకులు బాకీ కార్డుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బి ఆర్ ఎస్ పార్టీ ప్రజలకు చేసిన మోసపూరిత వాగ్దానాలను వివరించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ మాజీ సీఎం కేసీఆర్ దుర్భరమైన , కుటుంబ పాలన కొనసాగిస్తూ, రూ 7 లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ చేసిన మోసాలను గ్రహించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, మండల మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, టౌన్ అధ్యక్షుడు బుర్ర లక్ష్మణ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, నాయకులు గుండెపు రెడ్డి రవీందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, నాయకుడు ఏకు రవీందర్, బుర్ర మల్లేష్ గౌడ్, చిలుముల రాజమోళి, ఆకుల ఆది రెడ్డి, ఆకుల రవీందర్, శనిగరం మొగిలి, అంకం సురేష్, గుర్రపు తిరుపతి,పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీల బాకీ తీర్చాలంటూ బి ఆర్ ఎస్ నాయకుల ప్రచారం.

చిట్యాల, అక్టోబర్ 7 ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ప్రజలకు బాకీ పడిందని, బాకీ కార్డులను ఇచ్చి బి ఆర్ ఎస్ నాయకులు వినూత్న ప్రచారం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని గోపాలపురం, తిరుమలాపూర్, ఓడి తల గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు బంధు రూ 15 వేలు ఇస్తామని ఇవ్వలేదని తెలిపారు. పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ కాలేదని, మహిళలకు రూ 25 వందలు చెల్లిస్తామని అమలు చేయలేదని మండిపడ్డారు. పెన్షన్లను రూ 2 వేల నుంచి రూ 4, వికలాంగులకు రూ 4 వేల నుంచి 6 వేల వరకు పెంచుతామని ఆమె ఇచ్చి విస్మరించిందని ఆరోపించారు. విద్యార్థులకు స్కూటీ, కళ్యాణ లక్షి ్మ పథకం కింద నగదు తో పాటు తులం బంగారం ఇస్తామని ఉచిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మోడి చేయి చూపిందని , ప్రభుత్వం బాకీ పడిన డబ్బులను అర్హులైన వారికి అందించాలని ఆయన బాకీ కార్డులో డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, యూత్ మండలాధ్యక్షుడు తౌటం నవీన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్ రావు, మాజీ ఎంపీటీసీ కానుగుల కొమురయ్య, సదానందం, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

**మహాదేవపూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త** మహాదేవపూర్ మండలకేంద్రంలో షాహిన్ షహీబ్ తల్లి ఇటీవల మరణించగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మంగళవారం పరామర్శించారు. పరామర్శలో మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు కేదారి గీత, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## అవును వాళ్ళిద్దరూ ఒకటయ్యారు

అధిష్టానం ఆదేశాలతో పార్టీ అభ్యర్థుల గెలుపు కృషి .

**చిట్యాల, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో ఇంతకాలం వేరువేరుగా ఉన్న పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ లు పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఒకటయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్, అధిష్టానం పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ డోకా



కార్డు కార్యక్రమంలో ఇద్దరు ఒకటే ప్రత్యక్షమయ్యారు. గతంలో ఇద్దరు కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ వేరువేరుగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ అధిష్టానం ఆదేశాలను శిరసా వహించిన ఇద్దరు నాయకులు ఒక్కటిగా కలిసి పనిచేయడానికి కృతనిచ్చేయంతో ఉన్నట్లు తెలుస్తోంది. వేరు పడితే ఓడిపోతాం... కలిసి పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని గెలిపించిన వారు అవుతాం అనే నినాదంతో ఇద్దరు వ్యక్తులు ఏకమయ్యారని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. జెడ్పిటిసి, ఎంపీపీ స్థానాలు రెండు బీసీలకు కేటాయించారు. రెండు సీట్లను కైవసం చేసుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధిష్టానం పిలుపును శిరసా వహించి, ముందుకెళుతున్నట్లు తెలుస్తోంది. పలు సమావేశాల్లో ఎమ్మెల్యే గంట సత్యనారాయణరావు వీరిద్దరి మధ్య సమన్వయం చేయడానికి ప్రయత్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ క్యాడర్ ను, విమర్శలను తిప్పికొట్టేందుకు వారిద్దరూ ఒకటైనట్లు ఈ కార్యక్రమం ద్వారా తెలుస్తోంది. పదవులు ముఖ్యం కాదు, పార్టీ మనుగడ పాధి కాలాలపాటు ఉండాలనే సంకల్పంతో ముందుకు వచ్చినట్లు భావిస్తున్నారు. ఏది ఏమైనా వీరిద్దరూ ఒక్క తాటి పైకి రావడంతో ప్రతిపక్ష పార్టీల నాయకులు బెంబేలెత్తుతున్నారు. ఈ సమన్వయం మరో ఎన్నికల వరకు ఉండాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భావిస్తున్నారు.

## లక్ష్మీపురం తండలో పోలీసుల కార్డెన్ చర్చ్

.చిట్యాల, అక్టోబర్ 7 ప్రభాతవార్త :



మండలంలోని లక్షీ ్మపురం తండాలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు పోలీసులు మంగళవారం రాత్రి కార్డెన్ చర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 350 లీటర్ల గుడుంబా పానకాన్ని ధ్వంసం చేసి , 10 లీటర్ల గుడుంబా సీజ్ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మల్లేష్ తెలిపారు, సిఐ మల్లేష్ ఆధ్వర్యంలో చిట్యాల మొగుళ్లపల్లి, ఉమెన్ ఎస్సై హేమలత లతో కలిసి కార్డ్ అండ్ చర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 110 ఇళ్ళను తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు . అనుమతి లేని 8 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మల్లేష్ మాట్లాడుతూ గంజాయి, గుట్కా, మోసాల నివారణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని అన్నారు. మొబైల్ ఫోన్ల ద్వారా వ్యక్తిగత సమాచారం ఇవ్వరాదని, అలాగే రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ పాటించడానికి , హెల్మెట్ ధరించాలని అన్నారు. ఇబ్బందులకు గురయ్యే వ్యక్తులు 100 కి కాల్ చేయాలని, షీ టీమ్స్, సీసీటీవీ కెమెరాల గురించి ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మొగుళ్లపల్లి ఎస్సై అశోక్ కుమార్, చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్, మహిళా ఎస్సై హేమలత, 32 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జవ్వాజి తిరుపతిని పరామర్శించిన పుట్ట మధు

మహాదేవపూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జవ్వాజి తిరుపతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడగా మంగళవారం మహాదేవపూర్ లోని తిరుపతి నివాసంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షు రాలు కేదారి గీత, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు రామిల్ల కిరణ్, జక్కు శ్రవణ్ ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి



**భూపాలపల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యా లయంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం భారతీయ జనతా పార్టీ భూపాలపల్లి రూరల్ ఘనపూర్ మండ్నల ముఖ్య కార్యకర్తల సమావ్నేశ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ“రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామపంచాయతీలో బీజేపీ జెండా ఎగురవేయాలనే లక్ష ్యంతో ప్రతి కార్యకర్త కట్టుబడి పని చేయాలనీ . జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు, వార్డు సభ్యుల స్థాయిలో అధిక సంఖ్యలో బీజేపీ అభ్యర్థులు గెలవడం ద్వారా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బీజేపీ బలమైన పునాది ఏర్పడుతుంది,” అని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు ఆశాకిరణంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఉజ్వల యోజన, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన, జన ధన్, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు కోట్లాది కుటుంబాలకు లబ్ధి చేకూర్చాయని, ఈ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.“ప్రజల్లో బీజేపీ ప్రభుత్వంపై నమ్మకం పెరగడానికి కార్యకర్తలే మూలం. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయివరకు బీజేపీ బలపాటును విస్తరించాలి. ప్రతి గ్రామంలో బీజేపీ పతాకం ఎగురుతూ ఉండేలా కృషి చేస్తే మాత్రమే తెలంగాణలో పార్టీ బలపడుతుంది,” అని రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి గారు ఉత్సాహపరిచారు.“భారతీయ జనతా పార్టీ ఈరోజు దేశవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో దేశం అభివృద్ధి మార్గంలో దూసుకుపోతోంది. తెలంగాణలో కూడా బీజేపీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. ప్రతి కార్యకర్త ఈ విశ్వాసాన్ని మరింత బలపరచాలి,” అని అన్నారు.“గ్రామ స్థాయిలో కార్యకర్తలే పార్టీకి మూలధనం. మీ కృషి వల్లే పార్టీ బలపడుతుంది. ప్రతి బూత్ స్థాయిలో బీజేపీ బలం పెరగాలని, స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బీజేపీ గెలుపు పతాకం ఎగురవేయడం మనందరి లక్ష ్యంగా ఉండాలి,” అని అన్నారు. తెలంగాణలో బీజేపీ వేగంగా విస్తరి స్తోందని, ప్రతి మండలంలో పార్టీ శక్తిని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు. “మోదీ గారి సంకల్పాలు గ్రామస్థాయికి చేరాలంటే మనం అందరం ఒక జట్టుగా పనిచేయాలి,” అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జనే మొగిలి జిల్లా ప్రధాన కార్యదర్శులు దొంగల రాజేందర్ తాటికొండ రవి కిరణ్ పెండ్యాల రాజు కార్యదర్శులు శివరాత్రి వేణు జిట్టబోయిన సాంబయ్య ఊరటి మునేందర్ మండల అధ్యక్షుడు పులిగుజా రాజు అర్బన్ అధ్యక్షులు గీశ సంపత్ కుమార్ మరియు కంబాల రాజయ్య దుప్పటి భద్రయ్య నాయకులు మండల నాయకులు వివిధ మోర్చాల అధ్యక్షులు కార్యదర్శులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కూలిన పాత ఇండ్లు చెట్ల పొదలతో ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు

ధర్మసాగర్ అక్టోబర్ 8 (ప్రభాతవార్త):

కూలిపోయిన పాత ఇండ్లు ఆ స్థలాలలో మొలచిన పొదలు పిచ్చి మొక్కలతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నామని ధర్మసాగర్ మండల కేంద్రంలోని పెదవేప చెట్టు కాలనీవాసులు మంగళవారం పత్రికా ముఖంగా తమ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల వివరాల ప్రకారం ధర్మసాగర్ గ్రామంలోని కుడికాల మల్లికార్జున్ ఇంటికి ఎదురుగా ఉన్న కీర్తి శేషులు చట్ల వెంకటయ్య ఇల్లు చాలా సంవత్సరాల క్రితం ప్రధాన రహదారిని ఆనుకుని ఉందనీ.తన తధానంతరం అది ఖాళీగా ఉండి కూలిపోయిందనీ తమ వారసులు హైదరాబాద్ కు వలస వెళ్లిపోయారనీ ఇల్లు కూలిన ఆ ప్రదేశము ఖాళీగా ఉండి దోమలు పాములు తేళ్లు క్రిమి కీటకాలకు ఆవాసంగా మారి భయాందోళనలకు గురి చేస్తున్నాయని చెత్తాచెదారంతో నిండి ప్రమాదకరంగా అనారోగ్యాలకు దారి తీస్తున్నాయని ఇదే కాలనీవాసులు తాము ఉపయోగించిన చెత్తచెదారంను కూడా కొందరు అందులో పడవేస్తున్నారని దాంతో దుర్గంధం వెదజల్లుతూ రహదారిపై నడిచే వాళ్లకు కాలనీవాసులకు ఇబ్బందికరంగా మారుతుందనీ అందులో ఆవాసం ఏర్పరచుకున్న పాములు తేలు క్రిమి కీటకాలు రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ఇళ్ళలోకి ప్రవేశిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయనీ కనుక గ్రామపంచాయతీ అధికారులు వెంటనే స్పందించి పాత ఇండ్లు కూలిన ప్రదేశాలను పట్నం తుమ్మ చెట్లు పిచ్చి మొక్కలు శుభ్రపరచి పాములు తేళ్లు క్రిమి కీటకాలకు ఆవాసం లేకుండా చేసి ప్రజలను అనారోగ్యాల భారీన పడకుండా చూడాలని పత్రికా ముఖంగా తమ ఆవేదన వ్యక్తం చేశారు.



# లేబర్ కోడ్ల రద్దు, కార్మిక చట్టాల రక్షణకు నిరంతరం ఉద్యమించాలి

## సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రమేష్

అక్టోబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

కార్మిక వెతిరేక లేబర్ కోడ్ల రద్దు, కార్మిక చట్టల రక్షణ, ప్రభుత్వ వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు జరిపే ఇన్సూరెన్స్ స్కీములను, ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపినిలకి ఇచ్చే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహారించే వరకి నిరంతరం పోరాటాలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ భవన నిర్మాణ కార్మికులనుద్దేశించి మాట్లాడారు. మంగళవారం హనుమకొండ రాంనగర్ లోని సిఐటియు కార్యాలయం లో భవన నిర్మాణ కార్మిక సంఘం( యు బి డబ్ల్యు యు)2 వ జిల్లా మహాసభకి ముఖ్యతిది గా హాజరై మాట్లాడడం జరిగింది.ఈ సందర్బంగా రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వెతిరేక విధానాలకి పాటుపడుతున్నాయని అన్నారు.అందులో భాగంగానే కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 లేబర్ కోడ్లను తెచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం 8 గంటల పనిని 10 గంటలకి పెంచిందని, కేంద్ర ప్రభుత్వం 12 గంటలకి పెంచుతుందని విమర్శించారు. అనంతరం జిల్లా కమిటి ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షులుగా తాళ్ల సారంగపాని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గి ఉప్పలయ్య,కోశాదికారిగా అలకుంట యాకయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెండ్యాల రవి. ఉపాధ్యక్షులుగా పుల్లా అశోక్, లీ సాంబయ్య, బోళ్ల వెంకటస్వామి. మాధసి వెంకటస్వామి, సహాయ కార్యదర్సులుగా మేకల బిక్షపతి, ఎం. రవీంద్రాచారీ, ఇస్రం సుదర్శన్,కుక్కముడి రవీందర్, యన్. రాజు, భౌత్ రాధ, స్వప్న, మరో 22 మంది మొత్తం 37 మంది తో జిల్లా కమిటి ఎన్నిక జరిగింది.




# బిఎన్ఆర్ కె ఎస్ సంక్షేమబోర్డు అవకతవకలపై రాష్ట్రకమిటీ సమావేశం

ధర్మసాగర్ అక్టోబర్ 8 (ప్రభాతవార్త)

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సమావేశం ఎ స్ రావు లైబ్రెరీ హాల్ లో బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా వెల్ఫేర్ బోర్డు లో జరుగుతున్న అవకతవకల గురించి భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ 360కోట్ల రూపాయలను ప్రవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం జరిగిందనీ ఒక్క రోజు లో చైర్మెన్ ను నియమించిన 24 గం లోనే తీసేయడం జరిగిందనీ కార్మిక వెల్ఫేర్ బోర్డు లో సెస్ రూపకంగా వస్తున్నటువంటి వేల కోట్ల రూపాయలను ఎలా దుర్వినియోగం చేస్తున్నారని ఈ విషయంలో తదితర బోర్డు అధికారులను కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి కలిసి మాట్లాడాలని వీటి పైన వివరణ ఇవ్వాలనీ మా కార్మికులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని వేలమంది కార్మికులతో 10 వనెల 15వ తారీకు నాడు హైదరాబాద్ కు కార్మిక భవన్ కు వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెలిమెల రాములు రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారి గంగాధర్ రాష్ట్ర నాయకులు నాయిని రామస్వామి జనగామ జిల్లా అద్యక్షులు తుడి అంజయ్య జిల్లా ఉపాద్యక్షులు తాండ్ర రాములు వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు తదితులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో అత్యధిక ఆదాయం తీసుకొచ్చిన డిపోగా వరంగల్ I డిపో

అక్టోబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

దసరా తిరుగు ప్రయాణికుల కలెక్షన్లలో రాష్ట్రంలోనే అత్యధిక ఆదాయం తీసుకొచ్చిన డిపో గా ఆర్టీసీ వరంగల్ 1 డిపో ముందుంది. దీ 6. 10. 2025 న ఒక్క రోజే వరంగల్ 1 డిపో కి 48 లక్షల 88 వేలు ఫెయిర్ పెయిడ్ కలెక్షన్ ఆదాయం రావడం జరిగింది. మహాలక్ష్మి ్మ ఆదాయంతో కలుపుకుంటే 61 లక్ష 54 వేలు వచ్చిందని వరంగల్ 1 డిపో మేనేజర్ పుప్పాల అర్పిత ప్రభాతవార్త కి తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ రీజియన్ కి వచ్చిన ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమన్ రాజు వరంగల్ 1 డిపో కి వచ్చి దసరా ప్రయాణికులను ఎటువంటి ఇబ్బంది లేకుండా క్షేమంగా గమ్యస్థానాలు చేర్చి వరంగల్ 1 డిపో కి అత్యధిక ఆదాయం తీసుకొచ్చిన కార్మికులకు అభినందనలు తెలియజేస్తూ స్వీట్స్ పంచడం జరిగింది. భవిష్యత్తులో కూడా రాబోయే దీపావళి, క్రిస్టమస్ , సంక్రాంతి, మేడారం జాతరను కూడా విజయవంతంగా నడిపి అత్యధిక ఆదాయం తీసుకొచ్చి ఆర్టీసీని లాభాల బాటలో నడిపి ఆర్టీసీకి మంచి పేరు తేవాలని కార్మికుల ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ డి. విజయభాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, ఈ ఈ బి. రవీంద్రనాథ్, డి ఈ జె. ఆంజనేయులు, డిపో మేనేజర్ పుప్పాల అర్పిత, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, ఎం.ఎఫ అమల, సూపర్వైజర్లు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్ లు సెక్యూరిటీ ఎస్ ఎస్ ఐ సతీష్, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ ఎస్. ఎన్. రావు లతోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# ప్రమాదకరంగా ధర్మసాగర్ ప్రధాన రహదారి

ధర్మసాగర్ అక్టోబర్ 8 (ప్రభాతవార్త):

రోడ్డుకు అడ్డంగా చెట్లతో పిచ్చి మొక్కలతో ధర్మసాగర్ ప్రధాన రహదారి నెలకొని ఉంది. నిత్యం రాకపోకలతో రద్దీగా ఉండే ఒకే ఒక ధర్మసాగర్



ప్రధాన రహదారి ఇది రెండు మూడు మండలాలను కలిపే ప్రధాన రహదారి అటువంటి రోడ్డుకు అడ్డంగా పిచ్చి మొక్కలతో రోడ్డును కమ్మి ఉండడంతో ద్విచక్ర వాహనదారులకు ఆటోలకు లారీలకు భారీ వాహనాలు వెళ్లినప్పుడు వాటికి తగులుతూ ఇబ్బందికర వాతావరణాన్ని కలిగిస్తున్నాయి. ధర్మసాగర్ పెట్రోలు బంకుకు సమీపంలో బ్రిక్స్ ఇండస్ట్రీకి ఎదురుగా కాజీపేట కు వెళ్లే ప్రధాన రోడ్డు ఎడమ సైడు మార్గంలో ఈ చెట్ల పొదలు దర్శనమిస్తున్నాయి. దూరం నుండి చూసినప్పుడు రోడ్డు క్లియర్ గా కనిపిస్తున్న దగ్గరకి రాగానే ఈ పిచ్చి మొక్కల పొదలు అడ్డుగా మారి మనుషులకు కండ్లకు తాకుతూ వాహనాలకు తాకి ప్రమాదాలకు దారితీస్తున్నాయి.కనుక వెంటనేగ్రామపంచాయతీ అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్నపిచ్చి మొక్కలను తొలగించాల్సిందిగా స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# డీలర్,సారయ్యను పరామర్శించిన మాజీ కార్పొరేటర్ తొట్ల.రాజు

అక్టోబర్ 7 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)

వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండల్ 45 డివిజన్ తరలపెల్లిలో ఆరూరి.డీలర్ సారయ్య మూడో కుమారుడు ఆరూరి.అశోక్ గత మూడు



రోజు క్రితం ప్రమాదశాతో రోడ్డు మార్గంలోమరణించారు.వారి కుటుంబానికి పరామర్శించి మనోధైర్యం చెప్పిన మాజీ కార్పొరేటర్ తొట్ల.రాజు యాదవ్,మాజీ సర్పంచ్,యాదవ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు, ఎం.డి.బషీర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేల్పుగొండ.చంద్రుడు,బీసీ సెల్అధ్యక్షుడు,నన్నబైన.యాదగిరి యాదవ్, 45 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఇల్లందుల.సంతోష్ పాల్గొని పరామర్శించారు

# నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ తొట్ల.రాజు యాదవ్

అక్టోబర్ 7 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)

కాజీపేట మండల్ 45 డివిజన్ కుమ్మరిగూడెం గ్రామంలో నర్మేట.యాదయ్య అనారోగ్య కారణంగా చనిపోయారు, విషయం తెలియగానే కుమ్మరిగూడెం గ్రామానికి విచ్చేసి వారి భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్ తొట్ల.రాజు యాదవ్ కుమ్మరిగూడెం గ్రామం మాజీ సర్పంచ్ చిలుపూరి భాస్కర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముచ్చు.సాంబయ్య,దామేరుపుల.సాంబయ్య,45 డివిజన్ యువ నాయకుడు ఇల్లందుల.సంతోష్ మాతంగి.రవి,దామరుప్పుల.హరిచంద్ర,పైడిపాల. దినేష్,పైడిపాల.యశ్వంత్,బత్తిని.సాయి,తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి పొన్నం అనుచిత వ్యాఖ్యలు సరికాదు..

## బేషరతుగా క్షమాపణలు చెప్పాలి..

## మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు రమేష్

*హుజురాబాద్ టౌన్, ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్యంలో అంబేద్కర్ రాజ్యాంగ విధానాల వల్ల నాటి నుండి నేటి వరకు ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలకు ఆయన చలువ వల్ల ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఆగ్రవర్ణులు, ఎందరో సంపన్నులు ఉన్న పాలక ప్రభుత్వాలు రాజ్యాంగ రిజర్వేషన్లకు లోబడి ప్రభుత్వాల ఏర్పాటు జరిగినప్పుడల్ల అన్ని సామాజిక వర్గాలను పరిగణలోకి తీసుకుని మంత్రి వర్గంలో చోటు కల్పిస్తారు. మంత్రి వర్గంలోని సహాచరులంత సమాజంలోని జనాలకు ఆదర్శంగా ఉండాలే తప్ప.. ఒక బిసి సామాజిక వర్గం నుండి క్యాబినేట్ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్, తన తోటి సహాచర మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఒక మాదిగ వర్గానికి చెందిన వ్యక్తి కావడం వల్లనే సమావేశ మందిరంలో దున్నపోతు అని సంబోదించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని, వెంటనే మాదిగ జాతికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా మాదిగ హక్కుల దండోరా అధ్యక్షులు మాట్ల రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్‌లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించినప్పటి నుండి మాదిగ జాతి ఆయనకు కీలకంగా పనిచేసిందని రమేష్ గుర్తు చేసారు. తోటి మంత్రిపై మరో మంత్రి వద్ద అసభ్యకరంగా మాట్లాడడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అధ్యక్షులు రమేష్ ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో గత 10 సంవత్సరాలుగా మాదిగలకు మంత్రివర్గంలో స్థానం లేదని, రాక రాక రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మాదిగలకు స్థానం వచ్చినందుకు పొన్నం ప్రభాకర్ జీర్ణించుకోలేకపోతున్నారని రమేష్ తన లేఖలో పర్కొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడిన తీరు మాదిగ జాతి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, ఈ సంఘటనపై పొన్నంపై మాదిగజాతి, ఏఐసిసి అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని రమేష్ హెచ్చరించారు. బహిరంగ క్షమాపణ చెప్పకపోతే ఆయన నియోజకవర్గంలో మాదిగ దండోరా మోగించకతప్పదని రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా నాయకులు ఆకినపల్లి ప్రవీణ్, మాదిగ హక్కుల దండోరా నాయకులు అంబాల కుమారస్వామి, రాచమల్ల రమేష్, ఇల్లందుల సదానందం, దళిత సంఘాల నాయకులు మంద రాజేష్, పాతకాల రమేష్‌లు పొన్నం ప్రభాకర్ మాటలను తీవ్రంగా ఖండించారు.

# జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలలో ఘనంగా వాల్మికి జయంతి వేడుకలు..

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ఈ సృష్టిలో ఎందరో మహానీయులు పుట్టిన పుణ్యభూమి భారతగడ్డ. ప్రపంచంలోనే ఈ దేశాన్ని దైవభూమిగా కొలుస్తారు. అలాంటి గడ్డపై రామయాణాన్ని రచించిన వాల్మికి జన్మించిన పుణ్యభూమి మనది. మంగళవారం వాల్మికి జయంతి సందర్భంగా జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల కార్యలయాలలో మున్సిపల్ కమీషనర్లు మహ్మద్ అయాజ్, కెంసారపు సమ్మయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో వాల్మికి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్లు మాట్లాడుతూ చరిత్ర పుటల్లోని మహానీయుల చరిత్రను నేటి భావితరం తెలుసుకోవడం పఠించడం ద్వారా ఎంతో స్ఫూర్తిని పొంది, వారు సన్మార్గంలో ప్రయాణించడం జరుగుతుందని, అప్పుడు యువత అనుకున్న లక్ష్యాలను సునయాసంగా సాధించగల్గుతారని మహ్మద్ అయాజ్, సమ్మయ్యలు అన్నారు. వాల్మికి గొప్ప రచయిత అని, పుట్టకతోనే రచయిత కాలేదని, ఆయన నిరంతర కృషి, దైవికంగా పొందిన కృప కటాక్షాలు సమాజంలోని అనాటి సమకాలని రుగ్మతలను వాల్మికిని గొప్ప రచయితగా మార్చాయన్నారు. ఒకప్పుడు పేరుగాంచిన దొంగగా ఉండి, సామాజిక స్పృహతో సమాజాన్నే మార్చే రచయితగా వాల్మికి ఎదగడం, ఆయన అడుగుజాడల్లో మనము, నేటి యువతరం నడవాలని కమీషనర్లు పిలుపునిచ్చారు. మేనేజర్లు రాజిరెడ్డి భూపాల్‌రెడ్డి, జెఎవో రాజశేఖర్‌రెడ్డి, టిపిబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్ వాణి, వంతడుపుల భాస్కర్, శ్రీనివాస్, ఆర్ఐ రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, సదానందం, శ్రీకాంత్‌లతో పాటు వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.





# కమలాపూర్ సమ్మక్క జాతర

## గుట్ట పరిసరాల్లో అక్రమ మట్టి దందా...

### -- అక్రమ మట్టి దందా పై కలెక్టర్ ఆదేశాలు...

### అధికారుల విచారణ

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండల కేంద్రంలోని సమ్మక్క జాతర గుట్ట పరిసర ప్రాంతాల్లో అక్రమ మట్టి దందా సాగుతోంది. స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి అధికార యంత్రాంగం పెద్దగా పట్టించుకోలేదు. అయితే ఇటీవల కలెక్టర్ ఆదేశాల మేరకు మైనింగ్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి తవ్వకాలు గుట్ట పరిసర ప్రాంతాల్లో సాగుతున్నాయని, సుమారు 5358 మీటర్ల మేర మట్టి దందా సాగినట్లు విచారణలో వెల్లడి అయింది. అధికారులు, స్థానికుల ఫిర్యాదులను పట్టించుకోకుండా ఉపేక్షించారని జాతర కమిటి విన్నవించుకుంది. ఈ అక్రమ మట్టి దందాకు కలెక్టర్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం దాడులు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. పంచనామా వివరాలను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. మట్టి దందా చేస్తే టిప్పర్లు, జెసిబిసి సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరించారు. ఈ సందర్భంగా అధికారులు స్థానికులకు మట్టి దందా పై ఫిర్యాదు చేయాలని, అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# వైభవంగా పోతిరెడ్డి పేటలో చండీయాగం

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామంలో పోచమ్మ తల్లి, బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్ల 5వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం దేవాలయ ప్రాంగణంలో వేద బ్రాహ్మణులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో చండీయాగం, కుంకుమ పూజ నిర్వహించారు. పోచమ్మ తల్లి దేవాలయ 5వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా దేవాలయ కమిటి భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లను చేసింది. వేద పండితులు డింగరి మణికంఠ పృథ్వీరాజ్ భాస్కర్, కృష్ణమాచార్యులు చండీయాగం నిర్వహించడమే కాకుండా, వాటి యొక్క పరమార్థాన్ని భక్తులకు వివరించారు. పోచమ్మ తల్లి విశిష్టత గురించి కృష్ణమాచార్యులు వివరించారు. మహిళా భక్తులచే కుంకుమ పూజ నిర్వహించిన అనంతరం గ్రామంలో పోచమ్మ తల్లి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ కుటుంబాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. బుధవారం బోనాల జాతర నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటి తెలిపింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, సమ్మయ్య, శంకర్, మాజీ సర్పంచులు చందుపట్ల పరంధాములు, రావుల పుల్లాచారి, టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, సందేల వెంకన్న, జూపాక కృష్ణమూర్తి, రాజేందర్, మామిడి రమేష్, చొల్లేటి హరి కిషన్, నాగరాజు, మంతెన సురేందర్, మంద సదాశివ రెడ్డి, భద్రయ్య, తాటికొండ సదానందం, శ్రీనివాస్, ఎలుకపల్లి మనీ, జూపాక రామన్న, రావుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# కమనీయంగా శ్రీదేవి,భూదేవి సమేత వేటవెంకటేశ్వరస్వామి కళ్యాణం

*గార్ల,అక్టోబర్7.2,ప్రభాతవార్త:*

తిరుపతి వెంకటేశ్వరస్వార స్వామి స్వయాన వేటమార్గాన వచ్చి గార్ల మండంలోని మర్రిగూడెం సమీపంలో వాసికెక్కిన శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేట వెంకటేశ్వర స్వామి తిరుకళ్యాణోత్సవం కమనీయంగా జరిగింది. వేట వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం



ఆలయంలో అర్చకులు ఉదయం 6గంటల నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 9.30గంటలకు ద్వారారోహణం, బలిహరణ, చతుస్థానార్చన, బేరి పూజా నిర్వహించారు. మధ్యాహ్నం 1గంట నుండి 3గంటల వరకు మేళ తాళాలు, వేదమంత్రాల సాక్షిగా స్వామివారి, అమ్మవారి గరుడసేవ నిర్వహించి సాయంత్రం నాలుగు గంటలకు ఉత్సవ విగ్రహాలను అభిషేకించి పట్టువస్త్రాలు అలంకరించారు. వంశపారం పర్య అర్చకులు కల్వకుంట్ల శ్రీనివాసచార్యులు, రామాచార్యులు, గోవింద్‌స్వామి, అచ్యుతానంద స్వామి, సనత్‌స్వామి, రాజుస్వామి, ప్రవీణ్‌స్వామి, రామస్వామి, శ్రీనివాసమూర్తి వేద మంత్రోచ్ఛరణల నడుమ శ్రీదేవి, భూదేవి సమేత వేట వెంకటేశ్వరస్వామి కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. గార్ల,బయ్యారం సీఐ రవికుమార్, ఎస్సై రియాజ్‌పాషా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. కళ్యాణానికి అమ్మపాలెం, గార్ల, వివిధ మండలాల ప్రముఖులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ అభ్యర్థుల ఎంపిక

*గార్ల,అక్టోబర్7,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మండలపార్టీ అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అధ్యక్షతన మాజీ ఎమ్మెల్యే బానోత్




హరిప్రియానాయక్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల్లో పోటీచేసే ఎంపిటిసి, జెడ్పిటిసి, సర్పంచ్, వార్డు మెంబర్ల జాబితా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మురళి, ప్రధాన కార్యదర్శి రాధ, రమేష్, ఖదీర్‌బాబా, భాస్కర రావు, సక్రు, శ్రీను, యాకుబ్‌పాషా, బాలు, ఉమేష్, శ్రీనాథ్, రవీందర్, నర్సింహ, మహేష్, కిరణ్, ప్రభాకర్, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలలో మోడల్ బ్యాంకింగ్

## -విద్యార్థులకు ఆర్థిక అవగాహన

*చిన్నగూడూరు,అక్టోబర్7,ప్రభాతవార్త:*

మండలంలోని జయ్యారం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం మోడల్ బ్యాంక్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థుల్లో పొదుపు ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ మోడల్ బ్యాంక్‌లో విద్యార్థులే బ్యాంక్ మేనేజర్‌గా, క్యాషియర్‌గా, క్లర్క్‌గా బాధ్యతలు నిర్వహించారు. రోజువారి కార్యకలాపాలు ఎలా ఉంటాయో ప్రత్యక్షంగా నేర్చుకునే విధంగా ఈ మోడల్ బ్యాంకింగ్ విధానం ఉపయోగ పడుతుందన్నారు. చిన్నమొత్తాల పొదుపు ఎలా చేయాలో విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రాక్టీస్ చేశారు. విద్యార్థులకు సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు స్వామినాదన్ బాబు మార్గదర్శకత్వం వహించాడు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మోడల్ బ్యాంక్ కార్యక్రమం విద్యార్థుల్లో ఆర్థిక క్రమశిక్షణ బాధ్యత లెక్కల పట్ల ఆసక్తిని పెంపొందించుతుందని, భవిష్యత్తులో వీరు సమాజంలో ఆదర్శపౌరులుగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని తరగతుల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నట్లు తెలిపారు.



# కాజిపేట్ లో వోట్ చోరి సంతకాల సేకరణ" కార్యక్రమం

**అక్టోబర్ 7 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)**

కేంద్రం చేపట్టిన వోట్ చోరీ కార్యక్రమం లో భాగంగా నేడు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో "వోట్ చోరి సంతకాల సేకరణ" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని.రాజేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ,కడియం.కావ్యా,స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఓటు చోరీకి నిరసనగా సంతకాల సేకరణ కాజిపేట్ లో మొదటి కార్యక్రమం ఘనంగాప్రారంభించారు.ముఖ్య అతిథులు,పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ ఎం.పీ, కడియం.కావ్య దేశంలో ప్రతీ చోట బీజేపీ ఓటు చోరీ చేస్తున్నదని,బీజేపీ దేశవ్యాప్తంగా ఓటు చోరీ చేసి మూడోసారి అధికారంలోకి వచ్చిందని అన్నారు.ఎన్నికలు జరుగుతున్న బీహార్ రాష్ట్రంలో కూడా ఓట్లను బీజేపీ చోరీ చేస్తోందని,రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని వివరించారు.ఓటు చోరీకి సంబంధించిన ఆధారాలను కేంద్రానికి పంపించామని తెలిపారు.ఈ అంశంపై బూత్ స్థాయి నుండి డివిజన్ స్థాయి వరకు నియోజకవర్గ స్థాయి నుంచి కేంద్ర స్థాయి వరకు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులుకలిసి తిరిగి సంతకాలను సేకరించాలనిపిలుపునిచ్చారు.ఓటు చోరీకి వ్యతిరేకంగా బీజేపీ కనుసన్నలలో జరుగుతున్న ఈ ఘటనపై రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి అనుసంధానంగా,కాజీపేటలో 500 సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.దీని ప్రతులు గాంధీభవన్ కి పంపించారు.ఈ కార్యక్రమం జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్కార్పొరేటర్,విజయ శ్రీ రజాలి 63వ డివిజన్ కార్పొరేటర్ 47వ డివిజన్ కాంగ్రెస్ నాయకుల టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి.శ్రీనివాస్ రావు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు నేషనల్ కో ఆర్డినేటర్ పులి.అనిల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, తోట.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షురాలు బంక సరసీనియర్ కాంగ్రెస్ నాయకులు పాక ఓం ప్రకాష్ఆరూరి సాంబయ్య,ఎండి.అంకుష్,మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్,గుంటి కుమార్,సీరిల్ లారెన్స్,దొంగల కుమార్,అస్గర్,పసునూరి మనోహర్,62వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు నీలక్క,స్వరూప ,సుకన్య,మానస, సమతా,దువ్వ రేవతి,శ్వేతా,పోగుల.శ్రీనివాస్,ఇప్ప శ్రీకాంత్,రాహుల్ రెడ్డి,పల్లకొండ సతీష్,మంతుర్తి బంద్యాలు,రవి,ఎండి.రఫీ,కొండ శివ,శివరాం,క్రాంతి భరత్, బొడ్డు రాము,ఎండి.బిలాల్ (బబ్లు), నన్నెబోయిన రవి,బర్ల రాజ్కుమార్, మధు, పోగుల రాకేష్,మాతంగి.స్వామి,రంగు సుధీర్,సాయి, ఇప్ప రాకేష్, రొమేష్, సంతోష్ మరియు మరెన్నో కాంగ్రెస్ యూత్ సభ్యులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,కాంగ్రెస్ కుటుంబం, కార్యకర్తలు, అభిమానులుపెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు



# విద్యార్థి, ఉపాధ్యాయ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**అక్టోబర్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

తేదీ,6/10/2025 సోమవారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ర్ గవాయి, పై జరిగిన నీ దాడిని నిరసీస్తు, విద్యార్థి ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈరోజు అంబేద్కర్ విగ్రహం హన్మకొండ దగ్గర సాయంత్రం 3 గంటలకు ఆందోళన చేయడం జరిగింది, ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించటం జరిగింది ప్రధాన న్యాయమూర్తి పై బూటు విసర బొయిన సీనియర్ న్యాయవాది రాకేష్ కిషోర్ ని, కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేయటం జరిగింది, ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ,ఈ ధాడి భారత ప్రజాస్వామ్యం పైన, న్యాయవ్యవస్థ మీద జరిగిన దాడి గా, పేర్కొన్నారు,




దేశం లో మతోన్మాదుల శక్తుల ఆగడాలు రోజు రోజుకు మితిమీరి పొందుతున్నారని ఈ దాడి మతోన్మాదుల దుష్ట పన్నాగం లో,భాగమని అన్నారు,ఏన్నడు కని విని ఏరుగని సంఘటన దేశప్రజలను దిగ్భ్రాంతి కి గురి చేసిందని అన్నారు, దాడి సంఘటన తరువాత ప్రధాన న్యాయమూర్తి గారు, ఎంతో మానవీయంగా స్పందించారు,దీనిని న్యాయవ్యవస్థ బలహీనంగా భావించరాదని, అన్యాయ వాది తుచ్ఛమైన ప్రచారం కోసం ఇలాంటి చర్యకు పాల్పడ్డారని జస్టిస్ గావాయి అన్నారు, పౌరసమాజం దీనిని తీవ్రంగా ఖండించాలని వక్తలు పెర్కొన్నారు, వివిధ మతాల, జాతుల ప్రజలు కలిసి జీవించడాన్నీ ,ఓర్చోకోలేని ఉన్మాదులు , ఇలాంటి చర్యలకు తేగిస్తూన్నారని, వక్తలు పెర్కొన్నారు, ఒక దళిత బిడ్డ అత్యున్నత స్థానాన్ని అదిష్టంచాడాని జీర్ణించుకోలేని వర్గాలు ఇలాంటి దాడులకు పూను కుంటున్నారని , ప్రభుత్వాలు ఇలాంటి చర్య పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. భారత్ బచావో రాష్ట్ర బాధ్యుడు, డాక్టర్, వేంగల్ రేడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగాలుగా ప్రొఫెసర్ కూరపాటి వేంకట నారాయణ, ప్రొఫెసర్ ఏర్రగట్టు స్వామి పాల్గొన్నారు. మరియు భారత్ బచావో హన్మకొండ జిల్లా చైర్మన్ ఎస్ రామబ్రహ్మం, భారత్ బచావో వరంగల్ జిల్లా చైర్మన్ దొమ్మటీ ప్రవీణ్ కుమార్పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సి యమ్ సి కళ, జనగామ కుమారా స్వామి, టిపిఏఫ్ జిల్లా అధ్యక్షురాలు అక్కిపెల్లి రమాదేవి, శివ, డియస్ఏ జూభేర్, రమేష్ చందర, రంజిత్, సుభాష్ చార్వాక, యాడాల రవిచంద్రన్, ఇస్మాయిల్ ,డి. శ్రీనివాస్, నున్న అప్పారావు , వై సుందరం, ప్రొఫెసర్ వీరాస్వామి, రాజ్ మహ్మద్, కే. రఘువీర్ వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రజాసంఘాలు బాధ్యులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి పై కౌమార దశ నుంచి ప్రజలకు అవగాహన కలిగి ఉండాలి..

## డాక్టర్ టాంజిన్ డైకిడ్

**ప్రభాతవార్త సుబేదారి:**

కౌమార దశ నుండి బీ॥జు గురించి అవగాహన కలిగి ఉండాలి. ఆరోగ్య సిబ్బంది ,స్వచ్ఛంద సంస్థలు ప్రజలలో హెచ్ఐవి కి సంబంధించిన అన్ని అంశాల గురించి అవగాహన కలిగించాలి డాక్టర్ టాంజిన్ డైకిడ్ ,డిప్యూటీ డైరెక్టర్ జనరల్ జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ.మంగళవారం రోజు ఆమె జాతీయ స్ట్రాటజిక్ ఇన్ఫర్మేషన్ కన్సల్టెంట్ రాజీవ్ తివారితో కలిసి హనుమకొండ ,వరంగల్ జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ కు సంబంధించిన కార్యక్రమాల అమలు తీరును వివిధ స్థాయిలలో పరిశీలించారు. హనుమకొండ డిఎంహెచ్వో డాక్టర్ ఏ అప్పయ్య అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ టి మదన్ మోహన్ రావు ,వరంగల్ డిఎంహెచ్వో డాక్టర్ బి సాంబశివరావు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ చేపడుతున్నటువంటి వివిధ కార్యక్రమాలను ,తీసుకుంటున్న చర్యలను వివరించారు. ముందుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కడిపికొండ లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థుల తో మాట్లాడి వారికి ఉన్న అవగాహనను పరిశీలించారు. ఇటీవల రీజినల్ స్థాయిలో జరిగిన క్విజ్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి పొందిన దీక్షను అభినందించారుకౌమార దశలోని విద్యార్థులందరికీ హెచ్ఐవి గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని , హెచ్ఐవి గురించి మాట్లాడడానికి వెనకాడకూడదని,ఒక్కొక్క విద్యార్థి తనకు దగ్గరగా ఉన్న బంధువులు స్నేహితులు ఐదుగురికి అవగాహన కలిగించాలని ఆ ఐదుగురు ఒక్కొక్కరు మరో ఐదుగురికి అవగాహన కలిగించేలా చేయాలని , ఈ చైన్ ను కంటిన్యూ చేసినట్లయితే సమాజం లో ప్రతి ఒక్కరికి సమాచారం అందుతుందన్నారు.హెచ్ఐవి తో బాధపడుతున్న వారి పట్ల వివక్ష ఉండకూడదని తెలియజేయాలని డాక్టర్ టాంజిన్ డైకిడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా నాలుగు విధాలుగా మాత్రమే 1.అపరిచితులతో సురక్షి తం గాని లైంగిక సంపర్కం2.హెచ్ఐవి తో కలుషితమైన సూదులు సిరంజీలు వాడడం ద్వారా3.హెచ్ఐవి తో కలుషితమైన రక్తాన్ని మరొకరికి ఎక్కించడం ద్వారా 4.హెచ్ఐవి సోకిన తల్లి నుండి పుట్టబోయే బిడ్డకు , సోకుతుందని కావున పై విషయాలపై తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రత్యేక అవగాహన కలిగించాలన్నారు.అనంతరం కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. పీ హెచ్ సి లో నిర్వహిస్తున్న హెచ్ఐవి, టెస్టులను ఎంతమందికి నిర్వహించారు,గర్భిణీ స్త్రీలకు టెస్టులు, కౌన్సిలింగ్ ఏ విధంగా నిర్వహిస్తున్నారు, రికార్డులు పరిశీలించి,టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉన్నయా పరిశీలించారు. లేబరేటరీని పరిశీలించారు. క్షేత్రస్థాయి సిబ్బంది అయిన ఏఎన్ఎంలు మరియు ఆశలు గర్భిణి స్త్రీలకు ఎప్పుడు పరీక్షలు చేస్తున్నారు, ఏ విధంగా కౌన్సిలింగ్ చేస్తున్నారు, ఒకవేళ గర్భిణీ స్త్రీ హెచ్ఐవి పాజిటివ్ గా ఉన్నట్లయితే తల్లి నుండి బిడ్డకు రాకుండా ఏ విధమైనటువంటి సేవలు అందుబాటులో ఉన్నాయి తదితర అంశాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో వివిధ సందర్భాల్లో నిర్వహిస్తున్న సమావేశాలలో హెచ్ఐవి సంక్రమించకుండా తీసుకోవలసినటువంటి చర్యల గురించి, టెస్టింగ్ మరియు చికిత్స సౌకర్యాల గురించి తెలియజేయాలన్నారు.అనంతరం హనుమకొండ టీబీ ఆసుపత్రిలో ఉన్నటువంటి "సంపూర్ణ సురక్ష కేంద్రాన్ని సందర్శించి వారు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నటువంటి ఉచిత సమగ్ర ఆరోగ్య పరీక్షల శిబిరాల గురించి, వివిధ వ్యాధులపై అవగాహన కల్పించడంతోపాటు బీపీ ,షుగర్ ,టీబీ, హెపటైటిస్, సుఖ వ్యాధులు మరియు హెచ్ఐవి లాంటి జబ్బులకు సంబంధించిన వ్యాధి నిర్ధారణ పరీక్షల గురించి , టెస్టింగ్ ట్రీట్మెంట్ మరియు ఫాలో లకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించడం జరిగింది. డ్యూ లిస్టు ప్రకారం తగిన ఫాలోఅప్ సేవలు అందించాలన్నారు. ఎంజీఎం ఆసుపత్రిలోని ఏ ఆర్ టి సెంటర్ ను , ఐ సి టి సి ని , హెచ్ఐవి వైరల్ లోడ్ టెస్టింగ్ లాబరేటరీని, కౌన్సిలింగ్ కేంద్రాన్నిమైత్రి ట్రాన్స్ క్లినిక్ లను సందర్శించి అందులోని ప్రతి విభాగంలోని డాక్టర్లు, టెక్నీషియన్లు, కౌన్సిలర్లతో వారు చేస్తున్న టెస్టులు, చికిత్స, కౌన్సిలింగ్, ఫాలో అప్ సేవల విధానాన్ని క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని సంబంధించిన రికార్డులను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ అల్లెం అప్పయ్య ,వరంగల్ డిఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు, ఎంజీఎం సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు, రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ రవికుమార్, డాక్టర్ శిల్ప ,డాక్టర్ టి అనురాధ , శ్రీ కె ప్రసాద్ ఎం రమేష్, శ్రీ మధుసూదన్ డిడి ల్యాబ్ సర్వీసెస్ శ్రీమతి కే హరిత ఏడి ల్యాబ్ సర్వీసెస్,ఏఆర్టి సెంటర్ వైద్యులు డాక్టర్ సిహెచ్ సూర్య ప్రకాష్ ,డాక్టర్ రామ్ మనోహర్ రావు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్ ,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ శ్రీమతి స్వప్న మాధురి జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, రామకృష్ణ, కమలాకర్, ట్రాన్స్జెండర్స్ రాష్ట్ర అధ్యక్షులు లైలా, ఇక్బాల్ పాషా ఐ సి టి సి కౌన్సిలర్లు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారుజిల్లా కలెక్టర్ ను కలిసిన నాకో బృందంజాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టాంజిన్ డైకిడ్ మరియు బృందం హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ గారిని కలిసి ఈరోజు జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో ,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ,సంపూర్ణ సురక్ష కేంద్రం, మరియు ఎంజీఎం ఏఆర్టి సెంటర్ల సందర్శించిన వివరాలను ఇతర అంశాలను గురించి వివరించారు




# ఆర్టీసీ అద్దె బస్సులకు ప్రత్యేక స్థలం కేటాయించిన కుడా చైర్మన్ వెంకటరామిరెడ్డి

**అక్టోబరు 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఆర్టీసీ అద్దె బస్సులకు ప్రత్యేక స్థలం కేటాయించాలని కుడా చైర్మన్ ఇనిగాల వెంకటరామిరెడ్డి ని సోమవారం ఆర్టీసీ అద్దె బస్సుల ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కం ప్రభాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా హైర్ బస్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మారుపెల్లి రామిరెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ అద్దె బస్సులను నిలపడానికి సరైన స్థలం లేక బస్టాండు బయట ప్రదేశాల్లో నిలపడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని విజ్ఞప్తి చేయడంతో వెంటనే బాలసముద్రంలోని హయగ్రీవ చారి కాంపౌండ్ లో స్థలం కేటాయించడం జరిగింది. అడిగిన వెంటనే తమ బస్సులకు స్థలం కేటాయించిన కుడా చైర్మన్ ఇనిగాల వెంకటరామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అద్దె బస్సుల ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు లక్కం ప్రభాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మారుపెల్లి రామిరెడ్డి, జిల్లా నాయకులు ఆనంద్, రాజలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

